


సభకు రాకుండా రోడ్లపై మాట్లాడతారేంటి?

# అఖండ భూమి

AKANDA BHOOMI TELUGU DAILY

ఎడిటర్ : యం. ఈశ్వరయ్య — సంచలన దినపత్రిక



కరీంనగర్‌లో కాంగ్రెస్ చేతులెత్తేసింది’

ప్రచురణ:కర్నూలు,ఆంధ్రప్రదేశ్ సంపుటి : 03 సంచిక : 353 ఎడిటర్ : ఎం ఈశ్వరయ్య పేజిలు : 08, ఆదివారం 08-02-2026 సెల్ : 9440912389, 9490315559 వెల రూ. 2 రూ/

Published From kurnool : Circulated at Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor, Kurnool,

### పిల్లల కష్టాలు చూసి చలించిన పవన్..

## గ్రామానికి రోడ్డు మంజూరు!

**ఈ రోడ్డు మంజూరుతో విద్యార్థులు, రైతుల కష్టాలకు తెర**

బురద రోడ్డుపై విద్యార్థుల ఆవేదన.. సోషల్ మీడియాలో వీడియో

వీడియో చూసి చలించిపోయిన డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్

గజ్జలవారిపల్లికి రూ.86 లక్షలతో తక్షణమే రోడ్డు మంజూరు


కూటమి ప్రభుత్వంలో ఉదయగిరిలో రూ.55 కోట్ల రోడ్ల పనులు

కల్తీ నెయ్యి అంశంపై వీడియో పోస్ట్ చేసిన పవన్ కల్యాణ్



అమరావతి, ఫిబ్రవరి 7: తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదంలో ఉపయోగించిన నకిలీ నెయ్యి వివాదంపై ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఒక వీడియో విడుదల చేశారు. సోషల్ మీడియా మాధ్యమం మిగతా 2లో

### మీ ధైర్యం దేశానికే స్ఫూర్తి



ఎంపీ సదానందన్ పై ప్రధాని మోదీ ప్రశంసల వర్షం

కృత్రిమ కాళ్లను చూపిస్తూ.. సంచలన ప్రసంగం

“మీరు పార్లమెంటుకు కొత్త కావొచ్చు, కానీ దేశం పట్ల మీకున్న నిబద్ధత, మీ జీవితకాల సేవ అసమాన్యం

పార్లమెంటు ఎగువసభలో (రాజ్య సభ) బీజేపీ నామినేటెడ్ మిగతా 2లో

### శ్రీశైలంలో మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలు...

## సీఎం చంద్రబాబుకు ఆహ్వానం

**ఈ నెల 8 నుంచి 18 వరకు శ్రీశైలంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు**

సీఎం చంద్రబాబును ఆహ్వానించిన ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి, ఆలయ ప్రతినిధులు

భక్తులకు సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులకు సీఎం ఆదేశం

మహానంది బ్రహ్మోత్సవాలకు కూడా ముఖ్యమంత్రికి అందిన ఆహ్వానం

ప్రముఖ శైవక్షేత్రం శ్రీశైలంలో ఈ నెల 8వ తేదీ నుంచి 18వ తేదీ వరకు జరగనున్న మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు హాజరుకావాల్సిందిగా ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఆహ్వానం అందింది.



ప్రముఖ శైవక్షేత్రం శ్రీశైలంలో ఈ నెల 8వ తేదీ నుంచి 18వ తేదీ వరకు జరగనున్న మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు హాజరుకావాల్సిందిగా ముఖ్యమంత్రి మిగతా 2లో

### తప్పు చేసి దొరికిపోయి.. డిఫెన్స్‌లో చంద్రబాబు, పవన్



- కూటమి భాగస్వామ్య పార్టీలతో కలిసి చంద్రబాబు.. వైఎస్ జగన్‌పై విష ప్రచారం చేయిస్తున్నారని ఆరోపించారు టీటీడీ మాజీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి.
- లడ్డూలో కల్తీ జరగలేదని కేంద్ర దర్యాప్తు సంస్థలే చెప్పాయి. పవన్ కల్యాణ్ పదే పదే చెప్పిన అబద్ధమే చెబుతున్నారు అంటూ ఆగ్రహం వ్యక్తంచేశారు.

కూటమి భాగస్వామ్య పార్టీలతో కలిసి చంద్రబాబు.. వైఎస్ జగన్‌పై విష ప్రచారం చేయిస్తున్నారని ఆరోపించారు టీటీడీ మాజీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి. లడ్డూలో కల్తీ జరగలేదని కేంద్ర దర్యాప్తు సంస్థలే చెప్పాయి. పవన్ కల్యాణ్ పదే పదే చెప్పిన అబద్ధమే చెబుతున్నారు మిగతా 2లో

మాజీ మంత్రి గౌతు శ్యాంసుందర శివాజీతో భేటీ అయిన మంత్రి నారా లోకేశ్

టీడీపీ కేంద్ర కార్యాలయానికి శివాజీని ప్రత్యేకంగా ఆహ్వానించిన లోకేశ్

రాజకీయాలు, విలువలు, పార్టీ బలోపేతం వంటి అంశాలపై సుదీర్ఘ చర్చలు

సీనియర్ నేతతో కలిసి భోజనం చేసి పాత జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు

రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్... సర్దార్ గౌతు లచ్చన్న తనయుడు, టీడీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి గౌతు శ్యాంసుందర శివాజీతో భేటీ అయ్యారు. లోకేశ్ ప్రత్యేక ఆహ్వానం మేరకు మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయానికి వచ్చిన శివాజీకి, లోకేశ్ స్వయంగా ఎదురెళ్లి సాదర స్వాగతం పలికారు.

‘టీం 11’ బృందం కల్తీ మద్యం, కల్తీ నెయ్యి, బాబాయి హత్యకు బ్రాండ్ అంబాసిడర్లుగా మారిందని రాష్ట్ర ఐటీ, విద్యాశాఖల మంత్రి, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ తీవ్రస్థాయిలో విమర్శించారు.

దేవుడిని అడ్డం పెట్టుకుని రూ.250 కోట్లు దోచుకుని, ఇప్పుడు కల్తీ నెయ్యి కేసులో క్లీన్‌చిట్ వచ్చిందంటూ తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు.

ఈ దుష్ప్రచారాన్ని సమర్థంగా తిప్పికొట్టాలని ఆయన పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు.

### బూత్ స్థాయి నుంచి పార్టీని

## బలోపేతం చేయాలి

బూత్ మేనేజ్‌మెంట్ వర్క్‌షాప్‌లో పాల్గొన్న నారా లోకేశ్

టీం 11... కల్తీకి, హత్యలకు బ్రాండ్ అంబాసిడర్లు

విశాఖ ఉక్కును లాభాల్లోకి తెచ్చింది కూటమి ప్రభుత్వమే

దేశ పెట్టుబడుల్లో 25 శాతం ఏపీకి వస్తున్నాయి

బూత్ స్థాయి నుంచే పార్టీ పునర్నిర్మాణం



రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్... సర్దార్ గౌతు లచ్చన్న తనయుడు, టీడీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి

“పార్టీ సొంతిల్లు, ప్రభుత్వం కిరాయి ఇల్లు అనే విషయాన్ని జీవితాంతం గుర్తుంచుకోవాలి. నాయకులు ఎంత ఎదిగినా, ఎన్ని ఇబ్బందులు వచ్చినా చివరకు మన దేవాలయం లాంటి టీడీపీ ఆఫీసుకే వస్తారు.

గౌతు శ్యాంసుందర శివాజీతో భేటీ అయ్యారు. లోకేశ్ ప్రత్యేక ఆహ్వానం మేరకు మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయానికి వచ్చిన శివాజీకి, లోకేశ్ స్వయంగా ఎదురెళ్లి సాదర స్వాగతం పలికారు. అనంతరం ఇరువురు నేతలు సుదీర్ఘంగా సమావేశమై పలు కీలక అంశాలపై చర్చించుకున్నారు. ఈ సందర్భంగా మిగతా 2లో

### నంది అవార్డులకు సీఎం చంద్రబాబు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు



- నంది అవార్డులపై కీలక ప్రకటన చేసిన ఏపీ మంత్రి కందుల దుర్గేశ్
- పవన్, బాలకృష్ణ నుంచి సలహాలు తీసుకుంటామన్న మంత్రి
- రెండు, మూడు నెలల్లో అవార్డుల వేడుక ఉంటుందని వెల్లడి

సినిమా, టీవీ, నాటకరంగ కళాకారులకు ఇచ్చే నంది అవార్డులపై ఏపీ మంత్రి కందుల దుర్గేశ్ కీలక ప్రకటన చేశారు. నంది అవార్డులకు సీఎం చంద్రబాబు ఆమోదముద్ర వేశారని... త్వరలోనే అవార్డులు ఇస్తామని తెలిపారు. రాజమండ్రిలో మీడియాతో మాట్లాడుతూ ఆయన ఈ విషయాన్ని వెల్లడించారు. 2014, 2015, 2016 సంవత్సరాలకు గాను 2017లో నంది అవార్డులను అప్పటి ప్రభుత్వం (టీడీపీ) ఇచ్చిందని... ఆ తర్వాత మళ్లీ ఇవ్వలేదని దుర్గేశ్ తెలిపారు. అప్పటి నిబంధనల ప్రకారమే ఇప్పుడు కూడా మిగతా 2లో

### ట్రంప్ సుంకాలు: భారత్‌కు భారీ ఊరట




అమెరికా అధ్యక్షుడు ట్రంప్ విధిస్తున్న సుంకాల విషయంలో భారత్‌కు భారీ ఊరట లభించింది.

అమెరికా అధ్యక్షుడు ట్రంప్ విధిస్తున్న సుంకాల విషయంలో భారత్‌కు భారీ ఊరట లభించింది. రష్యా నుంచి ముడి చమురు దిగుమతుల విషయంలో నెలకొన్న వివాదానికి తెరదించుతూ, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మిగతా 2లో

### భారత్‌కు ఆ స్వేచ్ఛ ఉంది..

ముడి చమురు కొనుగోళ్లకు సంబంధించి ఏ సంస్థ నుంచి చమురును దిగుమతి చేసుకోవాలనే పూర్తిస్వేచ్ఛ భారత్‌కు ఉందని రష్యా ప్రకటించింది.



మాస్కో: ముడి చమురు కొనుగోళ్లకు సంబంధించి ఏ సంస్థ నుంచి చమురును దిగుమతి చేసుకోవాలనే పూర్తిస్వేచ్ఛ భారత్‌కు ఉందని రష్యా ప్రకటించింది. “మేము సైతం అంతర్జాతీయ ఇంధన నిపుణుల బాటలోనే నడుస్తున్నాం. భారత్‌కు ఒక్క రష్యాయే కాదు ఎన్నో దేశాలు మిగతా 2లో

### చైనా మాంజా వాడకం హత్యతో సమానం

చైనా మాంజా వాడకం మనిషిని హత్య చేయడంతో సమానం అని యూపీ సీఎం యోగి ఆధిత్యనాథ్ అన్నారు.



చైనా మాంజా వాడకం మనిషిని హత్య చేయడంతో సమానం అని యూపీ సీఎం యోగి ఆధిత్యనాథ్ అన్నారు. చైనీస్ మాంజాను పూర్తిగా నిషేధించేమని అయినప్పటికీ మిగతా 2లో

### ఇంత స్పష్టమైన ఆధారాలున్నా వైసీపీ నేతలు ఎదురుదాడి చేయడం సిగ్గుచేటు



- కల్తీ నెయ్యి వ్యవహారంపై అనిత ప్రెస్ మీట్
- గత వైసీపీ ప్రభుత్వంపై ఆరోపణలు
- హిందువుల మనోభావాలు దెబ్బతీశారంటూ ఫైర్
- గత వైసీపీ ప్రభుత్వ హయాంలో తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదం తయారీలో వాడే నెయ్యిలో భారీ కుంభకోణం జరిగిందని రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత సంచలన ఆరోపణలు చేశారు.

గత వైసీపీ ప్రభుత్వ హయాంలో తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదం తయారీలో వాడే నెయ్యిలో భారీ కుంభకోణం జరిగిందని రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత మిగతా 2లో

చంద్రబాబుకు చిప్ సరిగ్గా ఉంటే ఇలాంటి పనులు చేయిస్తారా?

శ్రీవేంకటేశ్వరస్వామి ముందు లెంపలేసుకుని చంద్రబాబు ప్రజలకు క్షమాపణలు చెప్పాలి

తిరుమల లడ్డూ నెయ్యిలో జంతుకొవ్వు కలవలేదని ప్రఖ్యాత ఎన్‌డీఆర్‌ఐ, ఎన్‌డీడీబీ ల్యాబ్‌లు నిర్ధారించాయి

చంద్రబాబు చెప్పేవన్నీ అబద్ధాలని, జంతుకొవ్వు కలవలేదని సీబీఐ చార్జ్‌షీట్‌లో తేల్చేసింది

ఆ చార్జ్‌షీట్‌లో మరో ముఖ్యమైన అంశం.. చంద్రబాబు సీఎం అయ్యాక నాణ్యత లేదని టీటీడీ 4 నెయ్యి ట్యాంకర్లను రిజెక్ట్ చేసింది

ఆ రిజెక్ట్ చేసిన ట్యాంకర్లు మళ్లీ చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడే దొడ్డిదారిన మరో పేరుతో తిరిగి వస్తే టీటీడీ ఆమోదించింది

అవే ట్యాంకర్ల నెయ్యిని లడ్డూ తయారీకి వాడారని స్వయంగా సీబీఐ వెల్లడించింది

చంద్రబాబు ప్రభుత్వం చేసిన తప్పులు, వాళ్లు చేసిన అన్యాయంపై చార్జ్‌షీట్‌లో రాసింది

### పోలీసుల సమక్షంలోనే రెండు చోట్లా దాడులు..

## విధ్వంస కాండ

జంగిల్‌రాజ్‌పై ప్రశ్నిస్తున్నందుకే.. టీడీపీ గూండాల దాడులు

పవిత్ర లడ్డూపై దుష్ప్రచారం ఆపి.. క్షమాపణ చెప్పాలి

అంబటి రాంబాబు, జోగి రమేష్ ఇళ్లపై దాడులు హేయం

సీబీఐ సిట్ చార్జ్‌షీట్ వేసిన తర్వాత అయినా చంద్రబాబు చేయాల్సిన పని ఏంటంటే.. శ్రీ వేంకటేశ్వరస్వామి ముందు లెంపలేసుకుని ప్రజలకు క్షమాపణలు చెప్పాలి. కనీసం మానవత్వం ఉన్న మనిషైతే మిగతా 2లో

చంద్రబాబు, పవన్‌కల్యాణ్,లోకేశ్ తమ తీరు అస్సలు మార్చుకోవడం లేదు.తిరుమల లడ్డూ ప్రసాదం నెయ్యిలో జంతు కొవ్వు కలిసిందన్న కూటమి నేతల ఆరోపణల నేపథ్యంలో చంద్రబాబు వక్రబుద్ధి, అబద్దాలపై వైవీ సుబ్బారెడ్డి సుప్రీంకోర్టును ఆశ్రయించారు.



### చంద్రబాబు, జగన్ ఇద్దరూ రాయలసీమ ద్రోహులే



- ఐదేళ్లు నిద్రపోయి ఇప్పుడు వైసీపీ ఉద్యమాలు చేయడమేంటని షర్మిల ప్రశ్న
- సంగమేశ్వరం బదులు ముచ్చుమర్రి వద్ద ప్రాజెక్టు కట్టడంపై అభ్యంతరం
- స్వప్రయోజనాల కోసం సీమ ప్రజలను మోసం చేస్తున్నారని ఆరోపణ

ముఖ్యమంత్రి చంద్రబాబు, వైసీపీ అధినేత జగన్ ఇద్దరూ రాయలసీమ ద్రోహులేనని ఏపీ కాంగ్రెస్ మిగతా 2లో

## జూపాడు బంగ్లా మండల కేంద్రంలో సీ.ఎం.ఆర్.ఎఫ్ చెక్కులును ఎమ్మెల్యే గిత్త.జయసూర్య చేతుల మీదుగా పంపిణీ...!!



**నందికొట్కూరు ఫిబ్రవరి 07 (అఖండ భూమి న్యూస్):** నందికొట్కూరు నియోజకవర్గ ఎమ్మెల్యే గిత్త.జయసూర్య చేతుల మీదుగా సీ.ఎం.ఆర్.ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాల కోసం మన ముఖ్యమంత్రి నారా.చంద్రబాబు నాయుడు ఎంతో కృషి చేస్తున్నారని అన్నారు.నిరుపేద కుటుంబాల కోసమని ఈ పథకం ద్వారా అనేక కుటుంబాలకు వెలుగునీయాలని ఉద్దేశంతో ఈ సంక్షేమ పథకము ప్రవేశపెట్టారని అన్నారు.అంతేకాకుండా రైతుల కోసం కూడా అనేకమైన సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన ఘనత కూటమి ప్రభుత్వానికి ఉంది.అని అన్నారు.కావున మనమందరం ఎల్లప్పుడూ నారా.చంద్రబాబునాయుడుకి రుణపడి ఉండాలని ఆయన ఆకాంక్షించారు.పేదల పాలిట పెన్నిధి మన ముఖ్యమంత్రి నారా.చంద్రబాబు నాయుడు అని ఆయన కొనియాడారు.అనంతరం జూపాడుబంగ్లా మండలం లోని వివిధ గ్రామాలకుచెందిన 235713 లక్షల రూపాయలు చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరిగింది.లబ్ధిదారుల యొక్క వివరాలు...! (1)తుడిచేర్ల గ్రామానికి చెందిన దండల.హరికృష్ణకి 25024/-రూపాయలు(2)జూపాడుబంగ్లా 2 గ్రామానికి చెందిన కాటేపోగు.ఇందిరమ్మకి 32028/-రూపాయలు(3)తంగడంచ గ్రామానికి చెందిన గువ్వల.శ్రీనివాసులుకి13301/-రూపాయలు(4)80బన్నూరు గ్రామానికి చెందిన అహల్య సిద్ధిరెడ్డికి 42919/- రూపాయలు(5)పారుమంచాల గ్రామానికి చెందిన పన్నగి.ఈశ్వరమ్మకి41441/- రూపాయలు (6) మండ్లెం గ్రామానికి చెందిన ప్రభుదాసుకి 81000/-రూపాయలు మంజూరైన చెక్కులను జూపాడుబంగ్లా మండలంలో నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త.జయసూర్య చేతుల మీదుగా లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో టి.డి.పి నాయకులు,కూటమి నాయకులు,కార్యకర్తలు,ప్రభుత్వ అధికారులు,తదితరులు,పాల్గొనడం జరిగినది.

## కనీ విని ఎరుగని రీతిలో ఇ ర్రిపాక శివ కేశవుల ఆలయం వద్ద ఈరోజు నుండి మూడు రోజులపాటు దైవ కార్యక్రమాలు

భక్తులకు సకల సౌకర్యాలు ఏర్పాటు చేస్తున్నాం... ఎమ్మెల్యే, టిటిడి బోర్డు సభ్యులు జ్యోతుల నెహ్రూ








**కాకినాడ జిల్లా జగ్గంపేట ఫిబ్రవరి 07 (అఖండ భూమి న్యూస్):** జగ్గంపేట మండలం ఇర్రిపాక గ్రామంలో ఈనెల 7 ,8 ,9 తేదీలలో జరప తల పెట్టిన దైవ కార్యక్రమాల్లో భాగంగా ఈరోజు నుండి అనగా శనివారం సాయంత్రం 6 గంటలకు శ్రీదేవి భూదేవి సమేత శ్రీ ప్రసన్న వేంకటేశ్వర స్వామి కళ్యాణం, ఆదివారం ఉదయం సామూహిక సత్యదేవుని వ్రతాలు, సాయంత్రం 6:00 నుండి శ్రీ సత్యదేవుని కళ్యాణం, సోమవారం సాయంత్రం 6:00 నుండి శ్రీ భ్రమరాంబిక సమేత మల్లికార్జున స్వామి వారి మహోత్సవములకు భక్తులు భారీగా హాజరై కనులారా తిలకించాలని జగ్గంపేట శాసనసభ్యులు, టిటిడి బోర్డు సభ్యులు జ్యోతుల నెహ్రూ యావన్మంది భక్తులకు పిలుపునిచ్చారు. ఇర్రిపాక భ్రమరాంబికా సమేత మల్లికార్జున స్వామి, శ్రీదేవి భూదేవి సమేత ప్రసన్న వెంకటేశ్వర స్వామి కొలువైన శివకేశవ ఆలయం వద్ద ఈరోజు శ్రీనివాస కళ్యాణం సంబంధించి తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, ఏర్పాట్లు అన్ని దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారు. ఇర్రిపాకలో ఏలేరు నది తీరాన సుమారు 8 ఎకరాల ప్రాంగణంలో స్వామి వార్ల దివ్య కళ్యాణానికి సుప్రసిద్ధ వేదపండలు పండితులు వస్తున్నారని, ఈ కళ్యాణ కార్యక్రమాలు ఎంతో భక్తి శ్రద్ధలతో అంగరంగ వైభవంగా జరుగుతాయన్నారు. మొదటి రోజు శ్రీ శ్రీనివాస కళ్యాణానికి టిటిడి బోర్డు చైర్మన్ బి ఆర్ నాయుడు, టీటీడీ బోర్డు సభ్యులు, దేవాదాయ శాఖమంత్రిఆనంరామనారాయణరెడ్డి,ఎమ్మెల్యేలు,ప్రజాప్రతినిధులుహాజరుకానున్నారని ఆలయాలకు పూలతో అలంకరించి ప్రత్యేక శోభ తీసుకొచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్, రాష్ట్ర టిడిపి కార్యదర్శి వాసిరెడ్డి ఏసుదాసు, అడపా భరత్, మండల టిడిపి అధ్యక్షులు జీను మణి బాబు, ఆర్యవైశ్య డైరెక్టర్ కొత్త కొండబాబు, దేవరపల్లి మూర్తి, బుర్రి సత్తిబాబు, అనుకూల శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## పాయకరావుపేట నియోజకవర్గం బూత్ ఇన్చార్జిగా నియామకమైన స్టేట్ ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ కొండ్రు మరిడయ్య



**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం ఫిబ్రవరి 07 (అఖండ భూమి న్యూస్):** ఆంధ్రప్రదేశ్ లో గుంటూరు జిల్లా మంగళగిరి తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో జరిగిన బూత్ లెవెల్ నియోజకవర్గాల ప్రత్యేక ఇన్చార్జిలతో ముఖాముఖి కార్యక్రమంలో పాయకరావుపేట నియోజకవర్గం వీక్ బూతులకు ఇన్చార్జిగా ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ కొండ్రు మరిడయ్య ను నియమించి పాయకరావుపేట నియోజకవర్గాన్ని వెనుకబడిన ప్రాంతాలను ఎలా ముందుకు తీసుకువెళ్లాలి స్థానిక ఎమ్మెల్యే మరియు ఇన్చార్జులను బాధ్యులుగా చేస్తూ ఆదేశాలు జారీ చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐటీ శాఖ మచ్చులు మరియు విద్యాశాఖ మాత్యులు నారా లోకేష్ చేతుల మీదుగా నియామకం చేపట్టడం జరిగింది

## ఈ నెల 8వ తేదీ నుంచి 18 వరకు శ్రీశైలంలో మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలు

సీఎం చంద్రబాబుకుఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి, ఆలయ చైర్మన్,బోర్డుసభ్యుల ఆహ్వానం



**అమరావతి,శ్రీశైలం ఫిబ్రవరి 07 (అఖండ భూమి న్యూస్):** అమరావతి, ఫిబ్రవరి 7 మహా శివరాత్రి సందర్భంగా ఈనెల 8వ తేదీ నుంచి 18 వరకు శ్రీశైలంలో బ్రహ్మోత్సవాలు జరగనున్నాయి. ఈ బ్రహ్మోత్సవాలకు ముఖ్యమంత్రి చంద్రబాబును ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి, ఆలయ బోర్డు ఛైర్మన్ రమేష్ నాయుడు, ధర్మకర్తల మండలి సభ్యులు, అధికారులు క్యాంప్ కార్యాలయంలో కలిసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా స్వామివారి చిత్రపటం, ప్రసాదాలను సీఎం చంద్రబాబుకు అందజేశారు. ఆలయ పండితులు వేద మంత్రోచ్చారణలతో ఆశీర్వచనం ఇచ్చారు. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను ఎమ్మెల్యే, ఆలయ బోర్డు సభ్యులు సీఎంకు వివరించారు. భక్తులకు కల్పించాల్సిన సౌకర్యాలు, భద్రత, రవాణా ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులను సీఎం ఆదేశించారు. అదే విధంగా మహానందిలో జరిగే మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలకు కూడా సీఎం చంద్రబాబును ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ఆహ్వానించారు,,,.

## ఈ నెల 8వ తేదీ నుంచి 18 వరకు శ్రీశైలంలో మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలు

మంత్రి నారా లోకేష్ కు బుడ్డ రాజశేఖర్ రెడ్డి,

ఆలయ చైర్మన్,బోర్డుసభ్యుల ఆహ్వానం



**అమరావతి,శ్రీశైలం ఫిబ్రవరి 07 (అఖండ భూమి న్యూస్):** అమరావతి, ఫిబ్రవరి 7 మహా శివరాత్రి సందర్భంగా ఈనెల 8వ తేదీ నుంచి 18 వరకు శ్రీశైలంలో బ్రహ్మోత్సవాలు జరగనున్నాయి. ఈ బ్రహ్మోత్సవాలకు మంత్రి నారా లోకేష్ ను బుడ్డా రాజశేఖర్ రెడ్డి, ఆలయ బోర్డు ఛైర్మన్ రమేష్ నాయుడు, ధర్మకర్తల మండలి సభ్యులు, అధికారులు క్యాంప్ కార్యాలయంలో కలిసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా స్వామివారి చిత్రపటం, ప్రసాదాలను మంత్రి నారా లోకేష్ కు అందజేశారు. ఆలయ పండితులు వేద మంత్రోచ్చారణలతో ఆశీర్వచనం ఇచ్చారు. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను ఎమ్మెల్యే, ఆలయ బోర్డు సభ్యులు నారా లోకేష్ కు వివరించారు. భక్తులకు కల్పించాల్సిన సౌకర్యాలు, భద్రత, రవాణా ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులను సీఎం ఆదేశించారు. అదే విధంగా మహానందిలో జరిగే మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలకు కూడా నారా లోకేష్ ని ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ఆహ్వానించారు,,,.

# రాజముద్రతో కూడిన కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ..!!

ముఖ్యఅతిథిగా..టి.డి.పి నంద్యాల జిల్లా అధ్యక్షురాలు, పాణ్యం ఎమ్మెల్యే గౌరు.చరిత రెడ్డి...!!

అతిథిగా.. ఏపీ.ఈ.డబ్ల్యు.ఐ.డీ.సీ రాష్ట్ర డైరెక్టర్..జి.నాగముని..!!

**నందికొట్కూరు ఫిబ్రవరి 07 (అఖండ భూమి న్యూస్):** పాణ్యశీ నియోజకవర్గం ఓర్వకల్లు మండలం ఉప్పలపాడు గ్రామంలో ఓ.హెచ్.ఎస్.ఆర్ వాటర్ ట్యాంక్ ప్రారంభోత్సవం కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాణ్యం ఎమ్మెల్యే,టిడిపి నంద్యాల జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి గౌరు.చరతరెడ్డి,తో పాటు అతిథిగా ఏపీ.ఈ.డబ్ల్యూ.డి.సి రాష్ట్ర డైరెక్టర్.జి.నాగముని ప్రారంభించడం జరిగింది.అనంతరం రీ-సర్వే పూర్తిచేసి ప్రభుత్వం నూతనంగా జారీ చేసిన రైతులకు కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలను గ్రామ సచివాలయం వద్ద రెవెన్యూ అధికారులతో కలిసి టీ.డీ.పీ నంద్యాల జిల్లా అధ్యక్షురాలు,పాణ్యశీ నియోజకవర్గం ఎమ్మెల్యే శ్రీమతి గౌరు.చరిత రెడ్డి,తో పాటు



ఏపీ.ఈ.డబ్ల్యు.ఐ.డీ.సీ రాష్ట్ర డైరెక్టర్,జి.నాగముని చేతుల మీదుగా రైతులకు రాజముద్రతో కూడిన పట్టాదారు పాస్ పుస్తకము పంపిణీ చేశారు.అనంతరం వారు మాట్లాడుతూ రైతుల భూమి హక్కులకు భద్రత కల్పించడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు.మన ముఖ్యమంత్రి నారా.చంద్రబాబు నాయుడు రైతుల కోసం అనేకమైన సంక్షేమ పథకాలు తీసుకొస్తున్నారని వాటిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.అంతేకాకుండా భూ సంబంధిత వివాదాలు,లోపాలు రైతులను సంవత్సరాల పాటు ఇబ్బంది పెట్టిన పరిస్థితిని మార్చేందుకే ప్రభుత్వం రీ-సర్వే చేపట్టిందని తెలిపారు.పూర్తి పారదర్శకతతో,రాజముద్రతో కూడిన కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలు అందించడం ద్వారా రైతులకు శాశ్వత భరోసా కల్పిస్తున్నామని స్పష్టం చేశారు.గత ప్రభుత్వంలో తీసుకోవచ్చినల్యాండ్ టైటిల్ యాక్టును రద్దుచేసి రైతుల కోసం నూతనంగా ఈ పథకం తీసుకొచ్చామన్నారు.రైతులు ఎలాంటి ఆందోళన లేకుండా తమ భూమి హక్కులను వినియోగించుకునేలా ప్రభుత్వం అన్నిచర్యలు తీసుకుంటుంది అని అన్నారు.ఈ కార్యక్రమంలో టి.డి.పి నాయకులు,మండల అధికారులు, సచివాలయం ఉద్యోగులు,కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బ్రహ్మోత్సవాలలో దర్శనం ఏర్పాట్లు!




**శ్రీశైలం ఫిబ్రవరి 07 (అఖండ భూమి న్యూస్):** శ్రీశైలంమహాశివరాత్రి బ్రహ్మోత్సవాలలో భక్తుల సౌకర్యార్థం విస్తృత ఏర్పాట్లు ఉచితదర్శనం, శీఘ్రదర్శనం, అతిశీఘ్రదర్శనానికి వేరువేరు క్యూలైన్లు శివదీక్షా భక్తులకు ప్రత్యేక క్యూలైను అతిశీఘ్రదర్శనం టిక్కెట్లు కేవలం మనమిత్ర వాట్సప్ మరియు ఆన్‌లైన్‌లో మాత్రమే అందుబాటు శీఘ్రదర్శనం టికెట్లు ఆన్‌లైన్‌తో పాటు కరెంట్ బుకింగ్‌లో కూడా పొందే అవకాశం ఫిబ్రవరి 8 నుండి 18 వరకు మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు జరగనున్నాయి. ఈ బ్రహ్మోత్సవాలలో భక్తుల సౌకర్యార్థం వివిధ విస్తృత ఏర్పాట్లు చేయబడుతున్నాయి. ముఖ్యంగా భక్తులందరికి సౌకర్యవంతమైన దర్శనం కల్పించేందుకు అయిదు క్యూలైన్లు ఏర్పాటు చేయబడ్డాయి. ఉచిత దర్శనం క్యూలైన్, శీఘ్రదర్శన క్యూలైన్, అతిశీఘ్రదర్శన క్యూలైన్లు ఏర్పాటు చేయబడ్డాయి. అదేవిధంగా వృద్ధులు, చంటిపిల్లల తల్లులు మరియు దివ్యాంగులకు ప్రత్యేక క్యూలైన్ ఏర్పాటు చేయబడింది. అదేవిధంగా శివదీక్షా భక్తులకు ప్రత్యేక క్యూలైన్ ఏర్పాటు చేయబడింది. కాగా అతిశీఘ్రదర్శనంరుసుము 500/-లు,టికెట్లను కేవలం ఆన్‌లైన్‌లో మాత్రమే అందుబాటులో ఉంచడమైనది. ఈ అతిశీఘ్రదర్శనం టికెట్లను కరెంట్ బుకింగ్ ద్వారా పొందే అవకాశం లేదు. బ్రహ్మోత్సవ సమయంలో అతిశీఘ్రదర్శనం టికెట్టుదారులకు కూడా కేవలం అలంకారదర్శనం మాత్రమే కల్పించబడుతుంది. అదేవిధంగా శీఘ్రదర్శనం రుసుము 200/-టికెట్లను ఆన్‌లైన్‌తో పాటు మరియు కరెంట్ బుకింగ్ ద్వారా పొందే సౌలభ్యం కల్పించబడింది. అతిశీఘ్ర మరియు శీఘ్రదర్శనం టికెట్లను 'మనమిత్ర' వాట్సప్ ద్వారా కూడా పొందవచ్చు. అదేవిధంగా భక్తులు రాష్ట్ర దేవదాయశాఖ అధికారిక వెబ్‌సైట్ ఙఙఙ.ఖజూవఎ-జూశ్రీవం.ఖజూ.గ్రశీఙ.ఱఅ లేదా దేవస్థానం అధికారిక వెబ్‌సైట్ ఙఙఙ.ంతీఱంతీఱఅశ్రీఖఎవఙబూర్ష్ఠఱఖఎ.శీతీగ్ర ద్వారా కూడా పొందవచ్చు భక్తుల సౌకర్యార్థం ఈ అతిశీఘ్రదర్శనం టికెట్లను గంట ముందు వరకు కూడా భక్తులు మనమిత్ర వాట్సప్ / ఆన్‌లైన్ ద్వారా పొందే అవకాశం కల్పించబడింది. భక్తులు ఆన్‌లైన్ సేవలను సులభతరంగా వినియోగించుకునేందుకు వీలుగా దేవస్థానం నందిసర్కిల్ దగ్గర, గంగాధరమండపం దగ్గర, ఉచిత క్యూలైన్ ప్రవేశద్వారం ఎదురుగా ఆన్‌లైన్ నమోదు సహాయ కేంద్రాలను కూడా ఏర్పాటు చేసింది.

# నర్సీపట్నం నియోజకవర్గానికి రహదారుల అభివృద్ధికి 22 కోట్లు మంజూరు

శాసనసభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు

**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం ఫిబ్రవరి 07 (అఖండ భూమి న్యూస్):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు శనివారం స్పీకర్ క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో నర్సీపట్నం నియోజకవర్గ అభివృద్ధిపై మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా రహదారుల బలోపేతానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని రాష్ట్రపతి అందులో భాగంగా నర్సీపట్నం నియోజకవర్గానికి భారీగా నిధులు మంజూరయ్యాయని ఆయన వెల్లడించారు ఈ సందర్భంగా అయ్యన్న మాట్లాడుతూ రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ చొరవతో రాష్ట్ర వ్యాప్తంగా 26 జిల్లాలోని 1,392 రహదారుల ను బలోపేతం చేసేందుకు ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు నాబార్డు మరియు ఎస్ఏ ఎస్ సి ఐ పథకాల కింద ఈ పనులు చేపడుతున్నట్లు పేర్కొన్నారు నర్సీపట్నం నియోజకవర్గం పై ప్రత్యేక అభిమానంతో ఒకే జీవో(+. ూ. 64) ద్వారా 29 రహదారుల కోసం 22 కోట్లు కేటాయించినందుకు రాష్ట్ర డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కి నియోజకవర్గం ప్రజల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు మండలాల వారీగా మంజూరైన నిధులు వివరాలను స్పీకరు వివరించారు మాకవరపాలెం మండలంలో ఆరు రహదారులకు 4.21 కోట్లు గొలుగొండ మండలంలో అత్యధికంగా 12 రహదారుల కోసం 6.30 కోట్లు మంజూరయ్య అని అలాగే నర్సీపట్నం మండలంలో నాలుగు రహదారులకు 3.37 కోట్లు నాతవరం మండలంలో ఏడు రహదారుల అభివృద్ధికి8.12 కోట్లు ఆయన వివరించారు మొత్తం నియోజకవర్గ పరిధిలో 29 రహదారులు ఈ నిధులతో కొత్త రూపు సంతరించుకోను ఉన్నాయని ఆయన అన్నారు ఈ పనులకు సంబంధించి మరో 15 రోజుల్లో టెండర్ల ప్రక్రియ పూర్తి చేస్తామని రాబోయే వేసవికాలం ముగిసే లోపు ఈ 29 రహదారు పనులను పూర్తి చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నామని ఆయన అన్నారు రహదారి పనులు నిర్వహణలో ఎక్కడ అవకతవకలు జరగకూడదని పనులు నాణ్యత విషయంలో రాజీ పడకుండా స్థానిక నాయకులు కార్యకర్తలు దగ్గరుండి పర్యవేక్షించాలని ఆయన పిలుపునిచ్చారు నాణ్యమైన రహదారుల ద్వారా గ్రామీణ రవాణా వ్యవస్థను మెరుగుపరచడమే తమ ప్రభుత్వ ధ్యేయమని ఆయన



తెలిపారు

# ఘనంగా తల్లి రమాబాయి అంబేద్కర్ గారి 128 వ జయంతోత్సవ వేడుకలు.!!

పి.వి.రావు మాల మహానాడు అధ్యక్షులు.డాక్టర్..డి. వెంకటేష్ ఆధ్వర్యంలో...!!




**నందికొట్కూరు ఫిబ్రవరి 07 (అఖండ భూమి న్యూస్)**

నందికొట్కూరు పట్టణంలో పి.వి.రావు మాల మహానాడు అధ్యక్షులు డాక్టర్.డి.వెంకటేష్ ఆధ్వర్యంలో మాత అంబేద్కర్ రామాబాయి యొక్క128 వ జయంతి ఉత్సవాలు ఘనంగా జరిగినవి,ఈ సందర్భంగా నందికొట్కూరు పి.వి.రావు మాల మహానాడు నాయకులు మాత అంబేద్కర్ రమాబాయి చిత్రపటానికి పూల మాలలు వేసి పూలతో మాత కు ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది.ఈ సందర్భంగా నందికొట్కూరు పి.వి.రావు మాల మహానాడు నాయకులు మాట్లాడుతూ ప్రపంచంలో అతికొద్ది మంది జ్ఞానుల్లో భారతరత్న, నవభారత రాజ్యాంగ నిర్మాత అమ్మ రమాబాయి అంబేద్కర్ గారి భర్త ఒకరు.అయితే తాను కడు పేదరికాన్ని అనుభవిస్తూ పిడకలు చేసి అమ్ముతూ ఈ దేశంలోని 90% మంది ప్రజలను తన బిడ్డలుగా భావించి,కడుపున పుట్టిన నలుగురు పిల్లలు అనారోగ్యానికి గురియై వైద్యం అందక చనిపోతుంటే దుఃఖాన్ని దిగమింగి కూడా సామాజిక,ఆర్థిక,రాజకీయ,న్యాయం,కోసం భర్త చేస్తున్న పోరులో పాలుపంచుకున్న త్యాగమూర్తి అమ్మ రమాబాయి అంబేద్కర్ ఒకరు అని కొనియాడారు.ఈ దేశంలోని 90% ప్రజలు ఏమిచ్చి నీ ఋణం తీర్చుకోగలరు తల్లీ అని వారు అన్నారు.మీకు కేవలం ఘన నివాళులు అర్పించడం,మీదంపతుల ఆశయాలు నిలబెట్టడం తప్పతల్లి అని వారు అన్నారు.భారతరత్న,బాబాసాహెబ్ డాక్టర్,బి.ఆర్.అంబేద్కర్ గారికి ఒక బలమైన అండగా నిలిచారని ఆమె త్యాగాలు మరువలేనివని అంబేద్కర్ గారు ఉన్నత విద్యను అభ్యసించడానికి ఆమె చిరిగిపోయిన చీరను ధరించి కూడా అంబేద్కర్ గారి చదువుకు డబ్బులను పంపించేదనీ ఆమె అచంచలమైన మనసు ద్వారా,బాబాసాహెబ్ తన జీవితాన్ని భారత దేశ సేవకు అంకితం చేయడానికి మరియు సామాజిక,న్యాయం,సమానత్వం,కోసం పోరాడటానికి ఆమె దోహదపడ్డారు.ఆమె పట్టుదల మరియు ధైర్యసాహసాల వారసత్వం నేటికీ లెక్కలేనంత మందికి స్ఫూర్తినిస్తూనే ఉందని వారు అన్నారు.ఈ కార్యక్రమంలోపి.వి.రావు.మాల మహానాడు,నాయకులు చెరుకు.నడిపిన్న,బండారు.శ్రీనివాసులు,ఆరే.రాజు, చెరుకు.శేఖర్.బి.మధు.మర్రెడ్డి.రవికుమార్,వెంకటేశ్వర్లు,పి.వీ మాల మహానాడు నాయకులు,అభిమానులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# సమాజానికి తిరిగి ఇవ్వడమే నిజమైన పుట్టినరోజు కానుక,డాక్టర్ చల్లా ప్రభాకర్ రావు

సేవా శిఖరం.. పుట్టిన రోజు సంబరం: 'అభినవ దానకర్ణ' డాక్టర్ చల్లా ప్రభాకర్ రావు 60 వసంతాల సేవా ప్రస్థానం

ముఖ్య అతిథులుగా చిర్ల జగ్గిరెడ్డి, పిల్లి సూర్య ప్రకాష్..

పుట్టినరోజు వేళ సుమారు 500 మంది నిరుపేద మహిళలకు చీరలు, దుప్పట్లు పంపిణీతో చాటుకున్న మానవత్వం

**ఆలమూరు, ఫిబ్రవరి 7(అఖండ భూమి న్యూస్):**డా. బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట నియోజకవర్గం మండల కేంద్రం ఆలమూరు కు చెందిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐక్య కాపునాడు ట్రెజరర్,డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కాపు సంఘం అధ్యక్షులు,ప్రముఖ వ్యాపారవేత్త, జాతీయ సేవా పురస్కార్ అవార్డు గ్రహీత సేవా ప్రతిభకు నిలువెత్తు నిదర్శనమైన డాక్టర్ చల్లా ప్రభాకర్ రావు 60 వసంతాలు పూర్తి చేసుకోవడం ఒక మైలురాయి అయితే, ఆ ఆరు దశాబ్దాల జీవితాన్ని సమాజానికి అంకితం చేయడం ఆయన గొప్పతనానికి ప్రతీకగా నిలిచింది. 61వ ఏట అడుగుపెట్టిన శుభ సందర్భాన్ని పురస్కరించుకుని ఆలమూరు పసుపులేటి గూడెంలోని ఆయన స్వగృహంలో నిర్వహించిన పుట్టినరోజు వేడుకలు అంబరాన్నంటాయి. యువ పారిశ్రామికవేత్త చల్లా సుధీర్ కుమార్, చల్లా బ్రదర్స్ నానాజీ, చల్లా భూషణం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం కేవలం వ్యక్తిగత ఆనందానికి పరిమితం కాకుండా, సేవా సందేశంగా మారింది. ఈ వేడుకకు ముఖ్య అతిథులుగా బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా వైసీపీ అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి, రామచంద్రాపురం వైసీపీ అధ్యక్షులు పిల్లి సూర్య ప్రకాష్ హాజరై డాక్టర్ ప్రభాకర్ రావును దుశ్శాలువాలతో సత్కరించి, పుష్పగుచ్ఛాలు అందజేసి గజమాల వేసారు. 60 ఏళ్ల సుదీర్ఘ ప్రయాణంలో ఆయన సంపాదించుకున్న అతిపెద్ద ఆస్తి ప్రజల ప్రేమేనని వారు కొనియాడారు. తన తల్లి మాతృమూర్తి దివంగత మునీశ్వరమ్మ ప్రేరణతో డాక్టర్ చల్లా కు సేవ, సహాయం, సమాజానికి అంకితభావం అనే విలువలు ఆయన జీవితానికి దిక్సూచిగా నిలిచాయని ప్రశంసించారు. కుటుంబ సభ్యులు,అభిమానుల పర్యవేక్షణలో జరిగిన ఈ వేడుకలు, క్రమశిక్షణతో కూడిన సేవా కార్యక్రమంగా సాగాయి. కుటుంబ సభ్యులందరూ కలిసి ఆయన సేవా వారసత్వాన్ని ముందుకు తీసుకెళ్తున్న తీరు అందరినీ ఆకట్టుకుంది.పుట్టినరోజు అంటే కేక్ కటింగ్, విందులు మాత్రమే కాదని, పేదవాడి కడుపు నింపడమే అసలైన ఆనందమని డాక్టర్ ప్రభాకర్ రావు మరోసారి నిరూపించారు. ఈ సందర్భంగా సుమారు 500 మంది నిరుపేద మహిళలకు స్వయంగా చీరలను,దుప్పట్లను పంపిణీ చేసి మానవత్వానికి కొత్త అర్థం చెప్పారు. ఈ ఉదారత చూసి స్థానికులు ఆయనను 'అభినవ దానకర్ణ'గా కొనియాడుతూ అభినందనలతో ముంచెత్తారు.?ఈ సందర్భంగా డాక్టర్ ప్రభాకర్ రావు మాట్లాడుతూ,



తనపై చూపిస్తున్న అపారమైన అభిమానానికి ఉద్వేగానికి లోనయ్యారు. తన పిలుపునందుకొని విచ్చేసి, ఆశీస్సులు అందజేసిన రాజకీయ ప్రముఖులు చిర్ల జగ్గిరెడ్డి , పిల్లి సూర్య ప్రకాష్ లకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ముఖ్యంగా తన ఎదుగుదలలో, ప్రతి సేవా కార్యక్రమంలో వెన్నంటి ఉంటున్న తన తల్లి దివంగత మునీశ్వరమ్మ ఆశీస్సులకు,అండగా నిలుస్తున్న తన తమ్ముళ్లు చల్లా నానాజీ మరియు చల్లా భూషణంలకు ఆయన ప్రత్యేక వందనాలు అర్పించారు. "నా తమ్ముళ్ల సహకారం, కుటుంబ సభ్యుల ప్రోత్సాహం లేనిదే ఈ సేవా ప్రస్థానం సాధ్యం కాదు" అని ఆయన పేర్కొన్నారు. తనపై ఎనలేని ప్రేమను కురిపిస్తూ, ఈ వేడుకను విజయవంతం చేసిన అభిమానులకు, గ్రామస్తులకు మరియు ప్రతి ఒక్కరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుతూ తన వినమ్రతను చాటుకున్నారు. సామాజిక సేవలో తనదైన ముద్ర వేసుకుంటూ, యువతకు స్ఫూర్తిగా నిలుస్తున్న డాక్టర్ ప్రభాకర్ రావు సేవా కార్యక్రమాలు పసుపులేటి గూడెం ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేశాయి. ఆయన మరెన్నో పుట్టినరోజులు ఇలాగే సేవా కార్యక్రమాల మధ్య జరుపుకోవాలని, నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో ప్రజాసేవ కొనసాగించాలని గ్రామస్థులు, అభిమానులు,చల్లా ఫాలోవర్స్ ఆకాంక్షించారు.

# అడవి తల్లి వడి లో నుంచి న్యాయ స్థానం గడప దాకా న్యాయవాది..లిలినేనావత్ అశోక్ నాయక్ కథ

"నల్లమల" నడుమ నుంచి "న్యాయస్థానం" గడప దాక ......

యువ అడ్వొకేట్ "నేనావత్ అశోక్ నాయక్" విజయగాథ

**ఫిబ్రవరి 07 (అఖండ భూమి న్యూస్):** పాలుట్ల గ్రామం చరిత్రలో ఓ కొత్త అధ్యాయం. అడ్వొకేట్గా ఎదిగిన నల్లమల యువకుడు,పాలుట్ల గ్రామం నందు "న్యాయశాస్త్రం" లో పట్టా తీసుకున్న మొదటి వ్యక్తి "నేనావత్ అశోక్ నాయక్". అడవులు అడ్డుకాలేదు...చదువే దారి చూపింది. లి మార్కాపురం జిల్లా నల్లమల అడవుల్లోంచి న్యాయవ్యవస్థకు ఓ కొత్త గొంతు. లిపాలుట్ల అడవుల్లో పెరిగిన మనసు, పేదల కోసం నిలిచిన న్యాయవాది, నల్లమల గిరిజన ప్రాంతం నుంచి న్యాయస్థానానికి, సామాజిక మార్పుకు నాంది.

**మార్కాపురం అఖండ భూమి జిల్లా బ్యూరో ఇన్చార్జి.**

నల్లమల అటవీ ప్రాంతం. దట్టమైన అడవులు, కష్టమైన జీవనం, విద్యకు సరైన సౌకర్యాల్లేని పరిస్థితులు. అటువంటి ప్రాంతంలో పుట్టి, పెరిగి, జీవితంలో అడుగడుగునా సవాళ్లను ఎదుర్కొని నేడు న్యాయస్థానంలో అడ్వొకేట్గా విధులు నిర్వహిస్తున్న ఒక యువకుడి కథ ఇది. ఇది కేవలం వ్యక్తిగత విజయం కాదు, కష్టపడి చదివితే పరిస్థితులు మారుతాయన్న ఆశకు నిలువెత్తు నిదర్శనం. "నేనావత్ అశోక్ నాయక్" తండ్రి నేనావత్ జగన్ నాయక్, ఊరు పాలుట్ల తండా, మారుమూల గిరిజన ప్రాంతం. కరెంటు, రోడ్డు లేని ప్రాంతం. కాలి నడకతో చదువుకొని 1వ తరగతి నుండి 3తరగతి వరకు పాలుట్ల తండాలో, 4వ తరగతి నుండి 5తరగతి వరకు అర్జున్ పాలెంలో, 6వ తరగతి నుండి 75 తరగతి వరకు ఎర్రగొండపాలెం ఎంపీయూపీ స్కూల్, ఎర్రగొండ పాలెంలో, 8తరగతి నుండి 10వ తరగతి వరకు గవర్నమెంట్ హైస్కూల్ యర్రగొండపాలెంలో, ఇంటర్ మీడియేట్ గవర్నమెంట్ జూనియర్ కాలేజీ యర్రగొండపాలెంలో, డిగ్రీ ఎస్వీకేపీ కాలేజ్, మార్కాపురంలో, లాడీ మరియు లావీ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ యూనివర్సిటీ, శ్రీకాకుళం జిల్లాలో "లా" కంప్లీట్ చేసుకొని, 2018 హైకోర్ట్ లో ఎన్రోల్మెంట్ చేసుకొని, న్యాయవాదిగా ప్రాక్టీస్ చేస్తూ మార్కాపురంలో గత ఎనిమిది సంవత్సరాల నుంచి ప్రాక్టీస్ చేస్తున్నాడు. చిన్ననాటి నుంచే ఇతనికి జీవితం సులభంగా సాగలేదు. అటవీ ప్రాంతంలో విద్య అంటే ఒక పోరాటం. పాఠశాల దూరం, రవాణా సమస్యలు, కుటుంబ ఆర్థిక ఇబ్బందులు అన్నీ కలసి చదువును మధ్యలో ఆపేయమని చెప్పినట్లే ఉండేవి. కానీ చదువు పట్ల ఉన్న పట్టుదల, తల్లిదండ్రుల ఆశలు, "ఒక రోజు న్యాయం కోసం నిలబడాలి" అన్న సంకల్పం అతన్ని ముందుకు నడిపించాయి.పగలు చదువు. రాత్రి కుటుంబానికి తోడ్పాటు ఇదే అతని దైనందిన జీవితం. చాలాసార్లు నిరుత్సాహం వెంటాడింది. అయినా అడవుల మధ్య పెరిగిన ఆ యువకుడి మనసు అడవిలాగే గట్టిది. పడిపోయిన ప్రతిసారీ మరింత బలంగా లేచాడు. ఇంటర్, డిగ్రీ, చివరకు "లా" చదువు. ప్రతి దశలోనూ కష్టాలే తోడయ్యాయి. అయినా ఒక్క అడుగు కూడా వెనక్కి వేయలేదు. నేడు అతడు అడ్వొకేట్గా న్యాయస్థానంలో నిలబడి ఉన్నాడు. నల్లమల అడవుల్లో మొదలైన జీవన ప్రయాణం, న్యాయస్థాన గడప వద్ద న్యాయం కోసం వాదించే స్థాయికీ చేరింది. తనలాంటి నేపథ్యం ఉన్న పేద, అణగారిన వర్గాల ప్రజలకు న్యాయ సహాయం అందించాలన్న లక్ష్యంతో ముందుకు సాగుతున్నాడు. "చదువు ఒక ఆయుధం, అది చేతిలో ఉంటే పరిస్థితులు ఎంత కఠినమైనా మారుతాయి" అన్న నమ్మకంతో పని చేస్తున్నాడు. ఈ యువ అడ్వొకేట్ కథ నల్లమలకే కాదు, దేశమంతటికీ ఒక సందేశం. పుట్టిన ప్రదేశం కాదు, పడిన కష్టం కాదు ముందుకు నడిపించే సంకల్పమే మన భవిష్యత్తును నిర్ణయి స్తుందన్న సత్యాన్ని ఈ కథ మరోసారి రుజువు చేస్తోంది. అడవుల్లో వెలిగిన దీపం నేడు న్యాయస్థానంలో వెలుగులు చిందిస్తోంది. ఇది ఒక వ్యక్తి విజయం కాదు, లక్షలాది యువతకు మార్గదర్శకం. యువ అడ్వొకేట్ కథను కేవలం ఒక వ్యక్తిగత విజయగాథగా మాత్రమే చూడడం తగదు. ఇది మన వ్యవస్థలో ఉన్న లోపాలను, అలాగే ఆ లోపాల మధ్య నుంచే పుట్టుకొచ్చే అశను ఒకేసారి ప్రతిబింబించే సామాజిక విశ్లేషణగా చూడాలి. నల్లమల అటవీ ప్రాంతం వంటి వెనుకబడిన ప్రాంతాల్లో ప్రతిభ కొరత కాదు, అవకాశాల కొరత మాత్రమే ఉంది. ఈ యువకుడి ప్రయాణం అదే నిజాన్ని బలంగా చాటుతోంది. అటవీ ప్రాంతాల్లో విద్యా మౌలిక సదుపాయాల లేమి,

**ఉపాధ్యాయుల కొరత, డిజిటల్ విభేదం**

వంటి అంశాలు ఇప్పటికీ అనేకమంది విద్యార్థుల భవిష్యత్తును కట్టడి చేస్తున్నాయి. ఈ పరిస్థితుల్లోనూ ఒక యువకుడు న్యాయవృత్తిని ఎంచుకుని, విజయవంతంగా స్థిరపడటం అంటే అది వ్యక్తిగత శ్రమకు మించిన విషయం. ఇది "సరైన దిశలో ప్రోత్సాహం లభిస్తే, వెనుకబడిన ప్రాంతాల నుంచి కూడా న్యాయవ్యవస్థను బలోపేతం నాయకులు తయారవుతారు" అన్న సంకేతం. ఇంకో ముఖ్యమైన అంశం, సామాజిక ప్రతినిధిత్వం, న్యాయస్థానాల్లో గ్రామీణ, అటవీ, గిరిజన నేపథ్యాల నుంచి వచ్చిన న్యాయవాదులు చాలా అరుదు. అలాంటి పరిస్థితుల్లో ఈ యువ అడ్వొకేట్ ఉనికి ఒక మార్పు సూచిక. అతను తన ప్రాంతపు సమస్యలను పుస్తకాలలో చదివిన అంశాలుగా కాకుండా, అనుభవంతో తెలిసిన వాస్తవాలుగా



కోర్టు ముందు ఉంచగలదు. భూమి హక్కులు, అటవీ చట్టాలు, పేదలపై జరుగుతున్న అన్యాయాలు ఇవన్నీ అతనికి వృత్తిపరమైన అంశాలు మాత్రమే కాదు. వ్యక్తిగత అనుభవాల ప్రతిబింబాలు. ఇది న్యాయవ్యవస్థపైనా ఒక కీలక ప్రభావం చూపుతుంది. న్యాయం అంటే కేవలం చట్ట పరిజ్ఞానం మాత్రమే కాదు, బాధను అర్థం చేసుకునే మనసు కూడా కావాలి. నల్లమల అడవుల్లో పెరిగిన ఈ యువకుడి జీవితమే అతనికి ఆ సున్నితత్వాన్ని నేర్పింది. అందుకే అతని వాదనల్లో చట్టం మాత్రమే కాదు, మానవత్వం కూడా కనిపిస్తుంది. ఖ ప్రజలకు న్యాయవ్యవస్థపై నమ్మకాన్ని పెంచే అంశం. ఈ కథ యువతకు ఇచ్చే సందేశం మరింత లోతైనది. "నా పరిస్థితులు నాకు అడ్డంకి" అనే భావనను ఈ విజయం ప్రశ్నిస్తుంది. సరైన లక్ష్యం. నిరంతర శ్రమ, ఓర్పు ఉంటే అత్యంత వెనుకబడిన ప్రాంతం నుంచే దేశానికి అవసరమైన తయారవుతారన్న బలపరుస్తుంది. ముఖ్యంగా అటవీ, గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు ఇది ఒక జీవంత ఉదాహరణ. చివరగా చెప్పాలంటే, ఈ యువ అడ్వొకేట్ కథ ఒక వ్యక్తి జీవిత పరిణామం మాత్రమే కాదు. ఇది విద్యా విధానాలకు ఒక హెచ్చరిక, సమాజానికి ఒక ఆశ, యువతకు ఒక దారి చూపే దీపం. నల్లమల అడవుల్లో మొదలైన ఈ ప్రయాణం, న్యాయస్థానాల్లో న్యాయం కోసం నిలబడే స్థాయికి చేరడం అనేది మన సమాజం సాధించగలిగే సానుకూల మార్పుకు స్పష్టమైన ప్రతిరూపం. వృత్తిపరులు నమ్మకాన్ని సంపాదించారు.

# బాధితుల ఇళ్లకు వెళ్లి పరామర్శించిన నాగులపల్లి ధనలక్ష్మి

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకత్వం అండగా నిలిచిందని వ్యాఖ్య

**రంపచోడవరంనియోజకవర్గం, ఫిబ్రవరి 07 (అఖండ భూమి న్యూస్):** పోలవరం జిల్లా రంపచోడవరం నియోజకవర్గంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, సీనియర్ నేతల కుటుంబాలకు పార్టీ అండగా నిలుస్తోందని మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి నాగులపల్లి ధనలక్ష్మి స్పష్టం చేశారు. శుక్రవారం గంగవరం మండలంలో వివిధ గ్రామాల్లో పర్యటించి, బాధిత కుటుంబాలను ఆమె పరామర్శించారు. గంగవరం మండలం మొల్లేరు గ్రామానికి చెందిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త తలారి శ్రీను ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొందిన అనంతరం ఇంటికి చేరుకున్నారు. ఈ విషయం తెలుసుకున్న నాగులపల్లి ధనలక్ష్మి శ్రీను నివాసానికి వెళ్లి ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పడంతో పాటు ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం గంగవరం మండలం బయ్యనపల్లి గ్రామానికి చెందిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్త



బలుమురు చిట్టిబాబు ఇటీవల మృతి చెందారు. ఈ సందర్భంగా నాగులపల్లి ధనలక్ష్మి చిట్టిబాబు పెద్దకర్మ కార్యక్రమానికి హాజరయ్యారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కష్ట సమయంలో పార్టీ ఎప్పుడూ కుటుంబానికి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. అదే గ్రామానికి చెందిన బయ్యనపల్లి సర్పంచ్ బూరుకట్ల పార్వతి నాగేశ్వరావు సోదరుడు అన్నిక వెంకటస్వామి ఇటీవల మృతి చెందారు. ఈ సమాచారం తెలుసుకున్న నాగులపల్లి ధనలక్ష్మి వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ దుఃఖ సమయంలో మనోధైర్యం కోల్పోకుండా ఉండాలని సూచిస్తూ ప్రగాఢ సానుభూతి తెలిపారు.



**పార్టీ నేతల పాల్గొనడం**

ఈ కార్యక్రమాల్లో మండల పార్టీ అధ్యక్షుడు ఎజ్జు వెంకటేశ్వరరావు, వైస్ ఎంపీపీలు కొటికలపూడి రామ తులసి రాంబాబు, గంగ భవాని, కో-ఆప్షన్ సభ్యుడు కళ్లెం ప్రభాకర్, జిల్లా బూత్ కమిటీ సభ్యుడు రఘునాథ్, సర్పంచులు కుంజం లక్ష్మి, నేసం మరిడమ్మ, రామలక్ష్మి, బెల్లం శివ, ఎంపీటీసీ కనక లక్ష్మి, పేబ్బిలి బాబ్జి, ఎజ్ రామకృష్ణ, మండల యువజన అధ్యక్షుడు సతీష్, జగదీష్, గోపాల్, ఆకుల అప్పారావు తదితరులు పాల్గొన్నారు. బాధితుల కష్టసుఖాల్లో పార్టీ శ్రేణులు ఎల్లప్పుడూ అండగా నిలుస్తాయని ఈ సందర్భంగా నాయకులు పేర్కొన్నారు.

# నియోజకవర్గం..సీ.ఎం.రిలీఫ్.ఫండ్ చెక్కుల పంపిణీ..!!

నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త. జయసూర్య చేతుల మీదుగా లబ్ధిదారులకు ఆర్థిక సహాయం..!!

**నందికొట్కూరు ఫిబ్రవరి 07 (అఖండ భూమి న్యూస్):** నందికొట్కూరు నియోజకవర్గంలో ముఖ్యమంత్రి సహాయనిధి ( సీఎం.ఆర్.ఎఫ్) ద్వారా మంజూరైన మొత్తంరూ.4,66,651 విలువైన చెక్కులను నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త.జయసూర్య చేతుల మీదుగా లబ్ధిదారులకు పంపిణీ చేశారు.మండలంలోని పలు గ్రామాలకు చెందిన అర్హులైన కుటుంబాలకు ఈ ఆర్థిక సహాయం అందజేశారు.లబ్ధిదారుల వివరాలు..

1) కోనేటమ్మపల్లె గ్రామం అయ్యన్నకి..రూ.71,922
2) కొల్లబావాపురం గ్రామం బొల్లి.సరస్వతమ్మ కిరూ.32,466
3) కావేటి.మహేశ్వరి కిరూ20,541
4) తోకల లలితమ్మకి రూ. 32,100
5) దామగట్ల గ్రామం




బి.మద్దిలేటికి రూ. 30,000
6) బోయ సుబ్బమ్మ కిరూ.30,000
నందికొట్కూరు పట్టణం గాంధీనగర్
7) బోయ.శ్యామల కిరూ.20,084
8) సంగయ్యపేట చాకలి.స్వర్ణ కుమార్-కి రూ.30,541
9) హాజీ నగర్ శీలం.శిరీషకి రూ.30,541
10) బి.ఆర్.ఆర్ నగర్ పింజరి.అలీంబి కిరూ.32,255
11)పక్కిర్గారి సీతమ్మకిరూ.1,05,000
12) శీలం.మంజుల కిరూ.31,084

నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త.జయసూర్య మాట్లాడుతూ,ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు సీఎం.రిలీఫ్.ఫండ్ ఎంతో ఉపయుక్తమని తెలిపారు.అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాల లబ్ధి అందేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు.ఈ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో కూటమి నాయకులు,పార్టీ కార్యకర్తలు,మండల స్థాయి ప్రజా ప్రతినిధులు మరియు ప్రభుత్వ అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు స్థానిక శ్రీశైలంశాసనసభ్యుల బుడ్డా రాజశేఖర్ రెడ్డి కి ఆహ్వానం






**శ్రీశైలం ఫిబ్రవరి 07 (అఖండ భూమి న్యూస్):** శ్రీశైల మహాక్షేత్రంలో ఫిబ్రవరి 8 నుండి 18 వరకు మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా జరగనున్నాయి. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులను ఆహ్వానించడం జరుగుతోంది. అదేవిధంగా ఈ రోజు 07.02.2026 శ్రీశైలం నియోజకవర్గం శాసనసభ్యులు బుడ్డా రాజశేఖరరెడ్డిగారికి ఆహ్వానపత్రికను అందజేసి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమములో ధర్మకర్తల మండలి అధ్యక్షులు పోతుగుంట రమేష్నాయుడు, దేవస్థానం కార్యనిర్వహణాధికారి యం. శ్రీనివాసరావు, ఆలయ సహాయ కార్యనిర్వహణాధికారి యం.హరిదాసు వేదపండితులు, ప్రధానార్చకులు కలిసి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమములో నియోజకవర్గం శాసనసభ్యులకు వేద ఆశీర్వచనంతో శేషవస్త్రాలు, ప్రసాదాల అందజేయడం జరిగింది.

## ఆశ్రమ పాఠశాల ఘటనపై పూర్తి విచారణ జరపాలి

అస్వస్థ విద్యార్థులను పరామర్శించిన సీపీఎం బృందం



**రంపచోడవరం, ఫిబ్రవరి 07 (అఖండ భూమి న్యూస్):**పోలవరం జిల్లా రంపచోడవరం నియోజకవర్గం దేవరపల్లి గిరిజన ఆశ్రమ పాఠశాలలో ఫుడ్ పాయిజన్ కారణంగా విద్యార్థులు అస్వస్థకు గురైన ఘటనపై పూర్తిస్థాయి విచారణ జరపాలని సీపీఎం నాయకులు డిమాండ్ చేశారు. ఈ ఘటనలో అస్వస్థతకు గురైన విద్యార్థులను రంపచోడవరం ఏరియా హాస్పిటల్లో చేర్పించగా, సీపీఎం పోలవరం జిల్లా కార్యదర్శి బొప్పెన కిరణ్, పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు పల్లపు వెంకట్తో పాటు జిల్లా నాయకుల బృందం హాస్పిటల్కు వెళ్లి విద్యార్థులను పరామర్శించారు. ఈ సందర్భంగా సీపీఎం నాయకులు మాట్లాడుతూ, ఆశ్రమ పాఠశాలల్లో ఐటీడీఏ అధికారుల పర్యవేక్షణ లోపం కారణంగానే ఇటువంటి ఘటనలు పునరావృతమవుతున్నాయని ఆరోపించారు. విద్యార్థులు జ్వరం, వాంతులు, విరోచనాలతో బాధపడుతున్నప్పటికీ ముందస్తు జాగ్రత్తలు తీసుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సంఘటనకు సంబంధించి విద్యార్థులు కొన్ని కీలక కారణాలు చెబుతున్నారని, వాటిపై ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి స్వయంగా ప్రత్యక్షంగా విచారణ జరిపించాలని వారు డిమాండ్ చేశారు. పూర్తి స్థాయి విచారణ ద్వారా బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. అస్వస్థతకు గురైన విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించడంతో పాటు, వారి ఆరోగ్య పరిస్థితిని తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులకు వెంటనే తెలియజేయాలని నాయకులు సూచించారు. విద్యార్థుల భద్రత, ఆరోగ్యం విషయంలో నిర్లక్ష్యం తగదని హెచ్చరించారు. ఈ పరామర్శ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు కె. శాంతిరాజు, గిరిజన సంఘం నాయకులు తీగల శ్రీను, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

## వ్యాధులపై అజాగ్రత్త వద్దు :డాక్టర్ ఇందిరా



**జి మాడుగుల ఫిబ్రవరి 07 (అఖండ భూమి న్యూస్):** వ్యాధుల పట్ల నిర్లక్ష్యం చేయకుండా, ఎలాంటి లక్షణాలు కనిపించిన వెంటనే సమీపంలోని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలను ఆశ్రయించి వైద్య సేవలు పొందాలని డాక్టర్ ఇందిరా ప్రజలకు సూచించారు. జి.మాడుగుల మండలం కోరాపల్లి గ్రామంలో శనివారం నిర్వహించిన వైద్య శిబిరంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా బీపీ, షుగర్, హెచ్బీ, మలేరియా, టిబీ వంటి వ్యాధుల నిర్ధారణ కోసం రక్త నమూనాలు సేకరించారు. అలాగే పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాల పిల్లలకు వైద్య పరీక్షలు నిర్వహించి వారి ఆరోగ్య పరిస్థితులు, ఎదుగుదలపై వివరాలు తెలుసుకున్నారు. ఈ శిబిరంలో మొత్తం 60 మందికి పైగా వైద్య పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో హెచ్వీ రత్నం, సీహెచ్వో మంగ, ఏఎన్ఎం కృష్ణకుమారి, డీఈవో రాజు, పైలట్ సురేష్, నాగరాజు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలి

**జి.మాడుగుల ఫిబ్రవరి 07 (అఖండ భూమి న్యూస్):** జి.మాడుగుల: రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని తాసిల్దార్ రాజకుమార్ తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జి.మాడుగుల మండలంలో ఈ నెల 9వ తేదీ (సోమవారం) న మండల పరిషత్ కార్యాలయంలోని ఎంపీడీఓ ఆఫీస్ మీటింగ్ హాల్లో రెడ్ క్రాస్ వారి సౌజన్యంతో రక్తదాన శిబిరం నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ రక్తదాన శిబిరానికి గౌరవ జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. మండలంలోని ప్రజలు, యువత, ఉద్యోగులు బాధ్యతగా ఈ కార్యక్రమంలో పాల్గొని రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలని నిర్వాహకులు కోరారు. రక్తదానం ద్వారా అనేక మంది ప్రాణాలు రక్షించవచ్చని, ఇది అత్యంత గొప్ప సేవగా పేర్కొన్నారు. అందరూ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఈ శిబిరాన్ని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

## శ్రీశైలం మహా క్షేత్రంలో సనారీ విశ్వేశ్వర స్వామి

అన్నపూర్ణాదేవి కళ్యాణ మహోత్సవం జరిగినది.

మహాశివరాత్రి సందర్భంగా శ్రీశైల మహా క్షేత్రంలో

ప్రారంభమైన శివోహం టెంపుల్ ట్రస్ట్ వారి అన్నదాన కార్యక్రమాలు.





**శ్రీశైలం ఫిబ్రవరి 07 (అఖండ భూమి న్యూస్):** శ్రీశైల మహా క్షేత్రంలో శ్రీశ్రీశ్రీ అన్నపూర్ణాదేవి సమేత సింహాద్రి విశ్వేశ్వర స్వామి వారి కళ్యాణం వైభవంగా జరిగినది. శివోహం టెంపుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 6వ తేదీ నుండి 16వ తేదీ వరకు శివ దీక్ష స్వాములకు మరియు శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామివార్ల భక్తులకు అన్నదాన కార్యక్రమం ప్రారంభమైనది. అన్నపూర్ణాదేవి ఆశ్రమ గురువుగారైనటువంటి తిరుపతి నాయన గారి ఆశీస్సులతో ఈరోజు ఆశ్రమ శిష్య బృందము మరియు ఆశ్రమ భక్తులు అంగరంగ వైభవంగా స్వామి అమ్మవార్ల కళ్యాణము నిర్వహించి శివ దీక్ష భక్తులకు మరియు ఆశ్రమ గురుబిడ్డలు మరియు భక్తులకి అన్నదాన కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగినది అని ట్రస్టు నిర్వాహకులు అంతి రెడ్డి అరవింద రెడ్డి తెలియపరచడం జరిగింది. అని శివ హోమ్ టెంపుల్ ట్రస్ట్ నిర్వాహకులు అరవింద్ రెడ్డి తెలిపారు,,,,

## నవాబుపేట పంచాయతీ కార్యదర్శికి అవార్డు

నూరు శాతం పన్నులు వసూళ్ళు చేసినందుకు




**ఆలమూరు, ఫిబ్రవరి 7(అఖండ భూమి న్యూస్):**నూరు శాతం ఆన్ లైన్ లో ఇంటి పన్నులు వసూళ్ళు చేసినందుకుగాను డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆలమూరు మండలం నవాబుపేట గ్రామ పంచాయతీ కార్యదర్శి వాతాడ హనుమ కు ఉత్తమ సేవా అవార్డు ఇచ్చారు. అమలాపురంలో జరిగిన జిల్లా సమీక్ష సమావేశంలో రాష్ట్ర పంచాయతీరాజ్ డిప్యూటీ కమిషనర్ వి. నాగార్జున సాగర్ ఈ అవార్డును అందజేశారు. జిల్లాలో ఇప్పటివరకు మొత్తం 11 గ్రామ పంచాయతీలు నూరు శాతం ఇంటి పన్నులు వసూళ్లు చేశాయి. అయితే వీటిల్లో నవాబుపేట గ్రామపంచాయతీ జనవరి 8 నాటికే ఈ పన్నులు వసూళ్ళు చేసినందుకు గాను కార్యదర్శి హనుమ ను ప్రత్యేకంగా అభినందించి ఈ అవార్డును అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి శాంత లక్ష్మి, ఆలమూరు ఎంపీడీవో ఎ. రాజు తదితరులు ఉన్నారు.

## కూటమి పాలనపై పెరుగుతున్న ప్రజాదరణ.

ఆలమూరులో ఎమ్మెల్యే బండారు సమక్షంలో తెలుగుదేశం లోకి చేరికలు...

ఆలమూరు వైసిపి అధ్యక్షుడుతో సహా పలువురు తెలుగుదేశంలో చేరిక...



**ఆలమూరు, ఫిబ్రవరి 7(అఖండ భూమి న్యూస్):**సంక్షేమం, అభివృద్ధి సమపాళ్లలో కొనసాగిస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న కూటమిపాలనపై ప్రజల్లో ఆదరాభిమానాలు పెరుగుతున్నాయని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు వ్యాఖ్యానించారు. ఆలమూరులో శనివారం ఆలమూరు గ్రామ వైసీపీ పార్టీ అధ్యక్షుడు రావాడ సత్తిబాబు తో సహా పలువురు ఎమ్మెల్యే బండారు సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారందరికీ ఎమ్మెల్యే బండారు పసుపు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. తెలుగుదేశం పార్టీ బలోపేతానికి కృషి చేయాలని వారికి ఎమ్మెల్యే సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయానికి అందరూ కలిసి పాటుపడాలన్నారు.

## సౌర విద్యుత్ తో ప్రకాశవంతమైన పాలుట్ల గిరిజన గూడెం.

సోలార్ విద్యుత్ సౌకర్యాన్ని ప్రారంభించిన విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్.



**యర్రగొండపాలెం,అఖండ భూమి:**నిశీధిలో నిమ్మలం లేని బతుకులు గడుపుతున్న అడవిబిడ్డల బతుకుల్లో వెలుగులు నిండాయి.మండలంలోని నల్లమల అటవీప్రాంతంలోని పాలుట్ల గిరిజన గూడెంలో నివాసముంటున్న గిరిజన ప్రజలకు అవసరార్థం రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ సహకారంతో 2.86 కోట్ల రూపాయలతో సోలార్ విద్యుత్ సౌకర్యాన్ని 611 గిరిజన కుటుంబాలకు వెలుగును కల్పించారు.ఈ సందర్భంగా స్వయంగా మంత్రి గొట్టిపాటి రవికుమార్, కలెక్టర్ రాజబాబు,ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి,టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు పాల్గొని సోలార్ విద్యుత్ సౌకర్యాన్ని ప్రారంభించారు.సంబరాలతో గిరిజనులు తమ నృత్యాలతో,పూలవర్షం కురిపిస్తూ మంత్రి గొట్టిపాటి రవికుమార్ కు ఘన స్వాగతం పలికారు.తమకోసం సోలార్ విద్యుత్ అందించడమే కాకుండా స్వయంగా 50 కిలోమీటర్ల అడవి మార్గంలో ప్రయాణించి సోలార్ విద్యుత్ ప్రారంభించినందుకు గిరిజన ప్రజలు ధన్యవాదములు తెలిపారు.అనంతరం మంత్రి గొట్టిపాటి రవికుమార్ గిరిజన ప్రజల తోటి కలిసి సహపంక్తి భోజనం చేసారు.ఈ కార్యక్రమంలో మార్కాపురం ఆర్డి ఓ,ఐటీడిఎ పిఓ, ఎలక్ట్రికల్ ఎస్ఈ,అధికారులు,కూటమి నాయకులు,గూడెం ప్రజలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## యర్రగొండపాలెంలో తాటిపర్తి వివాహ వార్షికోత్సవ వేడుకలు.




**యర్రగొండపాలెం, అఖండ భూమి):** యర్రగొండపాలెం నియోజకవర్గ శాసనసభ్యులు తాటిపర్తి చంద్రశేఖర్ వివాహ వార్షికోత్సవ వేడుకలను వైకాపా శ్రేణులు ఘనంగా నిర్వహించాయి. ఈ సందర్భంగా యర్రగొండపాలె కేంద్రంలో గల పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి శాసనసభ్యులు తాటిపర్తి చంద్రశేఖర్ మరియు వారి సతీమణి భాగ్యసీమ చౌదరికి వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

అఖండ భూమి

ఆదివారం 08-02-2026

## మాధవ నగరంలో ఘనంగా సంత్ రవిదాస్ జయంతి

జిల్లా కన్వీనర్ చిందాడ నూకేశ్వరరావు



**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం ఫిబ్రవరి 07 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా నాతవరం మండలంలో గల మాధవ్ నగరం గ్రామంలో శనివారం శ్రీ సంత్ రవిదాస్ 649 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు భారతీయ జనతా పార్టీ పిలుపుమేరకు మాధవ్ నగరం గ్రామంలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ చెందాడ నూకేశ్వరరావు ఎస్సీ మోర్చా జిల్లా కార్యదర్శి టి అప్పారావు పాల్గొని రవిదాస్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు సమాజ శ్రేయస్సు కోసం ఆయన చేసిన సేవలను కొనియాడారు ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాతవరం మండలం మాధవనగరం గ్రామ అధ్యక్షులు గుడివాడ కృష్ణ మహిళలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## విద్యాంజలి 2.0 పాఠశాలలకు సహకారం.




**డోన్ ప్రతినిధి గణేష్, ఫిబ్రవరి 07 (అఖండ భూమి న్యూస్):** పాఠశాలల అభివృద్ధికి ప్రతి ఒక్కరి సహకారం అవసరం అని మండల విద్యాధికారులు తెలియజేశారు. మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు విద్యాంజలి 2.0 పైన అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది . ఈ విద్యాంజలి. 2.0 లో సమావేశంలో భాగంగా ప్రతి పాఠశాలకు మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వంతో పాటు దాతలు సహకారం కూడా అవసరం అని పేర్కొనడంజరిగింది . ఇందులో వాలంటీర్లు, ఎన్జీవోలు, ఎన్ఆర్ఐ లు యొక్క సహకారం చాలా అవసరమని, మీ గ్రామ పరిధిలోని విద్యావేత్తలు మరియు మేధావులు చాలామంది ఉంటారు అని వారికి విద్యాంజలి 2.0 పట్ల అవగాహన కలిగించి పాఠశాలను అభివృద్ధి పథంలో నడిపించాలని ప్రధానోపాధ్యాయులకు మండల విద్యాధికారి వెంకటేశ్వర నాయక్ అవగాహన కలిగించడం జరిగింది. అదేవిధంగా విద్యార్థులకు నైపుణ్యాలను మెరుగుపరచవాలని + ఖీచీ కార్యక్రమంలో భాగంగా అందరి విద్యార్థుల ప్రగతిని వెలికి తీయాలని మండల విద్యాధికారి మహేశ్వర్ రెడ్డి ప్రధానోపాధ్యాయులను ఉద్దేశించి చెప్పడం జరిగింది, మరియు వివిధ రకాల విద్యా కార్యక్రమాల గురించి ఈ సమావేశంలో చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మరియు ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొనడం జరిగింది.

## ఘనముగా రమాబాయి అంబేడ్కర్ గారి జయంతి



**జగ్గంపేట ఫిబ్రవరి 07 (అఖండ భూమి న్యూస్):** జగ్గంపేట పరివర్తన స్థలం లో మాత రమాబాయి అంబేడ్కర్ గారి జయంతి కార్యక్రమం వందన యూత్ వాలంటరీ ఆర్గనైజేషన్ అధ్యక్షులు పులి ప్రసాద్ ఏర్పాటు చేసిన కార్యక్రమమునకు ముఖ్య అతిథులుగా పాల్గొన్న జగ్గంపేట జనసేన పార్టీ ఇన్చార్జ్ తుమ్మలపల్లి రమేష్ పాల్గొని రమాబాయి అంబేడ్కర్ గారి చిత్రపటానికి పూలమాలు వేసి ఘన నివాళులర్పించారు అనంతరం మాట్లాడుతూ మాతా రమాబాయి రాజ్యాంగ నిర్మాత కు సతీమణి కటిక పేదరికంలో పుట్టిన మానవతా విలువలను పునికిపుచ్చుకున్నారు భర్త భవిష్యత్తు కోసం పిల్లల బాగోగుల కోసం నిరంతరం శ్రమించారు భర్త బారిస్టర్ అయినప్పుడు మురిసిపోయారు ఆమెనే భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ గారి సహధర్మని త్యాగశీలి అని ఆమె యొక్క త్యాగం ఈరోజు భారతదేశ ఎంతో ప్రతిష్టమైనటువంటి స్థాయిలో ఉన్నది అంబేడ్కర్ గారు ఎంతో పేదరికం అనుభవించి చదువుకి దూరం అవుతున్నటువంటి పరిస్థితులలో తన భర్త చదువు ఎక్కడ ఆగకూడదని పేడ పోగేసి పిడకలు చేసి అమ్ముకుని వచ్చిన డబ్బులతో తన భర్త అయిన అంబేడ్కర్ గారిని చదివించినారు తన పడిన కష్టాలను అంబేడ్కర్ గారికి ఏనాడూ తెలియని ఇచ్చేవారు కాదు తెలిస్తే తన భర్త చదువు ఆటంకం కలుగుతుందని భావించేవారు యావత్ భారతదేశ ప్రజల కోసం తన నలుగురు పిల్లలను కూడా త్యాగం చేసినారు అటువంటి త్యాగశీలి జన్మదినం జరుపుకోవడం ఎంతో గర్వకారణం అని అన్నారు ప్రతి ఒక్కరు రమాబాయి అంబేడ్కర్ గారి జయంతి వర్ధంతిలు తప్పనిసరిగా చేయాలని రమేష్ అన్నారు ఈ కార్యక్రమంలో మాదారపు వీరబాబు, దాడి చిన్న బుజ్జి,గోకేడ ప్రసాద్,కాయల మణికంఠ, గంధం శ్రీను, గుంటముక్కల చిన్న, కొలమూరి బుజ్జి,సత్తిబాబు, పాపారావు, వంశీ తదితరులు పాల్గొన్నారు

## పి.లక్ష్మివాడ ప్రధానోపాధ్యాయురాలు రాజేశ్వరి సస్పెన్షన్



**కాట్రేనికోన ఫిబ్రవరి 07 (అఖండ భూమి న్యూస్):** అమలాపురంలో హెచ్ఎం గా పనిచేసిన సమయంలో నిధులు పక్క దారి డా. బి. ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా, కాట్రేనికోన మండలం పి.లక్ష్మివాడలోని జిల్లా పరిషత్ హైస్కూలులో ప్రధానోపాధ్యాయురాలిగా పనిచేస్తున్న యస్.రాజేశ్వరీదేవిని విద్యాశాఖ అధికారులు విధుల నుంచి సస్పెండ్ చేశారు. ఈ చర్యకు సంబంధించి అధికారికంగా వెల్లడించిన వివరాల ప్రకారం, ఆమె గతంలో అమలాపురం బాలుర హైస్కూలులో విధులు నిర్వహిస్తున్న సమయంలో పాఠశాలకు సంబంధించిన నిధులను దుర్వినియోగం చేసినట్లు ఆరోపణలు ఎదురయ్యాయి. ఈ ఆరోపణలపై విద్యాశాఖ అధికారులు ప్రాథమికంగా విచారణ చేపట్టగా, పలు ఆర్థిక లావాదేవీల్లో జరిగిన అవకతవకలను గుర్తించినట్లు సమాచారం. తదనంతరం పూర్తి స్థాయి శాఖాపరమైన విచారణ నిర్వహించగా, నిధుల వినియోగంలో నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించినట్లు నిర్ధారణకు వచ్చినట్లు అధికారులు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో శాఖా నియమావళి ప్రకారం క్రమశిక్షణాత్మక చర్యగా రాజేశ్వరీదేవిని విధుల నుంచి సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు వెల్లడించారు. సంబంధిత అధికారులు తెలిపారు. పాఠశాల నిధులు విద్యార్థుల అభివృద్ధి, పాఠశాల అవసరాల కోసం మాత్రమే వినియోగించాల్సి ఉండగా, వాటి వినియోగంపై వచ్చిన ఫిర్యాదులను అత్యంత ప్రాముఖ్యతతో తీసుకొని విచారణ జరిపినట్లు చెప్పారు. విచారణలో బయటపడిన అంశాల ఆధారంగా ఆమెపై నమోదైన ఆరోపణలు నిజమని తేలడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు వివరించారు. సస్పెన్షన్ అనంతరం ఆమెపై మరిన్ని శాఖాపరమైన చర్యలు కొనసాగనున్నాయని, అవసరమైతే తదుపరి చట్టపరమైన చర్యలు కూడా తీసుకునే అవకాశముందని అధికారులు సూచించారు. ఈ ఘటన జిల్లా వ్యాప్తంగా విద్యాశాఖలో చర్చనీయాంశంగా మారింది.

## మహాశివరాత్రి మహోత్సవముల ముందస్తు ఏర్పాట్లపై సమీక్ష సమావేశం



**త్రిపురాంతకం ఫిబ్రవరి 07 (అఖండ భూమి న్యూస్):** శ్రీ త్రిపురాంతకేశ్వర స్వామి వారి దేవస్థానము త్రిపురాంతకము శివరాత్రి మహోత్సవముల ముందస్తు ఏర్పాట్లు పై అధికారుల 3వ సమన్వయ సమీక్షా సమావేశము శ్రీ బాలా త్రిపురసుందరీ దేవి అమ్మవారి దేవస్థానము నందు శ్రీయుత జాయింట్ కలెక్టర్, మార్కాపురం జిల్లా వారు, శ్రీ పులి శ్రీనివాసులు అధ్యక్షతన శనివారం నాడు జరిగినది. ఈ సమావేశముకి చీఫ్ ఫెస్టివల్ ఆఫీసర్ జి. శ్రీధర్ రెడ్డి శ్రీయుత సబ్ కలెక్టర్ మార్కాపురం వారు యమ్. వెంకట శివరామిరెడ్డ త్రిపురాంతకము తహశిల్దార్ విజయభాస్కర, వివిధ శాఖల అధికారులు పాల్గొనడమైనది. ఈ సమావేశంలో వివిధ శాఖల అధికారులకు మహాశివరాత్రి మహోత్సవముల సందర్భంగా ముందస్తు ఏర్పాట్లు పై శ్రీయుత జాయింట్ కలెక్టర్ వారు అధికారులతో ఫీల్డ్ ఇన్ స్పెక్షన్ చేసి తగు సూచనలు మరియు ఆదేశములు ఇవ్వడమైనది.

## మృతుడి కుటుంబ సభ్యులకు వైసీపీ నాయకులు చేయూత



**గోకవరం ఫిబ్రవరి 07 (అఖండ భూమి న్యూస్):** మండలంలోని గుమ్మలదొడ్డి గ్రామంలో ఇటీవల మృతి చెందిన జగ్గారపు కిరణ్ కుటుంబ సభ్యులను స్థానిక వైసిపి నాయకులు పరామర్శించారు. కిరణ్ కుటుంబ సభ్యులకు తాము అండగా ఉంటామని భరోసా కల్పించారు. సమ్మెట మోహన్ మాట్లాడుతూ, కిరణ్ కుటుంబ సభ్యులకు స్థానిక నాయకుల చొరవతో ఆర్థిక సహాయం అందచేసామని, భవిష్యత్ లో కుటుంబానికి తమ వంతు సహకారం అందజేస్తామని అన్నారు. కార్యక్రమంలో సమ్మెట రాంబాబు , సర్పంచ్ శరకణం రామలక్ష్మి వైసిపి , రాష్ట్ర నాయకులు కందేళ్ల పెద్దిరాజు పెనికేటి అచ్చిరాజు, ఏగి బాబురావు, అబ్బిరెడ్డి చిన్ని,చందాసి చిన్నబాబు, పేరారపు సత్తిబాబు, బూలా అబ్బులు తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసీ విద్యార్థుల మృతిపై ప్రభుత్వ బాధ్యత తప్పనిసరి

ఏపీ ఆదివాసీ జేఏసీ డిమాండ్

**రంపచోడవరంనియోజకవర్గం, ఫిబ్రవరి 07 (అఖండ భూమి న్యూస్):** పోలవరం జిల్లా రంపచోడవరం నియోజకవర్గం షెడ్యూల్డ్ ప్రాంతాల్లో ఆదివాసీ విద్యార్థులు అనారోగ్యంతో మృతి చెందుతున్న ఘటనలకు ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించాలని ఏపీ ఆదివాసీ జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ తెల్లం శేఖర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పార్వతీపురం మన్యం జిల్లా గుమ్మలక్ష్మీపురం మండలం రేగిడి ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాలలో ఎనిమిదో తరగతి చదువుతున్న విద్యార్థిని రూపవతి ఇటీవల తీవ్ర అనారోగ్యానికి గురైందన్నారు. పాఠశాల సిబ్బంది మొదట రేగిడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చికిత్స అందించి, అనంతరం కురుపాం పీహెచ్సీకి తరలించారని తెలిపారు. అక్కడ పరిస్థితి విషమించడంతో విశాఖపట్నంలోని కేజీహెచ్‌కు తరలించగా, చికిత్స పొందుతూ శనివారం మృతి చెందిందన్నారు. ఇదే తరహాలో 2024, 2025 సంవత్సరాల్లో రాష్ట్ర వ్యాప్తంగా వివిధ గిరిజన ఆశ్రమ



పాఠశాలల్లో అనేక మంది ఆదివాసీ విద్యార్థులు అకాల మరణాలకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటనలపై సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు ఇప్పటివరకు శాశ్వత పరిష్కార దిశగా ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం అత్యంత దురదృష్టకరమన్నారు. ఆదివాసీ విద్యార్థుల మృతులపై తక్షణమే సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ చేపట్టి, బాధ్యులైన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే ప్రతి బాధిత కుటుంబానికి రూ.50 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని కోరారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో ఒక్కో పాఠశాలకు ఇద్దరు ఏఎన్ఎంలను నియమిస్తామని ట్రైబల్ మంత్రి గుమ్మడి సంధ్యారాణి ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని తెలిపారు. ఈ మేరకు తక్షణమే ఏఎన్ఎం పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ జారీ చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ప్రతి ఆశ్రమ పాఠశాలలో గైనకాలజిస్టు డాక్టర్ల నియామకం తప్పనిసరిగా చేపట్టాలని సూచించారు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 ప్రకారం షెడ్యూల్డ్ ప్రాంతాల్లో నివసిస్తున్న ఆదివాసీ ప్రజల జీవించే హక్కును ప్రభుత్వం పరిరక్షించాలని ఆయన స్పష్టం చేశారు. ఆదివాసీ విద్యార్థుల మృతులకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని మరోసారి డిమాండ్ చేస్తూ, తమ డిమాండ్లను పట్టించుకోకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని ప్రభుత్వానికి హెచ్చరించారు.

## కొండవీడు అభివృద్ధికి “చతుః షష్టి కళల రేడు --- మన కొండవీడు”

జిల్లా కలెక్టర్‌కు కాంగ్రెస్ నేత ఎం. రాధాకృష్ణ విజ్ఞప్తి



**చిలకలూరిపేట ఫిబ్రవరి 07 (అఖండ భూమి న్యూస్):** చారిత్రక ప్రాధాన్యత కలిగిన కొండవీడు కోటను అంతర్జాతీయ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు పల్నాడు జిల్లా కలెక్టర్ శ్రీమతి కృతికా శుక్లా చూపిస్తున్న చొరవ అభినందనీయమని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త మరియు రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి ఎం. రాధాకృష్ణ పేర్కొన్నారు. కొండవీడు ఫెస్టివల్ ఏర్పాట్ల పరిశీలనలో ఉన్న జిల్లా కలెక్టర్ ను కలిసి రాధాకృష్ణ కాంగ్రెస్ నాయకులు ఒక వినతిపత్రాన్ని సమర్పించారు.?ఈ సందర్భంగా

రాధాకృష్ణ మాట్లాడుతూ : గతంలో ప్రసిద్ధ శివ క్షేత్రమైన కోటప్పకొండను “కోటి వేల్పుల అండ-- కోటప్పకొండ” అనే




నినాదంతో అభివృద్ధి చేసిన తీరును వివరించి, అదే స్ఫూర్తితో కొండవీడు అభివృద్ధికి “చతుః షష్టి కళల రేడు --- మన కొండవీడు” అనే నినాదాన్ని అధికారికంగా చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. కొండవీడు కోట అభివృద్ధి చెందితే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు విదేశీ మారక ద్రవ్యం లభించడమే కాకుండా, స్థానిక యువతకు వేలాది మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఒక్క రూపాయి పెట్టుబడి తో 20 సంవత్సరాల కాలంలో రెండు లక్షల రూపాయలు ఆదాయాన్ని సమకూర్చి పెట్టగల ఏకైక రంగం పర్యాటక రంగం అని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఈ అంశాన్ని పరిగణలోకి తీసుకొని కొండవీడు ను ప్రపంచ స్థాయి పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలని కోరారు. స్ఫూర్తివంతమైన తమ నేతృత్వంలో జిల్లాలోని ప్రజాప్రతినిధులందరి సహకారం తీసుకొని కొండవీడు అభివృద్ధికి బాటలు వేయాలని విజ్ఞాపన పత్రం ద్వారా కోరారు..? 2002-03 కాలంలోనే ఉమ్మడి గుంటూరు జిల్లాకు ‘కొండవీడు జిల్లా’ అని పేరు పెట్టాలని తాను తొలిసారి నాటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారిని కలిసి వినతి పత్రం అందించగా, జిల్లా కు పేరు పెట్టడం కన్నా ప్రసిద్ధ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దడం మంచిదని అన్న విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ప్రస్తుతం పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలని ప్రభుత్వం భావిస్తున్నందున రాష్ట్రం నుంచి కేంద్ర ప్రభుత్వంలో ప్రాతినిధ్యం వహిస్తున్న మంత్రులు, పార్లమెంటు సభ్యులు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చి కొండవీడు అభివృద్ధికి నిధులు మంజూరు చేసేలా ప్రయత్నించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాధాకృష్ణతోపాటు జిల్లా కాంగ్రెస్ కిసాన్ సెల్ కన్వీనర్ కల్యాణం రాఘవయ్య ఎడ్లపాడు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సాగి నరసింహారావు జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శులు సాగి మల్లికార్జునరావు షేక్ బాజీ యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి కారుచోల స్వప్న కుమార్ జిల్లా కాంగ్రెస్ మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శులు ఎండి అక్బర్ షేక్ మస్తాన్ వలి జిల్లా కాంగ్రెస్ బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి తాళ్లూరి నాగేశ్వరరావు నియోజకవర్గ కాంగ్రెస్ కిసాన్ సెల్ అధ్యక్షుడు పేరేచర్ల రాఘవ రాజు చిలకలూరిపేట మండల యువజన కాంగ్రెస్ నాయకుడు షేక్ ఇస్మాయిల్ బీసీ నాయకులు ఉప్పాల వెంకటస్వామి తాళ్లూరి రామారావు తదితరులు ఉన్నారు.

## 20 ఏళ్లుగా పేదలు సాగు చేసుకుంటున్న సీలింగ్ భూములపై భూస్వాముల పేర్లను రికార్డుల్లో నమోదు చేసిన అధికారులను సస్పెండ్ చేయాలి సాగుదారులకు పట్టాల మంజూరు చేయాలి

ఏపీ ఆర్ సి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల.

**గోకవరంఫిబ్రవరి 07 (అఖండ భూమి న్యూస్):** 20 ఏళ్లుగా తమ సాగులో ఉన్న సీలింగ్ భూములపై రీ సర్వేలో భూస్వాముల పేర్లను రికార్డుల్లో నమోదు చేసిన అధికారులపై చర్యలు తీసుకోవాలని, రీ సర్వేలో జరిగిన అవకతవకలపై విచారణ చేపట్టాలని, నిర్లక్ష్యం వహిస్తున్న గోకవరం ఎమ్మార్వో వైఖరిని ఖండిస్తూ,సాగులో వున్న తమకు పట్టాలు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ గోకవరం మండలం, శివరామపట్నం గ్రామంలో ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఏపీఆర్సిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు మాట్లాడుతూ గోకవరం మండలం, కామరాజుపేట పంచాయతీ పరిధి,శివరామపట్నంలో భూమిలేని నిరుపేదలు శివరాం పట్నం గ్రామానికి చెందిన సర్వేనెంబర్ 4/1,34/1,35/2ఎ,36/2 సీలింగ్ భూములను ఎత్తు పల్లాలు చదును చేసి గత 20 ఏళ్లుగా సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారని, ఆ భూములపై రీసెంట్ గా జరిగిన రీ సర్వేలో




భూస్వాముల పేర్లను అక్రమంగా అధికారులు ఆన్లైన్లో (భూమి రికార్డులు)నమోదు చేశారని విమర్శించారు. అధికారులు ఫీల్డ్ లో రీ సర్వే చేసినప్పుడు సాగుదారులైన పేదలు ఉన్నారని, వారి పేర్లు నమోదు చేయకుండ భూస్వాముల వద్ద లంచాలు తీసుకుని, వారి పేర్లు నమోదు చేశారని విమర్శించారు. గతంలో ఆ భూములను సీలింగ్ భూములుగా ప్రభుత్వం డిక్లేర్ చేసిందన్నారు. భూస్వాములు ఆ భూమిపై కోర్టుకు వెళితే కనీసం ప్రభుత్వం తరపున అప్పుడున్న తహసిల్దార్ కనీసం కౌంటర్ దాఖలు చేయలేదని అన్నారు. దీన్ని బట్టి చూస్తే కంచే చేను మేసినట్లుగా అన్న చందంగా ఉందన్నారు.. ప్రభుత్వ భూమిలో సాగులో ఉన్న పేదలకు పట్టాలు ఇవ్వాలి గాని భూస్వాములకు కొమ్ముకాస్తున్నారన్నారు.భూస్వాముల వద్ద లంచాలు తీసుకుని రీ సర్వే అధికారి మరియుగ్రామస్థాయి అధికారులతో సైతం పక్కాగా వారికి సపోర్ట్ చేస్తు కోర్టులో భూస్వాములు కేసు వేసే విధంగా ప్రోత్సహిస్తున్నారని ఆరోపించారు. తక్షణమే వారిని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. రీసర్వే లో జరిగిన అవకతవకలపై విచారణ చేపట్టి బాధ్యులైన అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం తరపున కోర్టులో కౌంటర్ వేసి, సమస్య పరిష్కరించి,సాగుదారులకి పట్టాల మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఆ భూములపై భూస్వాములు చేస్తున్న కుట్రలను విరమించుకోవాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో , జి బాబు, జోకా పెద్ద, తోలేటి అర్జున్, తదితరులు పాల్గొన్నారు.

## పాలమూరు యూనివర్సిటీలో స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ కేంద్రాల భద్రతపై ఎస్పీ సమీక్ష

బ్యాలెట్ పత్రాల భద్రతలో ఏమాత్రం లోపం ఉండకూడదు జిల్లా ఎస్పీ డి.జానకి

**మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 7. (అఖండ భూమి న్యూస్ ) :** మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో బ్యాలెట్ పత్రాల భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని జిల్లా ఎస్పీ డి.జానకి, ఐపీఎస్ స్పష్టం చేశారు. మహబూబ్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్‌తో పాటు భూత్పూర్, దేవరకద్ర మున్సిపాలిటీల ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో, ఎన్నికల అనంతరం బ్యాలెట్ పత్రాల నిల్వ, ఓట్ల లెక్కింపునకు పాలమూరు యూనివర్సిటీలో ఏర్పాటు చేస్తున్న స్ట్రాంగ్ రూమ్‌లు, కౌంటింగ్ కేంద్రాల ఏర్పాట్లను శనివారం ఆమె స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా స్ట్రాంగ్ రూమ్‌లు, కౌంటింగ్ హాల్స్ వద్ద చేపట్టిన భద్రతా ఏర్పాట్లను జిల్లా ఎస్పీ సమగ్రంగా సమీక్షించారు. బారికెటింగ్, ప్రవేశ--నిష్క్రమణ మార్గాలు, వాహనాల పార్కింగ్, ట్రాఫిక్ నియంత్రణ, భద్రతా సిబ్బంది మోహరింపు వంటి అంశాలపై అధికారులు పాటించాల్సిన చర్యలను వివరించారు. ఎన్నికల ప్రక్రియలో ఎలాంటి లోపాలు చోటుచేసుకోకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద తప్పనిసరిగా మూడంచెల భద్రత అమలు చేయాలని ఎస్పీ సూచించారు. స్ట్రాంగ్ రూమ్‌లు, కౌంటింగ్ కేంద్రాల పరిసరాల్లో సీసీ కెమెరాల ద్వారా 24 గంటల నిఘా ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు. అనధికార వ్యక్తులు ఎట్టి పరిస్థితుల్లోనూ లోనికి ప్రవేశించకుండా కఠినమైన నియంత్రణ వ్యవస్థ అమలు చేయాలని అధికారులకు సూచించారు. అలాగే కౌంటింగ్ కేంద్రాల్లో అభ్యర్థులు, వారి ఏజెంట్లు, అధికారులు వేర్వేరు



మార్గాల ద్వారా ప్రవేశించేలా స్పష్టమైన మార్గదర్శకాలు అమలు చేయాలని తెలిపారు. జనసంచారం అధికం కాకుండా ముందుగానే పార్కింగ్ ప్రాంతాలను గుర్తించి, ట్రాఫిక్ సజావుగా సాగేందుకు ప్రత్యేక ప్రణాళిక రూపొందించాలని సూచించారు. అత్యవసర పరిస్థితులు తలెత్తినప్పుడు వెంటనే స్పందించేందుకు క్విక్ రెస్పాన్స్ టీమ్స్ (ఖఋ) సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. కౌంటింగ్ ప్రక్రియ పూర్తయ్యే వరకు స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద నిరంతర పోలీస్ పహారా కొనసాగించాలని తెలిపారు. ఎన్నికల ప్రక్రియ మొత్తం పారదర్శకంగా, ప్రశాంత వాతావరణంలో జరిగేలా చర్యలు తీసుకోవడం పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమని జిల్లా ఎస్పీ పేర్కొన్నారు. ప్రజాస్వామ్య విధానంలో ఎన్నికలు సజావుగా, నిష్పాక్షికంగా నిర్వహించేందుకు అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ పరిశీలన కార్యక్రమంలో ఎలక్షన్ సెల్ డీఎస్పీ గిరిబాబు, వన్ టౌన్ ఇన్స్పెక్టర్ అప్పయ్య, రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గాంధీ నాయక్, సీసీఎస్ ఇన్స్పెక్టర్ మోతీ రామ్, రూరల్ సబ్





ఇన్స్పెక్టర్ విజయ్ కుమార్ తదితర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఫుడ్ పోయ్జన్ కు కారకులైనవారిపై కఠిన చర్యలు తీసుకోవాలి




అఖిల భారత విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో సబ్ కలెక్టర్ కు వినతి

**బెల్లంపల్లి ఫిబ్రవరి 07(అఖండ భూమి న్యూస):** స్థానిక బెల్లంపల్లిలోని పోచమ్మ ఆలయ సమీపంలో గల ఎస్.సి.బాలికల వసతి గృహంలో బాలికలు ఆహారం తినడం వల్ల సుమారు 20కిపైగా బాలికలు తీవ్ర అస్వస్థతకు గురై స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.ఇట్టి విషయంలో శనివారం ఏ బీ వీ పి ఆధ్వర్యంలో సబ్ కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏ బీ వీ పి పట్టణ కార్యదర్శి కొమురవెల్లి శ్రీ చరణ్ మాట్లాడుతూ... శుక్రవారం జరిగిన సంఘటనకు కారకులైన హాస్టల్ వార్డెన్ సుజాత, పాఠశాల ప్రధాన నిర్వాహకులు, సుమారు 17 మంది బాలికలకు ఒకే నీడిల్ తో ఇంజెక్షన్ చేసి ఆర్ ఎం పి డాక్టర్ - వీరిపై కఠిన చర్యలు తీసుకొని, ఇక ముందు ఇలాంటి సంఘటనలు మళ్ళీ పునరావృతం కాకుండా,ఇలా పురుగులు పట్టి నిల్వ ఉన్న ఆహారాన్ని విద్యార్థులకు పెట్టి వారి ప్రాణాలతో చెలగాటం ఆడకుండా శుక్రవారం జరిగిన సంఘటనకు కారకులైన ప్రతీ ఒక్కరిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఏబీవీపి,కే. శ్రీ చరణ్ కోరారు.తనవెంట రుద్ర రాజు పట్టణ జాయింట్ సెక్రెటరీ, హర్షవర్ధన్ పట్టణ జాయింట్ సెక్రెటరీ,ఎలగం వరుణ్ సందేష్ పట్టణ ఉపాధ్యక్షుడు, సోమాశెట్టి విరాట్ పట్టణ ఎగ్జిక్యూటివ్ మెంబెర్ లు ఉన్నారు...

# గోదావరి జలాలతో తాండూరు పరిగి వికారాబాద్‌కు పచ్చని వెలుగు

మూడేళ్లలో ఎత్తిపోతల పథకం పూర్తి -- 1.50 లక్షల ఎకరాలకు సాగునీరు : సీఎం రేవంత్ రెడ్డి








**పరిగి, ఫిబ్రవరి 07 (అఖండ భూమి న్యూస్):** గోదావరి జలాలను వినియోగించి తాండూరు, పరిగి, వికారాబాద్ ప్రాంతాలను సస్యశ్యామలంగా మార్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి తెలిపారు. వచ్చే మూడేళ్లలో మక్తల్ -- నారాయణపేట -- కొడంగల్ ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేసి సుమారు 1.50 లక్షల ఎకరాలకు సాగునీరు అందించనున్నట్లు ప్రకటించారు. సాగునీటి విస్తరణతో పాటు ప్రాంతీయ అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. "ప్రజా పాలన -- ప్రగతి బాట" కార్యక్రమంలో భాగంగా వికారాబాద్ జిల్లా నారాయణపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి పాల్గొని మాట్లాడారు. లక్ష్మీదేవిపల్లి వద్ద నిర్మించనున్న రిజర్వాయర్‌కు సంబంధించి భూసేకరణ పనులను వేగవంతం చేయడంతో పాటు అవసరమైన సాంకేతిక ప్రణాళికలను త్వరితగతిన అమలు చేస్తామని ప్రకటించారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే సాగునీటి సమస్యలు గణనీయంగా తగ్గుతాయని పేర్కొన్నారు. తాండూరు పట్టణ అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని సీఎం తెలిపారు. పట్టణంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను పూర్తి చేసి పారిశుధ్య సమస్యలను పరిష్కరిస్తామని చెప్పారు. అదేవిధంగా కాగ్నా నది నుంచి తాండూరు పట్టణానికి శుద్ధమైన మంచినీటిని అందించే ప్రాజెక్టును త్వరలో పూర్తిచేస్తామని వెల్లడించారు. ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు.రవాణా సౌకర్యాల విస్తరణకు కూడా ప్రభుత్వం చర్యలు చేపడుతోందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. సంవత్సరం తిరిగేలోపు అప్పా జంక్షన్ నుంచి మన్నెగూడ మీదుగా తాండూరు వరకు రహదారి నిర్మాణాన్ని పూర్తి చేస్తామని తెలిపారు. ఈ రహదారి అభివృద్ధితో రవాణా వ్యవస్థ మెరుగుపడటంతో పాటు వాణిజ్య కార్యకలాపాలు పెరుగుతాయని అభిప్రాయపడ్డారు. తెలంగాణ అభివృద్ధికి కీలకంగా నిలిచే రీజినల్ రింగ్ రోడ్‌ను రాష్ట్ర మణిహారంగా తీర్చిదిద్దుతామని సీఎం స్పష్టం చేశారు. రీజినల్ రింగ్ రోడ్‌కు అనుసంధానంగా రేడియల్ రోడ్లను నిర్మించడం ద్వారా జిల్లాల మధ్య రవాణా సౌకర్యాలను మరింత బలోపేతం చేస్తామని తెలిపారు. ఈ ప్రాజెక్టులు పూర్తయితే వికారాబాద్ జిల్లా అంతర్జాతీయ పర్యాటక కేంద్రంగా ఎదిగే అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. ప్రజా ప్రభుత్వం అనేక సమస్యలను అధిగమిస్తూ ముందుకు సాగుతోందని ముఖ్యమంత్రి అన్నారు. రాష్ట్రంలో రైతాంగ అభివృద్ధి, నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు, మహిళల సాధికారతను ప్రధాన లక్ష్యంగా పెట్టుకొని పలు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని వివరించారు. ఈ సందర్భంగా వికారాబాద్ జిల్లాలోని 6,650 స్వయం సహాయక సంఘాలకు బ్యాంకు లింకేజీ, స్త్రీ నిధి కింద రూ.567.69 కోట్ల విలువైన చెక్కును ముఖ్యమంత్రి మహిళా ప్రతినిధులకు అందజేశారు. మహిళల ఆర్థిక స్వావలంబనకు ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని ఆయన తెలిపారు. ఈ బహిరంగ సభలో శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, శాసనమండలి చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు, మహిళా సంఘాల సభ్యులు, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# త్యాగనిరతి ప్రతీక రమాబాయి జయంతి ఘనంగా

గండీడ్ కేంద్రంలో నేతలు, కార్యకర్తల నివాళులు



**గండీడ్, ఫిబ్రవరి 07. (అఖండ భూమి న్యూస్ ):** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ సతీమణి, త్యాగానికి ప్రతీకగా నిలిచిన రమాబాయి 128వ జయంతి వేడుకలను మహబూబ్‌నగర్ జిల్లా గండీడ్ మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు, అంబేద్కర్ సంఘం ప్రతినిధులు, సామాజిక కార్యకర్తలు కలిసి రమాబాయి చిత్రపటానికి పూలదండలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఉమ్మడి పాలమూరు జిల్లా అంబేద్కర్ సంఘం అధ్యక్షులు పగిడ్యాల్ బోరు కృష్ణయ్య మాట్లాడుతూ రమాబాయి జీవితం నేటి సమాజానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. 1898 ఫిబ్రవరి 7న మహారాష్ట్రలో జన్మించిన రమాబాయి, అంబేద్కర్ గారి జీవితంలో కీలక పాత్ర పోషించారని గుర్తు చేశారు. అంబేద్కర్ ఉన్నత విద్య కోసం విదేశాలకు వెళ్లిన సమయంలో ఆమె ఎన్నో కష్టాలను భరించి కుటుంబాన్ని నడిపించడంతో పాటు భర్త విద్యాభ్యాసానికి అండగా నిలిచిన త్యాగమూర్తి అని కొనియాడారు. అంబేద్కర్ గారి సామాజిక పోరాటాలకు రమాబాయి ఇచ్చిన మద్దతు అపారమని, ఆమె త్యాగం వల్లే అంబేద్కర్ సమాజ మార్పు దిశగా మహోన్నత సేవలు అందించగలిగారని తెలిపారు. పేదరికాన్ని ఎదుర్కొంటూ పిడకలు కొట్టి సంపాదించిన డబ్బును భర్త చదువుల కోసం వినియోగించిన ఆమె గొప్ప మనసు యువతకు ఆదర్శమని పేర్కొన్నారు. సమానత్వం, సామాజిక న్యాయం, మహిళా సాధికారత కోసం రమాబాయి చూపిన మార్గాన్ని ప్రతి ఒక్కరూ అనుసరించాలని పిలుపునిచ్చారు. రమాబాయి సేవలను స్మరించుకుంటూ నాయకులు ఆమె జీవితం గురించి యువతకు అవగాహన కల్పించడం అవసరమని పేర్కొన్నారు. సమాజంలో వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి అంబేద్కర్ కుటుంబం చేసిన సేవలు చిరస్మరణీయమని అభిప్రాయపడ్డారు. ఇలాంటి మహనీయుల జయంతులను నిర్వహించడం ద్వారా సమాజానికి స్ఫూర్తి కలుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గండీడ్ సీనియర్ నాయకులు మోర వెంకటయ్య, మండల ఎరుకల సంక్షేమ సంఘం అధ్యక్షులు రెడ్డిపల్లి చెన్నప్ప, మండల జ్ఞాన తెలంగాణ రిపోర్టర్ వేపూరి శ్రీనివాస్, చిట్లపల్లి శ్రీనివాస్, రంగారెడ్డిపల్లి బుగ్గయ్య, శ్రీనివాస్, బోక్కి కిష్టయ్య, అడివయ్య, నరసయ్య, గణపతి తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీ అభివృద్ధి కోసం బిఆర్ఎస్, సిపిఎం అభ్యర్థులను గెలిపించాలి

కాంగ్రెస్ ప్రభుత్వానివి మాటలే తప్ప, చేతలు లేవు....

సిపిఎం మండల కార్యదర్శి వెంకట నర్సు...





**మోత్కూరు ఫిబ్రవరి 7. (అఖండభూమి న్యూస్):** మోత్కూర్ మున్సిపాలిటీ అన్ని రంగాలలో అభివృద్ధి చెందేందుకు బిఆర్ఎస్, సిపిఎం పార్టీ అభ్యర్థులను గెలిపించాలని సిపిఎం మండల కార్యదర్శి గుండు వెంకట నర్సు ప్రజలను కలిసి ఓట్లు అభ్యర్థించారు. శనివారం నాడు మీ యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మున్సిపాలిటీలో బిఆర్ఎస్, సిపిఎం కూటమి ఆధ్వర్యంలో నిర్వహించిన ద్విచక్ర వాహన ర్యాలీలో ఆయన పాల్గొనేందుకు పాలడుగు నుండి సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో బయలుదేరి వెళ్లారు. అనంతరం మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం మాటలు తప్ప, చేతలు లేవని ఆయన ఆరోపించారు. గత శాసనసభ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఆరోగ్యారంటీలను ప్రకటించి, 400 హామీలను ఇచ్చిందని గుర్తు చేశారు. ఇచ్చిన హామీలలో ఏ ఒక్కటి కూడా సక్రమంగా అమలు చేయలేదని తెలిపారు. మున్సిపల్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని ఓడించి, ఇచ్చిన హామీలు అమలు కోసం బిఆర్ఎస్, సిపిఎం కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. 4వేల రూపాయల పెన్షన్, ఆడపడుచులకు ఏడాదికి 12 వేల రూపాయల హార్దిక సహాయం, నిరుద్యోగ భృతి, నూతన పెన్షన్లను ఇప్పటివరకు ఇవ్వకుండా ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తుందని ధ్వజమెత్తారు. నాలుగు సార్లు రావలసిన రైతు భరోసా ఒక్కసారి మాత్రమే ఇచ్చి కాంగ్రెస్ ప్రభుత్వం చేతులు దులుపుకుంటుందని విమర్శించారు. ఎన్నికలకు ముందు మూడు మండలాలకు సాగునీరు అందించే పునాది గాని కాల్వ పనులు పూర్తి చేస్తానని, మోత్కూర్ పట్టణంలో 30 పడకల హాస్పిటల్, బస్సు డిపో, డిగ్రీ కాలేజీలు ఇచ్చి, రెండు సంవత్సరాలు గడిచిన హామీలు తప్ప, అమరులో ఇలాంటి పురోగతి లేదని వివరించారు. రాజన్న గూడెం నుండి మోత్కూరు వరకు రోడ్డు పూర్తి చేయడంలో సైతం కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యం చెందిందని ఆరోపించారు. ముత్కూర్ మున్సిపాలిటీ అభివృద్ధి కోసం 11 స్థానాలలో బిఆర్ఎస్ పార్టీ, ఒక్క స్థానంలో సిపిఎం పార్టీ అభ్యర్థి కూరపాటి జయమ్మ రాములు పోటీ చేస్తున్నారని తెలిపారు. కూటమి అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించి, మున్సిపాలిటీ సమగ్ర అభివృద్ధి కోసం ప్రజల సహకరించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు దడిపల్లి ప్రభాకర్, శాఖ కార్యదర్శి పిట్టల చంద్రయ్య, సహాయ కార్యదర్శి కొంపల్లి గంగయ్య, వెంది యాదగిరి, చింతకింది సోమరాజు, వడ్డేపల్లి లక్ష్మణ్, దడిపల్లి సైదులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇరుముడితో శ్రీశైల పాదయాత్రకు శివస్వాముల ఘన ప్రస్థానం



**గండీడ్, ఫిబ్రవరి 7. (అఖండ భూమి న్యూస్ ) :** గండీడ్ మండల పరిధిలోని కొమిరెడ్డిపల్లి గ్రామంలో శివస్వాములు ఇరుముడి సహితంగా శ్రీశైల క్షేత్రానికి పాదయాత్రను భక్తి పారవశ్యంతో ఘనంగా ప్రారంభించారు. గ్రామంలోని శివాలయంలో ప్రత్యేక పూజలు, రుద్రాభిషేకాలు నిర్వహించిన అనంతరం గురుస్వాముల ఆశీర్వాదాలు తీసుకొని శివస్వాములు యాత్రకు బయలుదేరారు. యాత్ర ప్రారంభ సందర్భంగా గ్రామం మొత్తం ఆధ్యాత్మిక వాతావరణంతో కళకళలాడింది. శివనామస్మరణతో మారుమోగిన గ్రామంలో శివస్వాములు 'హర హర మహాదేవ', 'ఓం నమశ్శివాయ' నినాదాల మధ్య ఇరుముడి ధరించి పాదయాత్రను ప్రారంభించారు. శివస్వాములను గ్రామ పెద్దలు, మహిళలు, యువత పూలమాలలు వేసి ఘనంగా వీడ్కోలు పలికారు. పలువురు భక్తులు శివస్వాములకు ఆశీర్వాదాలు అందిస్తూ యాత్ర విజయవంతం కావాలని ఆకాంక్షించారు. ప్రతి సంవత్సరం మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని కొమిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన శివభక్తులు సంప్రదాయబద్ధంగా శ్రీశైల క్షేత్రానికి పాదయాత్రగా వెళ్లడం ఆనవాయితీగా కొనసాగుతోంది. ఈ యాత్రలో పాల్గొనే భక్తులు నియమనిష్టలతో దీక్షలు చేపట్టి, ఉపవాసాలు పాటిస్తూ శివదీక్షలో ఉంటారు. ఇరుముడిని ధరించి స్వామివారి దర్శనం కోసం పాదయాత్ర సాగించడం విశేషంగా నిలుస్తోంది. యాత్రలో పాల్గొనే భక్తులకు గ్రామ ప్రజలు తాగునీరు, అల్పాహారం, ఇతర అవసరమైన సదుపాయాలు కల్పించారు. భక్తులు సుఖసంతోషాలతో యాత్ర పూర్తిచేసుకుని స్వామివారి కృప పొందాలని గ్రామస్తులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ యాత్రలో గ్రామానికి చెందిన పెద్ద సంఖ్యలో శివస్వాములు, భక్తులు పాల్గొన్నారు.

## గొంగిడి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో పలువురి చేరిక





**ఆలేరు ఫిబ్రవరి 7.(అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపాలిటీ పరిధికి చెందిన సిపిఎం నాయకులు, డివైఎఫ్ఐ సీనియర్ నాయకులు మంగ అరవింద్, మహిళా నాయకురాలు మంగ మౌనిక, నాయకులు మొగిలిపాక కృష్ణ, గంధమల్ల శోభన్ బాబు, బాలకృష్ణ తో పాటు పలువురు శనివారం నాడు మాజీ డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన వారికి బిఆర్ఎస్ పార్టీ కండువాలు మెడలో కప్పి, పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించి, ఫిబ్రవరి 11న జరగనున్న మున్సిపల్ ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల విజయం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం 6వ వార్డులో నిర్వహించిన ప్రచార కార్యక్రమంలో పాల్గొని బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రాయపురం శ్రీనివాస్ కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మాజీ మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య , బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్ గౌడ్, నాయకులు కొలుపుల హరినాథ్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ,కౌన్సిలర్ అభ్యర్థులు, తదితరులు పాల్గొన్నారు....

## మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించిన గొంగిడి



**యాదగిరిగుట్ట ఫిబ్రవరి 7. (అఖండ భూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలంలోని చిన్నకందుకూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్ర అబ్బయ్య ఇటీవల మరణించిన విషయం తెలుసుకున్న ఆలేరు మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి గుంగిడి సునీత మహేందర్ రెడ్డి శనివారం నాడు అబ్బయ్య నివాసానికి పార్టీ నాయకతో కలిసి వెళ్లి, పరామర్శించారు. అనంతరం మోటకొండూరు మండలంలోని చాడ గ్రామానికి చెందిన మల్ల శివయ్య ఇటీవల మరణించిన ఆమె శివయ్య నివాసానికి వెళ్లి, కుటుంబ సభ్యులను పరామర్శించి, మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మృతుల కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు....

## ఉద్యోగులు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలి

ఎన్నికల అధికారి శ్రీనివాస్ రెడ్డి...

**ఆలేరు ఫిబ్రవరి 7.(అఖండభూమి న్యూస్):** ఫిబ్రవరి 11న జరగనున్న మున్సిపల్ ఎన్నికలలో భాగంగా యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపాలిటీ పరిధిలో ఓటు హక్కు కలిగిన ఉద్యోగులు, ఎన్నికల విధులలో భాగంగా వివిధ ప్రాంతాలలో బాధ్యతలు నిర్వహిస్తున్న వారికి ఎన్నికల కమిషన్ కల్పించిన పోస్టల్ బ్యాలెట్ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఎన్నికల అధికారి, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి సూచించారు. శనివారం నాడు ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యం మునగడకు ఓటే బలమైన ఆయుధమని అన్నారు. ఉద్యోగులు ఓటు హక్కును వినియోగించుకావాలని పిలుపునిచ్చారు...

# పలువురిని పరమాశించిన క్యామ





**ఆలేరు ఫిబ్రవరి 7.(అఖండభూమి న్యూస్):** జనగామ జిల్లా తరిగొప్పుల మండలంలోని బొంతగట్టు నగరం గ్రామ శాఖ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఇరుమాళ్ళ బాపురాజు విద్యుత్ ప్రమాదంతో మరణించిన విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ భువనగిరి పార్లమెంటు నియోజకవర్గ ఇంచార్జి క్యామ మల్లేశం శనివారం నాడు పార్టీ నాయకులతో కలిసి, బాలరాజు నివాసానికి వెళ్లి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అనంతరం యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండలంలోని కొండమడుగు గ్రామ మాజీ సర్పంచ్ కడెం రాజేష్ పితృమూర్తి కడెం యాదయ్య మరణించిన విషయం తెలుసుకున్న ఆయన హుటాహుటిన ఆయన నివాసానికి వెళ్లి, పార్థివ దేహం పై పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు. తదనంతరం రంగారెడ్డి జిల్లా యాచారం మండలంలోని నకర్త మేడిపల్లి గ్రామానికి చెందిన ప్రముఖ ఒగ్గు కథ కళాకారిణి జమ్మ మల్లారి మరణం పట్ల విచారం వ్యక్తం చేస్తూ, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని సానుభూతి తెలిపారు,...

# ఈ నెల 12 జరిగే సత్వత్రిక సమ్మెను విజయవంతం చేయండి

సింగరేణి కార్మిక సంఘాల ఐక్య వేదిక




**బెల్లంపల్లి ఫిబ్రవరి(అఖండ భూమి న్యూస్):** ఈ నెల 12న జరుగు దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని,నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే ఉపసంహరించుకోవాలని సింగరేణి కార్మిక సంఘాల ఐక్య వేదిక (జేఏసీ)ఆధ్వర్యంలో కైరిగుడా ఓపెన్ కాస్ట్ నందు గేట్ మీటింగ్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కార్మికులను ఉద్దేశించి నాయకులు మాట్లాడుతూ... కార్పొరేట్లకు అనుకూలంగా,కాంట్రాక్ట్ ఈకరణకు దారులు తెరుస్తూ కార్మికులకు ఉద్యోగ భద్రత వేతన భద్రత లేకుండా ఈ నాలుగు లేబర్ కోడ్ లను అమలు చేయడానికి కేంద్రంలోని నరేంద్ర మోడీ అమలు చేయుటకు పూనుకున్నారు.ప్రైవేటీకరణకు అడ్డంకిగా కార్మికులు పోరాడి సాధించుకున్న చట్టాలు మార్చడమే తమ ధ్యేయంగా పెట్టుకున్నారు.ఇప్పటికే దేశంలోని నవరత్నా మినీ రత్న మహారత్న కంపెనీలను ఆదాని అంబానీ జిందాల్ లాంటి కంపెనీలకు కట్టుబెట్టిన కేంద్ర ప్రభుత్వం.బొగ్గు పరిశ్రమను ప్రైవేటీకరించడంతోపాటు ముఖ్యంగా సింగరేణి సంస్థను కూడా నిర్వీర్యం చేయడానికి సింగరేణి ఎక్స్ప్లోరేషన్ చేసిన బొగ్గు నిల్వలను కార్పొరేట్ల కట్టబెట్టడానికి దాంట్లో భాగమే అన్నారు. ఈ విధానాలు,కాబట్టి ఈ నెల 12న జరుగు దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో గని కార్మిక వర్గం అంతా పెద్ద సంఖ్యలో పాల్గొనాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమం లో హెచ్ఎంఎస్ ఏరియా వైస్ ప్రెసిడెంట్ పి.రాజబాబు,శివారెడ్డి, భోగె రవీందర్,టిఎన్టియుసి రాష్ట్ర జనరల్ సెక్రెటరీ టీ.మని రామ్ సింగ్,జీ. దుర్గయ్య ఐఎఫ్టియు రాష్ట్ర నాయకులు ఎండి.చాంద్ పాషా,బండారి తిరుపతి, ఐఎఫ్టియు జిల్లా కన్వీనర్ అంబాల మహేందర్,సింగరేణి గని కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు,ఎన్నాం శంకర్ బెల్లంపల్లి ఏరియా బాధ్యులు నీరటి రాజన్న,టిఎస్యుఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఏఐఎఫ్టుయు రాష్ట్ర నాయకులు ఏం. పోషమల్లు తదితరులు పాల్గొన్నారు...

## మున్సిపల్ ఎన్నికలలో అన్ని తానై నడిపిస్తున్న అయిలయ్య





**ఆలేరు ఫిబ్రవరి 7.(అఖండభూమి న్యూస్):** ఫిబ్రవరి 11న జరగనున్న మున్సిపల్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయమే లక్ష్యంగా ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీర్ల ఐలయ్య అన్ని తానై కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయం కోసం కృషి చేస్తున్నారు. శనివారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపల్ కేంద్రంలో మూడవ రోజు మున్సిపల్ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో పాల్గొని పార్టీ శ్రేణులకు ఉత్తేజం నింపి, విజయమే లక్ష్యంగా ముందుకు నడిపించారు. పట్టణంలోని ప్రతి వార్డులో గడపగడపకు తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల చేతి గుర్తుపై ఓటు వేయాలని ప్రజలను ఆయన అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. రానున్న కాలంలో ఆలేరు పట్టణంలో చేపట్టబోయే అభివృద్ధి పనులపై అవగాహన కల్పించారు. అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ ముందుకు సాగుతోందని వివరించారు. మున్సిపల్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని గెలిపించి, ఆలేరు పట్టణంలో కాంగ్రెస్ జెండాను ఎగరవేయాలని ఆయన ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శిలు జనగాం ఉపేందర్ రెడ్డి, పల్లె శ్రీనివాస్ గౌడ్, ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య మహేందర్ రెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలు, మున్సిపల్ కౌన్సిలర్ అభ్యర్థులు, తదితరులు పాల్గొన్నారు...

## క్రీడాస్ఫూర్తితో మండలాన్ని కదిలించిన సీఎం కప్ కబడ్డీ పోటీలు

గండీడ్‌లో క్రీడాకారుల ఎంపిక.. విద్యార్థుల్లో ఉత్సాహం వెల్లివిరిసింది



**గండీడ్, ఫిబ్రవరి 07. (అఖండ భూమి న్యూస్ ):** మండల స్థాయి సీఎం కప్ కబడ్డీ పోటీలు శనివారం గండీడ్‌లో ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా మండలంలోని వివిధ పాఠశాలలకు చెందిన క్రీడాకారులను ఎంపిక చేసే ప్రక్రియను అధికారులు ఉత్సాహంగా నిర్వహించారు. విద్యార్థులు భారీ సంఖ్యలో పాల్గొని తమ క్రీడా నైపుణ్యాలను ప్రదర్శించారు. పోటీల ప్రాంగణం క్రీడాస్ఫూర్తితో కళకళలాడింది. విద్యతోపాటు క్రీడలకు ప్రాధాన్యం ఇవ్వడం వల్ల విద్యార్థులు శారీరకంగా, మానసికంగా దృఢంగా ఎదుగుతారని మండల ఎమ్మార్వో మల్లికార్జునరావు తెలిపారు. క్రీడలు విద్యార్థుల్లో క్రమశిక్షణ, సమన్వయం, జట్టు భావనను పెంపొందిస్తాయని చెప్పారు. ముఖ్యంగా కబడ్డీ వంటి జట్టు ఆటల ద్వారా కమ్యూనికేషన్ నైపుణ్యాలు అభివృద్ధి చెందడంతో పాటు నాయకత్వ లక్షణాలు పెరుగుతాయని పేర్కొన్నారు. ఎంఈఓ రుద్రారం జనార్ధన్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి చదువుతో పాటు ఆటల్లోనూ రాణించాలని సూచించారు. క్రీడలు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంచడమే కాకుండా పోటీ తత్వాన్ని పెంపొందిస్తాయని చెప్పారు. సీఎం కప్ పోటీలు గ్రామీణ ప్రాంతాల విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయడానికి మంచి వేదికగా నిలుస్తాయని తెలిపారు. మండల స్థాయిలో ప్రతిభ కనబర్చిన క్రీడాకారులను జిల్లా స్థాయి పోటీలకు పంపించనున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ర్యాగరి భగవంతు రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జితేందర్ రెడ్డి, ఎంపీఓ హరిచంద్ర రెడ్డి, ఉప సర్పంచ్ గుముడాల చెన్నయ్య, వార్డెన్ కృష్ణయ్య, హస్నాబాద్ చంద్రయ్య, పీడీ, ఉపాధ్యాయులు, క్రీడాకారులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు ఉత్సాహంగా తమ ప్రతిభను చాటుకున్నారు. మండలంలో క్రీడల అభివృద్ధికి ఈ పోటీలు దోహదపడతాయని స్థానికులు అభిప్రాయపడ్డారు. అధికారులు ఇలాంటి పోటీలను తరచుగా నిర్వహించి గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించాలని పలువురు కోరారు.

## పంతం నెగ్గించుకున్న ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి


-అంకాపూర్ లోనే ఇంటిగ్రేటెడ్ స్కూల్..

-ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతులమీదుగా శంకుస్థాపన..

-ఇంటిగ్రేటెడ్ స్కూలుకు 200 కోట్ల నిధులు మంజూరు..

-హర్షం వ్యక్తం చేస్తున్న ప్రజలు..






**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ ఫిబ్రవరి 07 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, శివారులోని అంకాపూర్ లో ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఏర్పాటు చేయాలని పట్టుబట్టి ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి పంతం నెగ్గించుకున్నారు. నిజామాబాద్ పర్యటనలో భాగంగా శుక్రవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతులమీదుగా ఎమ్మెల్యే పైడి ఇంటిగ్రేటెడ్ స్కూల్ ను శంకుస్థాపన చేయించారు. ఈ స్కూల్ ను అంకాపూర్ లో ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి ఒకవైపు ప్రయత్నించగా మరోవైపు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి వినయ్ కుమార్ రెడ్డి ఆర్మూర్ లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల వద్ద ఏర్పాటు చేయాలని ప్రయత్నాలు చేశారు. ఎవరికివారు రాష్ట్ర ప్రభుత్వం వద్ద మంత్రులు, అధికారుల వద్ద వాదనలు వినిపించారు. చివరికి ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి రెండు ప్రాంతాలను పరిశీలించి ప్రభుత్వానికి నివేదిక పంపారు. ఆ నివేదిక ప్రకారం ఆర్మూర్ శివారులోని అంకాపూర్ వద్ద చుట్టూ కొండల మధ్య ఇంటిగ్రేటెడ్ స్కూలు ఏర్పాటు చేయాలని కోరిన ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి పంతం నెగ్గించుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇంటిగ్రేటెడ్ స్కూలుకు రూ. 200 కోట్ల నిధులు మంజూరు చేసింది. నిధులు మంజూరు చేసిన స్థలం విషయంలో వివాదం ఏర్పడి ఏడాది నుంచి శంకుస్థాపనకు నోచుకోలేదు. చివరికి ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి పట్టుబట్టి తాను అనుకున్న విధంగా ఆర్మూర్ శివారులోని అంకాపూర్ వద్ద ఇంటిగ్రేటెడ్ స్కూల్ ను మంజూరు చేయించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతులు మీదుగా జిల్లా కేంద్రంలో శంకుస్థాపన చేయించి తన పంతాన్ని నెగ్గించుకున్నారు. ముఖ్యమంత్రి చేతుల మీదుగా ఇంటిగ్రేటెడ్ స్కూలు శంకుస్థాపన జరిగింది కాబట్టి ఇక పనులను త్వరితగతిన ప్రారంభించేలా చూడాలని విద్యావంతులు, నియోజకవర్గ ప్రజలు కోరుతున్నారు.

## చర్యలు తప్పకుండ తీసుకుంటాం ఎమ్మెల్యే గడ్డం వినోద్






**బెల్లంపల్లి ఫిబ్రవరి 07 (అఖండ భూమి న్యూస్):** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని ప్రభుత్వ సమీకృత బాలికల వసతి గృహంలో శుక్రవారం భోజనంలో పురుగులు రావడంతో భోజనం వికటించి సుమారుగా 13 మంది బాలికలు అస్పత్రి పాలయ్యారు.వారిని స్థానిక ఎమ్మెల్యే గడ్డం వినోద్ శనివారం పరామర్శించారు.బాలికలను జరిగిన విషయాన్ని అడిగి తెల్సుకున్నారు. బాలికలుమాట్లాడుతూ:సాయంత్రం సుమారు 7 గంటలకు భోజనం తిన్నా తర్వాత 30 నిమిషాల్లోనే వాంతులు చేసుకున్నామని,వార్డెన్ కు సీనియర్స్ ఎంతల చ్చేప్పిన వినకుండా కాలయాపన చేసారన్నారు.గంట తర్వాత స్థానిక ఆర్ఎంపి డాక్టర్ ని పిలిపించి ఇంజక్షన్ చేపించారన్నారు.అదికూడా ఒకే నీడిల్ అందరికీ ఉపయోగించారన్నారు. బాలికలకు వాంతులు తగ్గకపోవడంతో బాలికలు గేటు బయకు వెళ్లి అరుపులు చేశామన్నారు.అపుడు వార్డెన్ ప్రభుత్వ అస్పత్రి కి తీసుకెళ్లారన్నారు.ప్రభుత్వ అస్పత్రి సూపర్డెంట్ ను బాలికల ఆరోగ్య పరిస్థితి అడిగి తెల్సుకున్నారు. బాలికలకు సరైనవైద్యం అందించిన సూపరేండెంట్ ను అభినందించారు.అనంతరం ఎమ్మెల్యే వసతి గృహాన్ని సందర్శించి వంట రూమ్,శుక్రవారం వండిన వంటలు పరిశీలించారు. మిల్లీమేకర్ కర్రిలో పురుగులు రావడంతో పిల్లలకు వాంతులు అయినట్టు తెల్సుకున్నారు. వసతి గృహంలో ఉన్న లోపాలను సవరించాలని వార్డెన్ కు సూసించారు.లేని పక్షంలో చర్యలు తీస్కుంటామని హెచ్చరించారు. ఎమ్మెల్యే వెంట సబ్ కలెక్టర్ ఉన్నారు...

## త్యాగమూర్తి రమాబాయి ను మహిళలు ఆదర్శంగా తీసుకోవాలి



**"బంతే భరద్వాజ్"**

**వాంకిడి ఫిబ్రవరి 07 (అఖండ భూమి న్యూస్):** కొమురంభీం జిల్లా, వాంకిడి మండలం లోని జేత్వాన్ బుద్ధ విహార్ లోత్యాగమూర్తి రమాబాయి ను మహిళలు ఆదర్శంగా తీసుకోవాలని బౌద్ధ మతం గురు బంతే భరద్వాజ్ అన్నారు. శనివారం రోజూ మండల కేంద్రంలోని జేత్వాన్ బుద్ధ విహార్ లో నిర్వహించిన 128వ జయంతి సందర్భంగా నిర్వహించిన వేడుకల్లో పాల్గొని ఆయన మాట్లాడారు. రామ బాయి నలుగురు పిల్లలు చనిపోయిన అంబేద్కర్ చదువుకు ఆటంకం కలగకుండా జాగ్రత్త పడి సంసారాన్ని ముందుకు నడిపించిందని,దాంతో అంబేద్కర్ భారత రాజ్యాంగ నిర్మాత కగల్గారని పేర్కొన్నారు.అంతకు ముందు రామ బాయి చిత్రపటానికి భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షులు అశోక్ మహుల్కర్, అంబేద్కర్ సంఘం నాయకులు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.అనంతరం బుద్ధ వందన ఆలపించారు. ఈ కార్యక్రమంలో సమతా సైనిక్ దళ్ జిల్లా అధ్యక్షులు దుర్గం సందీప్,రమాబాయి మహిళా మండలి అధ్యక్షురాలు గంగుబాయి, భారతీయ బౌద్ధ మహాసభ మండల అధ్యక్షులు దుర్గం దుర్గాజి, ప్రధాన కార్యదర్శి విజయ్ ఉప్రే, ఉపాధ్యక్షులు దుర్గం సునీల్ కుమార్, పూలే, సాహు అంబేద్కర్ బుద్ధ భూమి చైర్మెన్ సరోజ, నాయకులు రోషన్, రాజేశ్వర్ అరుణ్ రమేష్ మనోజ్ తోటపాటు మహిళలు,యువకులు పాల్గొన్నారు.

## ఓటుహక్కును ప్రశాంతవాతావర్నంలో వినియోగించుకోండి డిసిపీ భాస్కర్





**బెల్లంపల్లి ఫిబ్రవరి 07(అఖండ భూమి న్యూస్ ):**ఈ నెల 11న జరగబోయే మున్సిపల్ ఎన్నికల సందర్బంగా శనివారం బెల్లంపల్లి పట్టణజం బజార్ ఏరియాలోని బ్రాంచ్ స్కూల్ ను సందర్శించిన మంచిర్యాల డిసిపీ భాస్కర్ సందర్శించారు. అనంతరం వారు మీడియతో మాట్లాడుతూ... మంచిర్యాల జిల్లాలో ఒక మేయర్, ఒక కార్పొరేషన్, నాలుగు మున్సిపాలిటీ లకు సంబంధించి జరగబోవు ఎన్నికల కోసం బందోబస్తూ నిర్వహించడం జరిగిందన్నారు.శనివారం బెల్లంపల్లి కి సంబందించిన స్ట్రోంగ్ రూమ్ ని పార్శిలించి అధికారులకు తగు సూచనలు చేశామన్నారు.జిల్లాలో ఉన్న పోలింగ్ స్టేషన్ లను పూర్తి స్థాయిగా పార్శిలించి అక్కడున్న పరిస్థితులనుబట్టి బందోబస్తూ ఏర్పాటు చేస్తున్నామన్నారు.అనంతరం ఓటర్లను ఉద్దేశించి మాట్లాడారు..ప్రజలు స్వేచ్ఛాయుత వాతావర్నంలో రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును వినియోగించుకోవాలని డిసిపీ కోరారు. డిసిపీ వెంట బెల్లంపల్లి ఏసీపీరవికుమార్,వన్ టౌన్ ఎస్హెచ్ఓ శ్రీనివాస రావు,టూ టౌన్ ఎస్ఐ కిరణ్, మున్సిపల్ కమిషనర్ సంపత్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## ఉచిత హెల్త్ అండ్ డెంటల్ క్యాంపు లో పాల్గొన్న పుప్పాల భాస్కర్




**కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 07 (అఖండ భూమి న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం షాపూర్ నగర్ డివిజన్ పరిధిలోని సంజయ్ గాంధీనగర్‌లో సాయిలత మోడల్ స్కూల్‌లో పాఠశాల కరస్పాండెంట్ దయాకర్ ఆధ్వర్యంలో మల్లారెడ్డి మెడికల్ ఇన్స్టిట్యూషన్స్ సౌజన్యంతో ఉచిత హెల్త్ అండ్ డెంటల్ క్యాంప్‌ను విజయవంతంగా నిర్వహించారు. ఈ ఆరోగ్య శిబిరానికి అతిథిగా స్థానిక బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, సీనియర్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు బస్తీ కమిటీ అధ్యక్షులు ఆర్టీసీ లక్ష్మీనారాయణతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా భాస్కర్ మాట్లాడుతూ.... ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు ప్రజలకు ఎంతో ఉపయోగకరమని ముఖ్యంగా పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఆరోగ్య సేవలు అందించడంలో ఇవి కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగించాలని నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో రాజ్ కుమార్ , రవి కుమార్ , ప్రసాద్ నాయుడు , డేవిడ్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## దళితుల కు రక్షణ కల్పిస్తాం

హత్యకు గురైన టీ. ఎం. రమేష్ కుటుంబాన్ని పరామర్శించిన ఎస్సీ కమిషన్ చైర్మన్ కె. ఎస్. జోహార్




**తుగ్గలి ఫిబ్రవరి 07 (అఖండ భూమి న్యూస్):** రాష్ట్రంలోనే దళితుల కు రక్షణ కల్పిస్తామని రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ కే.ఎస్. జవహర్ అన్నారు. బొందిమడుగుల గ్రామానికి చెందిన ఎమ్మార్పీఎస్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ టీఎం రమేష్ పై జనవరి 30వ తేదీ దాడి జరగడంతో, జనవరి 31వ తేదీ చనిపోవడం జరిగింది. దీంతో హత్యకు గురైన టీ. ఎం. రమేష్ కుటుంబాన్ని శనివారం ఎస్సీ కమిషన్ చైర్మన్ కె. ఎస్. జవహర్ పరామర్శించి, ఓదార్చారు. ఈ సందర్భంగా రాష్ట్రం లోనే వివిధ ప్రాంతాల నుండి వచ్చిన పలువురు దళిత సంఘాల నాయకులు రాష్ట్రములో దళితులపై జరుగుతున్న సంఘటన గురించి వివరించారు. అలాగే దళితులపై రోజురోజుకు దాడులు, హత్యలు, మానభంగాలు చేయడం జరుగుతుందని ఆవేదన చెందారు. హత్యకు గురైన టీఎం రమేష్ కుటుంబానికి ప్రభుత్వం తక్షణమే ప్రభుత్వం నుండి రావలసిన నష్టపరిహారం తోపాటు కుటుంబంలో ఇద్దరికీ ఉద్యోగాలు ఇవ్వాలని, అలాగే ఈ హత్య కేసు ప్రత్యేక కోర్టు ఏర్పాటు చేసి విచారణ చేసి తక్షణమే హత్య చేసిన నిందితులకు శిక్ష పడే విధంగా చూడాలని ఎస్సీ కమిషన్ చైర్మన్ కేఎస్ జవహర్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఎస్సీ కమిషన్ చైర్మన్ కె ఎస్ జవహర్ మాట్లాడుతూ టీం రమేష్ ను హత్య చేసిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుని శిక్షించడం జరుగుతుందన్నారు అలాగే ప్రభుత్వం నుండి రావలసిన నష్టపరిహారం తో పాటు ఉద్యోగం కూడా వచ్చే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. భవిష్యత్తులో ఎక్కడ దళితులపై దాడులు జరగకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో డాక్టర్ భరత నాయక్, తహసిల్దార్ ఎస్. రవి, డి.ఎస్.పి వెంకటరామయ్య, సిఐ పులి శేఖర్ ,ఎస్ఐ లు మల్లికార్జున, నరేష్, ఆర్. ఐ. వెంకటరాముడు, వీఆర్వో రహిమాన్ ,వివిధ గ్రామాల నుండి వచ్చిన దళితులు, దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## వినూత్న తరహాలో ప్రచారం చేస్తూ, కోటీశ్వరులకు ముచ్చమటలు పట్టిస్తున్న అనిత







**ఆలేరు ఫిబ్రవరి 7. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపాలిటీ పరిధిలోని ఎనిమిదో వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న పాము అనిత తనదైన శైలిలో ప్రచారం నిర్వహిస్తూ, తనపై పోటీ చేస్తున్న (కోటీశ్వరులకు) ముచ్చేమటలు పట్టిస్తున్నారు. అనిత సాధారణ చేనేత, బీడీ కార్మిక కుటుంబం నుండి వచ్చి, గతంలో గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యురాలుగా పనిచేసి, తనదైన శైలిలో ప్రజలకు సేవలు అందించారు. పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలుగా పనిచేస్తూ, పట్టణంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం కృషిచేసి, ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీర్ల ఐలయ్యకు సోదరిరాలుగా నియోజకవర్గ వ్యాప్తంగా గుర్తింపు పొందింది. గత శాసనసభ, పార్లమెంటు ఎన్నికలలో తన వార్డు పరిధిలో కాంగ్రెస్ పార్టీకి భారీ మెజార్టీ తీసుకురావడంలో ఆమె చేసిన కృషిని గుర్తించిన ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య నిరుపేద కుటుంబానికి చెందిన అనితను కౌన్సిలర్ గా పోటీ చేసేందుకు అవకాశం కల్పించారు. అనిత పై పోటీ చేస్తున్న కోటీశ్వరులు పైన ప్రముఖ బీడీ వ్యాపారవేత్త బొట్ల నరసయ్య మనవడు బోట్ల సంపత్ బిజెపి నుండి పోటీ చేస్తుండగా, బిఆర్ఎస్ పార్టీ తరపున పాశికంటి శ్రీనివాస్ బరిలోకి దిగారు. సంపత్, శ్రీనివాసలతో పోల్చితే ఆర్థికంగా అనిత వెనకబడినప్పటికీ, ప్రజల మద్దతుతో పోటీ చేస్తూ, ప్రత్యర్థులు అయిన కోటీశ్వరులకు ముచ్చెమటలు పట్టిస్తున్నారని రాజకీయ పరిశీలకులు అంటున్నారు. శనివారం నాడు నిర్వహించిన ప్రచారంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి పాల్గొని నిరుపేద కుటుంబానికి చెందిన అనితను గెలిపించుకొని వార్డు అభివృద్ధి కోసం ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య సహకారంతో అభివృద్ధి చేసుకునేందుకు ప్రజలు సహకరించాలని కోరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ప్రజా ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుకు ప్రజలు ఓట్ల ద్వారా ఆశీర్వదించి, ప్రజా ప్రభుత్వాన్ని ముందుకు నడిపించాలని కోరారు. మున్సిపల్ ఎన్నికలలో బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు చీకటి ఒప్పందంతో కాంగ్రెస్ అభ్యర్థులను ఓడించేందుకు కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. ఎవరు ఎన్ని పుట్టలు చేసిన ప్రజలు ప్రజా ప్రభుత్వం వైపు నిలుస్తారని జోష్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో అభ్యర్థి పాము అనిత, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మలు దహనం





**మోటకొండూర్ ఫిబ్రవరి 7. (అఖండభూమి న్యూస్):** ప్రజా, రైతు, కార్మిక వ్యతిరేక విధానాలను కేంద్రంలోని బిజెపి సంకీర్ణ ప్రభుత్వానికి సారథ్యం వహిస్తున్న నరేంద్ర మోడీ ప్రభుత్వం అమలు చేయడాన్ని నిరసిస్తూ, శనివారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలంలోని ఇక్కుర్తి గ్రామంలో రైతులు కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఐ ఎఫ్ టి యు రాష్ట్ర ఉపాధ్యక్షులు రాచకొండ జనార్ధన్, ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షులు కళ్లెపు అడివయ్యలు మాట్లాడుతూ సబ్బండ వర్గాలకు తీరని అన్యాయం చేసేందుకు మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన ప్రజా వ్యతిరేక చట్టాలను, బిల్లులను తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. బిజెపి ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని, దేశ ప్రయోజనాలను, అభివృద్ధిని ఏమాత్రం పరిగణలోకి తీసుకోకుండా పిడికెడు మంది గల బడా కార్పొరేట్ సంస్థలకు, అమెరికన్ సామ్రాజ్యవాద శక్తుల ప్రయోజనం కోసం తమ పాలనను కొనసాగిస్తుందని ఆరోపించారు. ఆ కోణంలో భాగమే అమెరికాతో స్వేచ్ఛ వాణిజ్యం ఒప్పందం చేసుకొని, ఎగుమతి దిగుమతుల విషయంలో దేశ రైతాంగానికి, ప్రజలకు నష్టం వచ్చే విధంగా అమెరికా సామ్రాజ్యవాదం ముందు నరేంద్ర మోడీ ప్రభుత్వం మోకరిల్లిందని చెప్పారు. కార్మికులు పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దుచేసి, నాలుగు లేబర్ కోడ్ల పేరుతో కార్మిక వర్గ హక్కులను హరించేందుకు ముందుకు తీసుకువచ్చారని మండిపడ్డారు. రైతాంగానికి వ్యతిరేకమైన విత్తన, విద్యుత్ సవర్ణ బిల్లులను తీసుకువచ్చి, రైతుల మెడలకు ఉరితాడు వేలాడదీస్తున్నారని ఆరోపించారు. చంద్రబాబు నాయుడు, నితీష్ కుమార్ కుల మద్దతుతో పార్లమెంటులో బలం ఉన్నదని నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక బిల్లులను తీసుకువచ్చి, దేశ ప్రయోజనాలకు భంగం కలిగిస్తున్నారని అన్నారు. ప్రజా, రైతు, కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఫిబ్రవరి 12న దేశవ్యాప్తంగా కార్మిక సంఘాలు ఇచ్చిన ఒక్కరోజు దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె పిలుపు విజయవంతం కోసం అన్ని వర్గాల ప్రజలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు జాతీయ రైతు సంఘాల వేదిక ఎస్ కే యం మద్దతు ఇచ్చిందని చెప్పారు. అన్ని వర్గాల ప్రజలు ఈ సమ్మెలో పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ జిల్లా ఉపాధ్యక్షులు చీరబోయిన రాజయ్య, వంగాల నరసింహారెడ్డి, చీరబోయిన బాలయ్య, వంగాల మధుసూదన్ రెడ్డి, శిఖలం వెంకటేష్, ఉరడి రామచంద్రు, బడికె ఉపేందర్, బాల ఉత్పత్తి దారుల సహకార సంఘం చైర్మన్ గడిగే రాములు, ఓరుగంటి మైసయ్య, ఎండి ఖలీల్, రాజబోయిన స్వామి, గండికోట వెంకటేష్, ఓర్సు నరసింహులు, బండి చంద్రయ్య, శివరాత్రి నరసింహులు, ఓర్సు యాదగిరి, తదితరులు పాల్గొన్నారు....

## అహంకారం వీడితేనే అభివృద్ధి సాధ్యం





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; ఫిబ్రవరి 07 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డిలో కాంగ్రెస్ ఎన్నికల ప్రచార భేరి షబ్బీర్ అలీ, అజారుద్దీన్ బిజెపి బిఆర్ఎస్ పార్టీల పై ధ్వజం ఎత్తారు. ఈ ప్రచారంలో మహిళా కమిషన్ చైర్ పర్సన్ లు పాల్గొని మాట్లాడారు. పట్టణంలోని 19, 20, 21, 22, 23, 24, 25 వార్డులలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయానికి మద్దతుగా రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ , మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి మహమ్మద్ అజహారుద్దీన్ ఉధృత ప్రచారం నిర్వహించారు.ఇంటింటికీ తిరుగుతూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్న నాయకులు, హస్తం గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.షబ్బీర్ అలీ ఈ సందర్భంగా మాట్లాడుతూ . అహంకారం వీడితేనే అభివృద్ధి సాధ్యం.స్థానిక ఎమ్మెల్యేపై నిప్పులు చెరిగారు.ఎమ్మెల్యే గెలిచినప్పటి నుండి ఈ ప్రాంతానికి చేసిందేమీ లేదు అని అన్నారు. గతంలో ఏమీ చేయని వ్యక్తి, రేపు చేస్తాడనే నమ్మకం మాకు లేదు, ప్రజలకు అసలే లేదు. అధికార గర్వం ఇద్దరు ముఖ్యమంత్రులను ఓడించానని చెప్పుకోవడం తప్ప, కామారెడ్డి కోసం ఆయన సాధించిన ఘనత ఒక్కటీ లేదు అన్నారు. అధికార అహం నెత్తికెక్కితే చిన్న, పెద్ద అనే వ్యత్యాసం ఉండదు. కేసీఆర్ అంతటి వాడే తన అహంకారంతో నేడు కనుమరుగయ్యే పరిస్థితి వచ్చిందని గుర్తుంచుకోవాలి అన్నారు. ప్రజా సేవకులే గెలవాలి ఎన్నికల్లో గెలిచే అభ్యర్థులు మృదు స్వభావులై ఉండాలన్నారు. వార్డులోని ప్రతి సమస్యను తమ ఇంటి సమస్యగా భావించి పరిష్కరించే వారికే ప్రజలు పట్టం కట్టాలనీ పిలుపునిచ్చారు. అభివృద్ధికి ఓటు వేయండి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉంది. ఇతర పార్టీల అభ్యర్థులు గెలిస్తే సమన్వయ లోపంతో అభివృద్ధి కుంటుపడుతుందనీ ఉన్నారు. ప్రతి ఒక్కరూ ఆలోచించి, అభివృద్ధిని కోరుతూ కాంగ్రెస్‌కు ఓటు వేయాలన్నారు. రేవంత్ రెడ్డి పాలనలో తెలంగాణ స్వర్ణయుగంగా మారిందన్నారు. మంత్రి మహమ్మద్ అజహారుద్దీన్ గారు మాట్లాడుతూ. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను వివరించారు.తెలంగాణలో ఇందిరమ్మ రాజ్యం నడుస్తోంది. రేవంత్ రెడ్డి ఇచ్చిన ఆరు గ్యారంటీలను యుద్ధ ప్రాతిపదికన అమలు చేస్తున్నారు.మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ. 500లకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ వంటి పథకాలు సామాన్యుల జీవితాల్లో వెలుగులు నింపుతున్నాయి.రైతు భరోసా రైతులకు ఎకరాకు రూ. 6,000 చొప్పున పెట్టుబడి సాయం అందిస్తూ వ్యవసాయాన్ని పండుగ చేస్తున్నారు.ఉద్యోగ నియామకాలు: గత రెండేళ్లలో దాదాపు 51,000 ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేసి నిరుద్యోగుల ఆశాజ్యోతిగా నిలిచారు. మైనారిటీ సంక్షేమం కోసం మైనారిటీల విద్య, ఆర్థికాభివృద్ధి కోసం ప్రత్యేక నిధులు కేటాయించి, వారిని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారు. అభివృద్ధి కొనసాగాలంటే స్థానిక సంస్థల్లో కూడా కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలిఅని అజారుద్దీన్ ప్రజలకు పిలుపునిచ్చారు.నేరేళ్ల శారద గారు మాట్లాడుతూనాడు ఇందిరమ్మ పాలనలో మహిళలకు అండగా ఉన్న కాంగ్రెస్ పార్టీ,నేడు తెలంగాణలో మళ్ళీ అభయహస్తంగ్యారంటీల ద్వారా మహిళా సాధికారతకు బాటలు వేస్తోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో మన ప్రభుత్వం కేవలం మాటలకే పరిమితం కాకుండా, చేతల్లో మహిళల ఆర్థిక, సామాజిక భద్రతను చాటుతోంది. అన్నారు ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ అభ్యర్థులు, స్థానిక నాయకులు మరియు భారీ సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## మత్స్య సంపదతో అదనపు ఆదాయం సాధ్యం

### జలాశయాల అభివృద్ధికి సహకారం -- ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి







**రంపచోడవరం, ఫిబ్రవరి 07 (అఖండ భూమి న్యూస్):** పోలవరం జిల్లా రంపచోడవరం నియోజకవర్గంలోని శనివారం నాడు చేపల పెంపకం ద్వారా అదనపు ఆదాయాన్ని పొందవచ్చని రంపచోడవరం ఎమ్మెల్యే, రాష్ట్ర షెడ్యూల్డ్ ట్రైబ్స్ సంక్షేమ కమిటీ చైర్‌పర్సన్ మిరియాల శిరీషాదేవి అన్నారు. రాజవొమ్మంగి మండలం అప్పలరాజుపేట వట్టిగెడ్డ జలాశయంలో ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన పథకం కింద మత్స్యశాఖ ఆధ్వర్యంలో చేప పిల్లల విడుదల కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మండల పార్టీ అధ్యక్షుడు, ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ (ఏపీఐఐసీ) డైరెక్టర్ గొల్లపూడి పెద్దిరాజు సహకారంతో చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, జలాశయాల ద్వారా సాగునీటితో పాటు మత్స్య సంపదను పెంపొందిస్తే రైతులు, మత్స్యకారులు స్థిరమైన అదనపు ఆదాయాన్ని పొందగలరని తెలిపారు. మత్స్యశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చేప పిల్లలను జలాశయాల్లో విడుదల చేస్తూ, మత్స్యకార సహకార సంఘాల సభ్యులకు శాఖ సిబ్బంది నిరంతరం శిక్షణ, సూచనలు, సలహాలు అందించాలని ఆమె సూచించారు. సంఘాలు సక్రమంగా నిర్వహితమైతే ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు పూర్తిస్థాయిలో అందుతాయని పేర్కొన్నారు. ప్రభుత్వం అందిస్తున్న రాయితీలు, సౌకర్యాలు సభ్యులకు చేరుతున్నాయా లేదా అనే విషయాలను సంఘ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆమె చేతుల మీదుగా వట్టిగెడ్డ జలాశయంలో 5,160 చేప పిల్లలు, గింజర్తి జలాశయంలో 2,850 చేప పిల్లలను విడుదల చేశారు. వీటిలో బొచ్చు (రోహు), రాగండి, ఎర్రమైల జాతులకు చెందిన చేప పిల్లలు ఉన్నాయి. అలాగే భూపతిపాలెం జలాశయంలో 25,763, దొరిసినపల్లి గ్రామంలోని దెయ్యాలగుమ్మి జలాశయంలో 2,580, అడ్డతీగల మండలం మద్దిగెడ్డ జలాశయంలో 23,944 చేప పిల్లలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయా ప్రాంతాల మత్స్యకార సంఘాల సభ్యులు మాట్లాడుతూ, జలాశయాల అభివృద్ధికి అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడంతో పాటు, చేపల వేటకు వెళ్లే సమయంలో లైఫ్ జాకెట్లు వంటి భద్రతా సామగ్రి అందించాలని కోరారు. స్పందించిన ఎమ్మెల్యే, సమస్యల పరిష్కారానికి ఉన్నతాధికారులతో చర్చించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నేతలు, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు ముప్పన సావిత్రి, మండల పార్టీ నాయకులు జెట్టి మధు, జనసేన మండల పార్టీ అధ్యక్షుడు బొదిరెడ్డి త్రిమూర్తులు, ముప్పన మోహన్, చీడిపల్లి అప్పారావు, మిరియాల నానిబాబు, గ్రామ సేవా సంఘం చైర్మన్ నూకరాజు, జిల్లా మత్స్యశాఖ అధికారి దిల్‌షాద్, మత్స్య అభివృద్ధి అధికారి సునీల్, మత్స్య విస్తరణ అధికారి సత్యవతి, గ్రామ మత్స్యశాఖ సహాయకులు శివసాయి, సత్యనారాయణ, రామకృష్ణ, ముణికుమారి, మత్స్యకార సంఘాల అధ్యక్షులు మిరియాల శ్రీనుబాబు, చీడిపల్లి అప్పారావు, స్థానిక సర్పంచ్ అగూరి శుభలక్ష్మి, వార్డు సభ్యులు మిరియాల కృష్ణవేణి, కుంజం సత్తిబాబు, కుంజం సత్యతో పాటు అధిక సంఖ్యలో కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# అద్భుతమైన నిర్మాణాలు.. శిల్పకళ, చిత్రకళ, జలకళకు ప్రతీక కొండవీడు

కొండవీడు ఉత్సవాల తొలిరోజు వేడుకలను లాంఛనంగా ప్రారంభించిన కేంద్రమంత్రి పెమ్మసాని, మంత్రి ఆనం, ఎంపీలావు, ఎమ్మెల్యే ప్రత్తిపాటి

ఉత్సవాల తొలిరోజు సాయంత్రం ప్రత్యేక అతిథులుగా విచ్చేసిన చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు, నరసరావు పేట శాసనసభ్యులు చదలవాడ అరవిందబాబు, కన్నా లక్ష్మీనారాయణ, జీడీసీసీ ఛైర్మన్ మక్కెన మల్లిఖార్జున రావు

కోటపై ఏర్పాటు చేసిన వినోద, సాహస, సాంస్కృతిక కార్యక్రమాలు వీక్షించి, అధికారులను పేరుపేరునా అభినందించిన ప్రజాప్రతినిధులు

కేంద్రమంత్రి, దేవాదాయమంత్రి, ఎంపీ, ఎమ్మెల్యేలకు ఘనస్వాగతం పలికి, ఉత్సవాల విశిష్టతను స్వయంగా తెలియచేసిన జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా, ఇతర అధికారులు

తెలివైన ప్రణాళికలు, దూరదృష్టి నిర్మాణాలకు ప్రతీకలు కొండవీడు నిర్మాణాలు : కేంద్రమంత్రి పెమ్మసాని

కొండవీడు వైభవాన్ని, చరిత్రను భావితరాలకు తెలియచేయాలి : ఎంపీ లావు

అద్భుత జల నిర్మాణాల సౌధం కొండవీడు : మంత్రి ఆనం

ముఖ్యమంత్రి ఆశయసాధనలో భాగంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో కొండవీడుకు పూర్వవైభవం తీసుకొస్తాం : ప్రత్తిపాటి

కొండవీడు అభివృద్ధికి రూ.100 కోట్లు అయినా ఇవ్వడానికి సిద్ధమన్న పారిశ్రామికవేత్త నడికట్టు రామిరెడ్డి ఉదారతను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నా:

ప్రత్తిపాటి చిలకలూరిపేట ఫిబ్రవరి 07 (అఖండ భూమి న్యూస్):రెడ్డిరాజుల ఏలుబడిలో ఆనాడే తెలుగు సాహిత్యం, చిత్రకళ, శిల్పకళ, యుద్ధ నైపుణ్యాలకు, శత్రు రక్షణకు ప్రధాన స్థావరంగా కొండవీడు కోట నిలిచిందని, ఇక్కడ చేసేది సామాన్య ట్రెక్కింగ్ కాదని, మన చరిత్రతో సంభాషిస్తూ, మన పూర్వీకులతో కలిసి అడుగులు వేయడం అని కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ పేర్కొన్నారు. కొండవీడు ఉత్సవాల్లో భాగంగా తొలిరోజు ఉత్సవాలకు ప్రత్యేక అతిథిగా విచ్చేసిన ఆయన అతిథులు దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు, స్థానిక శాసనసభ్యులు, మాజీమంత్రి ప్రత్తిపాటితో కలిసి కొండవీడు ఉత్సవాలను లాంఛనంగా ప్రారంభించారు. తొలుత ఉత్సవాలకు విచ్చేసిన కేంద్ర, రాష్ట్ర మంత్రులు, ఎంపీ లావు, ఎమ్మెల్యే ప్రత్తిపాటికి అధికారులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఉత్సవాల ప్రాంగణంలో ఏర్పాటుచేసిన వేదికపై నుంచి వారు ప్రసంగించారు.

**దూరదృష్టి నిర్మాణాలకు ప్రతీకలు కొండవీడు నిర్మాణాలు : కేంద్రమంత్రి పెమ్మసాని**








కొండవీడు వైభవానికి ఎంతో విశిష్టత ఉందని, తెలివైన ప్రణాళికతతో దూరదృష్టితో ఇక్కడి నిర్మాణాలున్నాయని పెమ్మసాని ప్రశంసించారు. శత్రు రక్షణతో పాటు, జలసంరక్షణ చర్యలకు కొండవీడు కేంద్రంగా నిలవడం నిజంగా గర్వించాల్సిన అంశమన్నారు. కొండపైన ఎప్పుడూ నీరు ఉండేలా మూడు చెరువుల నిర్మించడం సామాన్య విషయం కాదన్నారు. సాంస్కృతిక వైభవంతో పాటు, ప్రకృతితో మమేకమయ్యేలా కోట నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. ఇటువంటి ఘన చరిత్రను భావి తరాలకు తెలియచేయాలన్న ముఖ్యమంత్రి చంద్రబాబు, స్థానిక ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావుల కృషి అభినందనీయమని పెమ్మసాని అభిప్రాయపడ్డారు. గతంలో 2014-19లో కొండవీడు ఘాట్ రోడ్డు నిర్మించారని, దానివల్లే పర్యాటకుల తాకిడి పెరిగిందన్నారు. కులాల కంపుతో మగ్గిపోతున్న సమాజ రక్షణే ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యమని, ఆయన అన్ని మతాలు, కులాల ఆచారాలు, సాంప్రదాలు, సంస్కృతిని అమితంగా గౌరవిస్తారని పెమ్మసాని తెలిపారు. మన సంస్కృతిని గౌరవించాలన్న ప్రత్తిపాటి సూచన మేరకే ఉత్సవాలకు రావడం జరిగిందన్నారు. కోట నిర్మాణంలోని రాళ్లు మాట్లాడినంతకాలం కొండవీడు చరిత్ర శాశ్వతంగా నిలుస్తుందని, ఈ ప్రాంతం పర్యాటకంగా అభివృద్ధి చెందాల్సిన ఆవశ్యకత ఎంతో ఉందన్నారు. గోల్కొండ హోటల్స్ అధినేత నడికట్టు రామిరెడ్డి కొండవీడు అభివృద్ధికి ముందుకు వచ్చినందుకు ఈ ప్రాంత ప్రజల తరుపున వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియచేస్తున్నట్టు పెమ్మసాని పేర్కొన్నారు.

**అద్భుత జల నిర్మాణాల సౌధం కొండవీడు : మంత్రి ఆనం**

రాష్ట్రంలో ఇప్పుడు జరిగే జలాశయాల అభివృద్ధి మనం చూస్తున్నామని, కానీ మన పూర్వీకులు, కొండపైన ఏడాది పొడవునా జలకళ ఉండేలా చెరువులు నిర్మించడం ఆషామాషీ విషయం కాదని దేవాదాయ శాఖమంత్రి ఆనం రామనారాయణ రెడ్డి పేర్కొన్నారు. ఇంజనీరింగ్ నిపుణులు, సర్ అర్థర్ కాటన్ వంటి మేధావులు లేని రోజుల్లో ఇంతటి అద్భుత జల నిర్మాణాలు చేయడం నిజంగా గర్వించాల్సిన అంశమన్నారు. ఇంతటి గొప్ప నిర్మాణ శైలి, విశిష్టతల కలయికైన కొండవీడు వైభవం కచ్చితంగా భావితరాలకు తెలియచేయాల్సిన బాధ్యత మనందరిపైనా ఉందని ఆనం స్పష్టం చేశారు. ఉత్సవాల నిర్వహణలో భాగంగా ఏర్పాటుచేసిన కార్యక్రమాలు అద్భుతంగా ఉన్నాయని, ఇంతటి గొప్ప ఆలోచనను కార్యరూపం దాల్చేలా కృషిచేసిన స్థానిక ఎమ్మెల్యే ప్రత్తిపాటి, ఎంపీ లావు, కలెక్టర్ కృతికా శుక్లా, ఇతర అధికారులకు ప్రత్యేక అభినందనలు తెలియచేస్తున్నట్టు ఆనం తెలిపారు.

**కొండవీడు వైభవాన్ని, చరిత్రను భావితరాలకు తెలియచేయాలి : ఎంపీ లావు**

ఇటీవలే ఎమ్మెల్యే ప్రత్తిపాటి ఆధ్వర్యంలో భారీఎత్తున లక్షలాది సమక్షంలో ఎడ్లపందేలు నిర్వహించారని, అవి ప్రజలకు వినోదాన్ని అందిస్తే..నేడు నిర్వహిస్తున్న కొండవీడు ఉత్సవాలు మన చారిత్రక వైభవాన్ని నేటియువతకు తెలియచేసే గొప్ప కార్యక్రమమని ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు తెలిపారు.

**కొండవీడు కోటపై జంతుప్రదర్శన శాల ఏర్పాటు చేయాలని నిర్ణయించాం**

కొండవీడు చరిత్ర, మాచర్ల పల్నాటి యుద్ధచరిత్ర, నాగార్జున కొండపైనున్న నిర్మాణాలు మన జిల్లా పూర్వ చరిత్రను, చారిత్రక వైభవాన్ని జిల్లా విద్యార్థులు, యువత తప్పనిసరిగా తెలుసుకోవాలని ఎంపీ లావు సూచించారు. ఉత్సవాల్లోని సాంస్కృతిక, వినోద కార్యక్రమాలు అనుభూతి చెందడంతో పాటు.. కొండవీడు వైభవం గొప్పతనాన్ని అందరూ తెలుసుకోవాలన్నారు. విద్యాసంస్థల అధ్యాపకులు కొండవీడు వైభవాన్ని విద్యార్థులకు అర్థమయ్యేలా వివరించాలన్నారు. కొండవీడు ఘాట్ రోడ్డు అంతటి రోడ్డు ఈ ఆరేడు సంవత్సరాల్లో రాష్ట్రంలో ఎక్కడా వేసిన దాఖలాలు లేవన్నారు. అటవీప్రాంతంలో ఉన్న కొండవీడు కోటపై ఒక జంతు ప్రదర్శన శాల ఏర్పాటు చేయాలని నిర్ణయించాం. దానిపై కేంద్రప్రభుత్వంతో సంప్రదింపులు జరుపుతాం.ఎకో టూరిజం కేంద్రంగా కొండవీడును అభివృద్ధి చేయాలని ఎమ్మెల్యే ప్రత్తిపాటి ఎప్పటినుంచో అనుకుంటున్నారని ఎంపీ లావు తెలిపారు.

**కొండవీడుకు పూర్వవైభవం తీసుకొస్తాం : ప్రత్తిపాటి**

కొండవీడు కోట రెడ్డిరాజులు, శ్రీకృష్ణదేవరాయలు, కాకతీయులు, ముస్లిం చక్రవర్తుల పాలనా వైభవానికి ప్రతీకగా నిలిచిన గొప్ప చారిత్ర కేంద్రమని, ఇంతటి ఘనచరిత్ర కలిగిన ప్రాంతం గనుకే అన్ని విధాల అభివృద్ధి చేయాలని గతంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఆలోచన చేశారని శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలియచేశారు. 2014-19 మధ్య చంద్రబాబు రూ.40 కోట్లతో కొండపైకి అద్భుతమైన ఘాట్ రోడ్డు వేయించారని, తర్వాత కొండపైన అభివృద్ధికి రూ.20 కోట్లు కేటాయించారని ప్రత్తిపాటి తెలిపారు. తర్వాత ప్రభుత్వం మారడంతో కోట అభివృద్ధి పడకేసిందన్నారు. ఎంపీ లావు సహకారంతో, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల చేయూతతో కొండవీడుకు పూర్వవైభవం తీసుకొచ్చేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని ప్రత్తిపాటి ఈ సందర్భంగా తెలియచేశారు. పారిశ్రామికవేత్త నడికట్టు రామిరెడ్డి కొండవీడు అభివృద్ధికి రూ.100 కోట్లైనా ఇవ్వడానికి సిద్ధమని చెప్పడం నిజంగా చాలా గొప్ప విషయమని, ఆయన ఉదారతను ఎంత పొగిడినా తక్కువే అవుతుందని ప్రత్తిపాటి అభిప్రాయపడ్డారు.

**కొండవీడు కోటపై ఉన్న ప్రతి నిర్మాణం చరిత్రకు ఆనవాలే**

కోటపై ఉన్న విగ్రహాలు, శాసనాలు, రాతి కట్టడాలు, ప్రత నిర్మాణం గత చరిత్రకు ఆనవాళ్లని, ఇలాంటి ప్రదేశాన్ని అమరావతి రాజధాని సమీపంలోనే గొప్ప పర్యాటక, చారిత్రక ప్రదేశంగా తీర్చిదిద్దాలన్నది చంద్రబాబు ప్రధాన ఆశయమని ప్రత్తిపాటి పేర్కొన్నారు. భవిష్యత్ లో కొండవీడును డెస్టినేషన్ మ్యారేజ్ కేంద్రంగా మార్చేందుకు కృషి చేస్తామని ప్రత్తిపాటి చెప్పారు. కొండవీడు ఉత్సవాలను ఇంతభారీ స్థాయిలో ఏర్పాటుచేసిన జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా, ఆర్డీవో మధులత, డీఎఫ్.ఓ మధులత సహా అధికారులందరికీ పేరుపేరునా ప్రత్యేక అభినందనలు తెలియచేస్తున్నట్టు ప్రత్తిపాటి చెప్పారు. ఉదయం జరిగిన ఉత్సవాలకు ప్రత్యేక అతిథులుగా కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు హాజరవ్వగా, సాయంత్రం ప్రత్యేక అతిథులుగా చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు, నరసరావు పేట శాసనసభ్యులు చదలవాడ అరవిందబాబు, కన్నా లక్ష్మీనారాయణ, జీడీసీసీ ఛైర్మన్ మక్కెన మల్లిఖార్జున రావులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మండల, గ్రామ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

# దేవి అమ్మవారి వార్షికోత్సవంలో కంబాల పాల్గొనడం

ఆలయానికి, అన్నసమారాధనకు విరాళాలు అందజేత

**గోకవరం, ఫిబ్రవరి 07 (అఖండ భూమి న్యూస్):** తూర్పుగోదావరి జిల్లా గోకవరం మండలం రంప యర్రంపాలెం గ్రామం, గంగభవాని నగర్‌లోని శ్రీశ్రీశ్రీ దేవి అమ్మవారి ప్రథమ వార్షికోత్సవ కార్యక్రమం భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షుడు, బీజేపీ నాయకుడు కంబాల శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

**ఘన స్వాగతం**

కంబాల శ్రీనివాసరావు రాక సందర్భంగా యువసేన అధ్యక్షుడు ఉంగరాల మణిరత్నం ఆధ్వర్యంలో యువత బైక్ ర్యాలీ నిర్వహించారు. బాణాసంచా కాల్పులు, తీన్మార్ డప్పులు, పూల వర్షంతో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు, మహిళలు ఘన స్వాగతం పలికారు.

**అమ్మవారి దర్శనం, పూజలు**

ఆలయానికి చేరుకున్న అనంతరం కంబాల శ్రీనివాసరావు దేవి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు చేపట్టిన బోనాల ఊరేగింపులో పాల్గొని భక్తులతో కలిసిమెలిసి ఉత్సవ వాతావరణంలో భాగమయ్యారు.

**సాంస్కృతిక కార్యక్రమాల వీక్షణ**

వార్షికోత్సవ సందర్భంగా ఏర్పాటు చేసిన పలు సాంస్కృతిక కార్యక్రమాలను ఆయన తిలకించారు. గ్రామస్తుల ఉత్సాహం, భక్తుల




భక్తి శ్రద్ధలు అందరినీ ఆకట్టుకున్నాయి.

విరాళాల అందజేత

వార్షికోత్సవ కార్యక్రమానికి రూ.50 వేల నగదు విరాళం అందజేయడంతో పాటు, అన్నసమారాధన కోసం 20 బస్తాల బియ్యం విరాళంగా ఇచ్చారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు కంబాల శ్రీనివాసరావును శాలువా కప్పి, పూలమాలలతో సత్కరించి మెమెంటో అందజేశారు.

**మానవతా సహాయం**

అదే గ్రామానికి చెందిన తిరుపతి సత్తిబాబు రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడగా, ఆయన భార్య క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న విషయం కంబాల శ్రీనివాసరావు దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై స్పందించిన ఆయన వైద్య ఖర్చుల నిమిత్తం రూ.10 వేల నగదు, 15 కిలోల బియ్యం అందజేశారు. అలాగే



భవిష్యత్తులో ప్రతి నెల కుటుంబానికి 15 కిలోల బియ్యం ఉచితంగా అందజేస్తానని ప్రకటించారు.


**సందేశం**

ఈ సందర్భంగా కంబాల శ్రీనివాసరావు మాట్లాడుతూ, పేదలు, దళితులు, అవసరంలో ఉన్నవారికి తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని తెలిపారు. పాల్గొన్న వారు ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు బత్తుల నానాజీ, నాగ రమేష్, వీరాంజలి, పెద్దాడ వెంకన్న దొర, రాయపాటి సత్యనారాయణ, దేశాల నరేష్, తుమ్మల బుజ్జి, దోసపాటి సుబ్బారావు, మండే గౌతమ్, గంట రాధాకృష్ణ, కళ్లా బుజ్జి, మళ్లా సుభద్ర, కాళ్ల సత్యవతి, పోతుల కుమారి, కాళ్ల శివ, ప్రసాద్, ఫలిక కుమార్, దసింపూడి వెంకటేశ్వరరావు, శెట్టి శ్రీను, ఫలంశెట్టి నాని, నామాల వీరబాబు, మహిళలు, యువత తదితరులు పాల్గొన్నారు.





# ఆలమూరు మండలంలో వివిధ గ్రామాల్లో నిర్మిస్తున్న రోడ్లకు, డ్రైన్లకు,వెల్నెస్ సెంటర్లకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే బండారు.

**ఆలమూరు, ఫిబ్రవరి 7(అఖండ భూమి న్యూస్):**స్థానిక కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు కూటమి నాయకులతో కలిసి శనివారం ఆలమూరు మండలంలోని వివిధ గ్రామాల్లో 18 రోడ్లకు సుమారు 3 కోట్ల 88 లక్షలు రూపాయల మెటల్ రోడ్లకు,సిసి రోడ్లకు, డ్రైనేజీలకు,ఒక కోటి 8 లక్షల రూపాయలతో 3 వెల్నెస్ సెంటర్లకు,స్లాబ్ కల్వర్ట్ విస్తరణ పనులకు శంకుస్థాపనలు,3 కోట్ల 85 లక్షల రూపాయలతో సుమారు 10 కిలోమీటర్ల మేర వేసిన మెటల్ రోడ్డుకు ప్రారంభోత్సవం చేశారు. మండల కేంద్రం ఆలమూరులో 80 లక్షల రూపాయలతో నిర్మిస్తున్న ఐదు రహదారులకు, సంధిపూడి గ్రామంలో 36 లక్షల రూపాయలతో నిర్మిస్తున్న వెల్నెస్ సెంటర్కు, కలవచర్ల గ్రామంలో 15 లక్షల రూపాయలతో నిర్మిస్తున్న సిసి రోడ్డు, డ్రైనేజీలకు, పెనికేరు గ్రామంలో 25 లక్షల రూపాయలతో నిర్మిస్తున్న సిసి రోడ్డు డ్రైనేజీలకు, గుమ్మిలేరు గ్రామంలో న్యూ హౌసింగ్ కాలనీలో 30 లక్షల రూపాయలతో వేస్తున్న మెటల్ రోడ్డుకు, మోదుకూరు గ్రామంలో 18 లక్షల రూపాయలతో వేస్తున్న మెటల్ రోడ్డుకు, నర్సిపూడి గ్రామంలో సుమారు 30 లక్షల రూపాయలతో వేస్తున్న మెటల్ రోడ్డుకు,సిసి రోడ్డు డ్రైనేజీలకు, నవాబుపేటలో 25 లక్షల రూపాయలతో నిర్మిస్తున్న సిసి రోడ్డు, డ్రైనేజీలకు, చొప్పెల్ల గ్రామంలో 40 లక్షల రూపాయలతో నిర్మిస్తున్న సిసి రోడ్డు, డ్రైనేజీలకు, మూలస్థానం గ్రామంలో 25 లక్షల రూపాయలతో నిర్మిస్తున్న సిసి రోడ్డు, డ్రైనేజీలకు, ఇదే గ్రామంలో 36 లక్షల రూపాయల చొప్పున రెండు చోట్ల నిర్మిస్తున్న వెల్నెస్ సెంటర్కు,బడుగువానిలంక గ్రామంలో 15 లక్ష రూపాయలతో స్లాబ్ కల్వర్ట్ విస్తరణ పనులకు,మడికి గ్రామంలో 15 లక్షల రూపాయలతో నిర్మిస్తున్న సిసి రోడ్డు, డ్రైనేజీలకు ఎమ్మెల్యే బండారు సత్యానందరావు శంకుస్థాపనలు చేశారు.అలాగే కొత్తూరు సెంటర్ నుంచి నర్సిపూడి వరకు సుమారు 3కోట్ల 85 లక్షల రూపాయలతో నిర్మించిన రహదారిని ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, అధికారులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# భక్తుల కోలాహలం నడుమ రథోత్సవం.



**పత్తికొండ ఫిబ్రవరి 7 అఖండ భూమి న్యూస్ :** పత్తికొండ పట్టణంలో వెలసిన శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి రథో త్సవం ఎమ్మెల్యే కేఈ శ్యాం కుమార్ ప్రా రంభించారు.శనివారం ఉదయం శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కేఈ.శ్యా మ్ కుమార్ కి ఆలయ కమిటీ నిర్వాహ కులు స్వాగతం పలికారు. శ్రీ పోతులూ రి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో ఎ మ్మెల్యే ప్రత్యేక పూజలు చేశారు. అనం తరం ఆలయ కమిటీ నిర్వాహకులు ఎ మ్మెల్యేకి పూలమాల శాలువాతో సత్క రించారు.సాయంకాలం రథోత్సవానికి ప్రత్యేక పూజలు చేసి ఎమ్మెల్యే శ్యామ్ కుమార్ ,సర్పంచ్ కొమ్ము దీపిక కొబ్బ రికాయ కొట్టి రథోత్సవం ప్రారంభించా రు.ప్రతి సంవత్సరం నిర్వహించే ఈ వే డుకలను తిలకించేందుకు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున తేరుబజార్‌కు చేరుకున్నారు. అశేష జనవాహిని మధ్య పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి వారి వేడుక వైభ వంగా సాగింది.రథం ముందుకు సాగు తుండగా భక్తులు రథంపై పూల వర్షం కురిపించారు.స్వామివారి దర్శనం కో సం భక్తులు బారులుదీరారు.ఈ కార్య క్రమంలో సాంబశివారెడ్డి,సురేష్ కుమా ర్, ప్రమోద్ కుమార్ రెడ్డి,బత్తిని లోకనా థ్,తాసిల్దార్, టిడిపి ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అనాధాశ్రమ పిల్లల మధ్య శాసనసభ్యుని వివాహ వేడుకలు

జిల్లా సెక్రెటరీ సింగా ప్రసాద్, చేదూరి సుబ్బు ఆధ్వర్యంలో వేడుకలు



**మార్కాపురం జిల్లా స్టాఫర్ ఫిబ్రవరి 6( ):** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి యర్రగొండపాలెం నియోజకవర్గ శాసనసభ్యులు తాటిపత్రి చంద్రశేఖర్ వారి సతీమణి భాగ్యసీమ చౌదరి వివాహ వార్షికోత్సవశీ సందర్భంగా ఒంగోలు పట్టణంలోని బొమ్మరిల్లు అనాధ ఆశ్రమంలో సింగా ప్రసాద్ చేదూరి సుబ్బు, వారి ఆధ్వర్యంలో అనాధ పిల్లలకు ఒక రోజు మూడు పూటలా భోజనానికి సంబంధించిన సరుకులు అందించి వారితో కేక్ కటింగ్ చేయించి శాసనసభ్యులు మరియు భాగ్యసీమ చౌదరి వారికి వివాహ మహోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. శాసనసభ్యులు నిరంతరం ప్రజల శ్రేయస్సుకోసం ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు అధికారులకు తెలియజేస్తూ ప్రజలలో ప్రజలలో ఉంటూ ప్రజల మనిషిగా, మంచి మనిషిగా గుర్తింపు తెచ్చుకున్న శాసనసభ్యులు ఇలాగే కుటుంబంతో కలిసి భవిష్యత్తులో ఉన్నత స్థాయిలో ఉండాలని కోరుకుంటూ ఎప్పుడూ మీ వెంటే ఉండే మీ మంచిని కోరుకునే మీ తమ్ముడు సింగా ప్రసాద్ మరియు చేదూరి సుబ్బు, దేవుడు ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలు మీకు కుటుంబ సభ్యులందరికీ ఇవ్వాలని మరొకసారి వివాహ మహోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తున్నాం అని తెలియజేశారు.

# ఘనంగా షేక్ మేరా జన్మదిన వేడుకలు



**( పీ వీ పాలెం,ఫిబ్రవరి 6. అఖండ భూమి న్యూస్ )**చందోలు గ్రామ రాజకీయాదురందరుడు , స్నేహశీలి.మృదు స్వభావి. అయినా ప్రజల సమస్యలను నాయకులకు అధికారులకు దృష్టికి తీసుకువెళ్లినా మన యువ నాయకుడు చందోలు చరిత్ర తెలుసుకున్న యువ నాయకుడు షేక్ మీరా జన్మదిన వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు నిజామ్, టిడిపి సీనియర్ నాయకుడు దరియా, ఫిరోజ్, అమీర,సైదా, శ్రీను, జుల్ఫా ఖర్(నన్నే)అనేక మంది గ్రామ యువకులు నాయకులు తదితరులు పాల్గొని కేక్ కట్ చేయించి అభిమానం చూపించారు.

# శ్రీ శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు.మాజీ ఎమ్మెల్యే,మాజీ ఎంపీపీ,సర్పంచ్



**పత్తికొండ ఫిబ్రవరి 07 (అఖండ భూమి న్యూస్):** పత్తికొండలో శ్రీ శ్రీ శ్రీ మద్విరాట్ వీరబ్రహ్మేంద్రస్వామి తిరుణాల సంద ర్భంగా తేరు బజార్‌లోని ఆలయంలో స్వామి,అమ్మవార్లకు పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ మాజీ ఎం పీపీ ఎస్ నాగరత్నమ్మ,సర్పంచ్ కొమ్ము దీపిక భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు ని ర్వహించారు.అనంతరం రథం వద్ద కొ బ్బరికాయ కొట్టి సంప్రదాయబద్ధంగా పూజలు చేసి, ప్రజలందరికీ స్వామివారి ఆశీస్సులు కలగాలని ప్రార్థించారు.ఈ సందర్భంగా భక్తులు,ఆలయ కమిటీ స భ్యులు వేడుకలలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో పత్తికొండ ఎంపీపీ నారా యణదాసు.వైస్ సర్పంచ్,పత్తికొండ, తుగ్గలి,మద్దికేర మండలాల కన్వీనర్లు, జడ్పిటిసిలు,ఎంపీపీలు,రాష్ట్ర కమిటీ నాయకులు,మైనారిటీ నాయకులు, ప త్తికొండ పట్టణం వార్డు మెంబర్లు, అను బంధ సంఘాల తాలుకా అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు

# ఏకలవ్య పాఠశాలలో 6 వ తరగతి ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం.




**కొయ్యూరు అల్లూరి జిల్లా ఫిబ్రవరి 07 (అదఖండ భూమి న్యూస్):** మండలంలోని బాలారం లో ఉన్న ఏకలవ్య మోడల్ పాఠశాలలో 2026-27 సంవత్సరానికి గాను 6వ తరగతిలో ప్రవేశాలకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్టు ప్రిన్సిపాల్ డాక్టర్ సతీష్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు వివరాలు ఇలా ఉన్నాయి.ఈ ఏడాది 6వ తరగతిలో ప్రవేశానికి 30- సీట్లు,బాలికలకు, మరో 30సీట్లు బాలురకు ఖాళీగా ఉన్న వాటిని భర్తీ చేసేందుకు అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు స్వీకరించనున్నట్టు తెలిపారు. ఆసక్తి గల విధ్యార్థులు తమ దరఖాస్తులను ఈ నెల 28 వ తేదీలోగా ఏపిటిడబ్లూ గురుకులం వెబ్సైట్ ద్వారా ఆన్లైన్లో దరఖాస్తు చేయాలని తెలిపారు. విద్యార్థి తల్లిదండ్రులు వార్షిక ఆదాయం రూ.1లక్ష రూపాయిల లోపునే ఉండాలని ప్రిన్సిపాల్ ఈ ప్రకటనలో పేర్కొన్నారు.

# మార్మోగిన గోవింద నామస్మరణ



**ప్రత్తిపాడు ఫిబ్రవరి 07 (అఖండ భూమి న్యూస్):** ఉత్తరకంచి గ్రామంలో ప్రసిద్ధిగాంచిన శ్రీ పద్మావతి అలివేలు మంగ సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం గోవింద నామస్మరణ మార్మోగింది. ఆలయానికి భక్తులు తెల్లవారుజామునుండే స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మాఘ మాసంలో శనివారం పవిత్ర దినం కావడంతో భక్తులు చుట్టుపక్కల గ్రామీణ ప్రాంతాల నుండి వేల సంఖ్యలో స్వామివారికి గోవింద నామాలతో పూజలు నిర్వహించారు. పూజల అనంతరం దాతలు ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమంలో భక్తులు పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

Editor, Printed, Published and Owned by"MASAPOGU ESWARAIAH ,"H.No - 77/1361-E-2-2-E, Faruk Nagar, (Srinivasa Nagar), Aditya Nagar, Kallur Estate, Kallur(M), Kurnool Dist-518003, Andhra Pradesh, R N I , APTEL 2 0 2 2 / 8 4 0 4 2"Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A, BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP. E-mail : akhandabhoomitelugudaily@gmail.com, Cell : +91 9440912389, 9490315559

# విద్యార్థులకు అవగాహన కార్యక్రమం

## నిర్వహించిన ప్రత్యేక బృందం





**రాజపేట ఫిబ్రవరి 7. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండలంలోని పలు పాఠశాలలను శనివారం నాడు అకాడమిక్ ప్యానల్ ఇన్స్పెక్షన్ విద్యాశాఖ డైరెక్టర్ ఆదేశాల మేరకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ కోసం మూడు అకాడమిక్ ఛానల్ తీన్లను జిల్లాలో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వీరారెడ్డి పల్లి ఉన్నత పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు బండారి సత్యం ఆధ్వర్యంలోని ఇన్స్పెక్షన్ టీం రాజపేట ఉన్నత పాఠశాలలను సందర్శించి, ఉదయం వేళలో ఉపాధ్యాయుల తరగతులను పరిశీలించారు. విద్యార్థుల ప్రగతికి నోటు పుస్తకాలను, ప్రణాళికలను పరిశీలించారు. భోజన విరామం అనంతరం అడ్మినిస్ట్రేటివ్ అంశాలను, పిఎం ఫోకస్ లో భాగమైన మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం ఎఫ్ఏ 1, ఎఫ్ ఏ 2, ఎఫ్ ఏ 3, ఎస్ఏ వన్ పరీక్ష పేపర్లను, రికార్డులను పరిశీలించారు. ఇతర రికార్డులను పరిశీలించిన అనంతరం పాఠశాల ఉపాధ్యాయులతో సమీక్ష సమావేశం నిర్వహించి, ప్రత్యేక బృందం పరిశీలించిన వంశాలపై, పాఠశాలల్లో ఉన్న వసతులను, వినియోగంపై అవగాహన కల్పించారు. సవరించిన అంశాలపై సూచించారు. ఈ విషయాలన్నిటికీ ఒక నివేదిక రూపంలో జిల్లా విద్యాశాఖ అధికారికి అందజేస్తామని అన్నారు. రాష్ట్ర అధికారుల ఆదేశాల మేరకు ఆన్లైన్లో నమోదు చేస్తామని చెప్పారు. ఈ సమావేశంలో రాజపేట ఎంఈఓ చందా రమేష్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు తడక రాజు, ఇన్స్పెక్షన్ థీమ్ కు స్వాగతం వహించిన బండారి సత్యం, ప్రత్యేక బృందం సభ్యులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు....

## మున్సిపాలిటీ అభివృద్ధి కోసం బిజెపి అభ్యర్థులను గెలిపించాలి



**చౌటుప్పల్ ఫిబ్రవరి 7. (అఖండభూమి న్యూస్):** చౌటుప్పల్ మున్సిపాలిటీ సముద్ర అభివృద్ధి కోసం భాజపా తరపున పోటీ చేస్తున్న కౌన్సిలర్లను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ శనివారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని 13వ వార్డు బిజెపి అభ్యర్థిగా పోటీచేస్తున్న చెవ్వగొని స్వాతి శివగౌడ్, ఆరో వార్డు అభ్యర్థి ఆలయ శ్రీలత చిరంజీవిలు ఓటర్లను కలిసి కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్సిపాలిటీ సమగ్ర అభివృద్ధి కోసం బిజెపి నిరంతరం కృషి చేస్తుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు దిండు భాస్కర్, జాజుల సాయికుమార్, భయ్యా సంపత్, మార్గం స్వామి, భాస్కర్, బత్తుల జంగయ్య, గుండ్ల బావి గ్రామ సర్పంచ్ నందగిరి వెంకటేష్, నూనె మాధవి, బర్మ నాగమణి, సాయిరాం, తదితరులు పాల్గొన్నారు....

## ఓటు హక్కును తమ హక్కుగా వినియోగించుకోవాలి




ఓటర్లకు సూచించిన ఎన్నికల అధికారులు....

**ఆలేరు ఫిబ్రవరి 7. (అఖండభూమి న్యూస్):** రాజ్యాంగం అందించిన ఓటు హక్కును ప్రతి ఒక్కరు విధిగా వినియోగించుకోవాలని ఆలేరు మున్సిపల్ ఎన్నికల ప్రత్యేక అధికారి, భువనగిరి ఆర్డీఓ కృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. శనివారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపల్ లో ఓటర్ అవగాహన కార్యక్రమం నిర్వహించి, ప్రజలందరూ తమ ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. ముందుగా ఓటర్లు ప్రలోభాలకు గురికాకుండా స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఓటర్లకు అవగాహన కల్పిస్తూ, ర్యాలీ నిర్వహించి, ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో సహాయ జిల్లా ఎన్నికల అధికారి, ఆలేరు మున్సిపల్ కమిషనర్ కే శ్రీనివాస్ రెడ్డి, రిటర్నింగ్ ఆఫీసర్లు వి ఆంజనేయులు, ఎం సత్యాంజనేయ ప్రసాద్, పి అనురాధ, హేమంత్ కుమార్, అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్లు వెంకటేష్, ఏం తిరుపతి రెడ్డి, కే ఉమా శంకర్, ఎస్ సత్తిరెడ్డి, సిహెచ్ ఉదయ్ కుమార్, మున్సిపల్ మేనేజర్ బి జగన్ మోహన్, మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ ను సస్పెండ్ చేసిన జిల్లా కలెక్టర్


శాంతమ్మ

**రంగారెడ్డి ఫిబ్రవరి 7. (అఖండభూమి న్యూస్):** సర్పంచు వ్యవహారాలలో కుటుంబ సభ్యులు జోక్యం చేసుకున్నారని కారణంతో రంగారెడ్డి జిల్లాకు చెందిన కలెక్టర్ శాంతమ్మను 6 నెలలపాటు తన పదవి నుండి సస్పెండ్ చేసినట్లు జిల్లా కలెక్టర్ ప్రకటించారు. ఈ నిర్ణయంతో రాష్ట్రంలోని సర్పంచులు అప్రమత్తంగా ఉండాలని పలువురు కోరుతున్నారు...

## హౌసింగ్ బోర్డు అభివృద్ధి కోసం గ్యాస్ సిలిండర్ కే ఓటు వేయాలి

పదో వార్డు అభ్యర్థి ఇమ్రాన్ గెలుపు కోసం మాజీ ఎమ్మెల్యే శేఖర్ రెడ్డి ఇంటింటి ప్రచారం....





**భువనగిరి ఫిబ్రవరి 7. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని మున్సిపాలిటీ పరిధిలో గల పదవ వార్డులో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఎండి ఇమ్రాన్ గెలుపును కాంక్షిస్తూ శనివారం నాడు భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైల్ల శేఖర్ రెడ్డి ఇంటింటికి వెళ్లి, ఓటర్లను కలిసి విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ప్రతి ఇంటిని సందర్శిస్తూ, ప్రజలతో నేరుగా మాట్లాడి, వార్డు సమస్యలను అడిగి తెలుసుకున్నారు. హౌసింగ్ బోర్డు అంతర్గత మురుగు కాలువ నిర్మాణం తన హయాంలోనే మంజూరు అయిన విషయాన్ని ఈ సందర్భంగా ప్రస్తావించారు. త్రాగునీరు, మురుగునీరు కాలువలు, రోడ్లు, పారిశుద్ధ్యం, పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం ఇమ్రాన్ స్పష్టమైన కార్యాచరణతో ముందుకు సాగుతున్నారని చెప్పారు. నిజాయితీగ ప్రజలకు అందుబాటులో ఉండే నాయకుడు సిమ్రాన్ ను గెలిపించుకోవాల్సిన ఆవశ్యకతను వివరించారు. ఇమ్రాన్ ను గెలిపిస్తేనే పదో వార్డు అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఈ సందర్భంగా ప్రజల నుండి మంచి స్పందన లభించిందని, ఇమ్రాన్ గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి, సహాయ కార్యదర్శి బోలగాని సత్యనారాయణ, నాయకులు చేగుళ్ల లింగం, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు ఏవి కిరణ్, ప్రధాన కార్యదర్శి రచ్చ శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ నాయకులు కోమటిరెడ్డి మోహన్ రెడ్డి, లక్ష్మారెడ్డి, సిపిఐ నాయకులు సామల శోభన్ బాబు, పుట్ట రమేష్, భాస్కర్, మాణిక్యం, మల్లేష్, వెంకటేష్, ఘనబోయిన వెంకటేష్, స్థానిక నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ నాయకులు బెదిరిస్తున్నారు

-మద్దతుదారులను తన వెంట తిరగనివ్వడం లేదు..

-9వ వార్డు బిజెపి అభ్యర్థి ఆరోపణ..



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ ఫిబ్రవరి: 07 (అఖండ భూమి న్యూస్)** ఆర్మూర్, ఈనెల 11న జరిగే మున్సిపాలిటీ ఎన్నికల్లో బిజెపి బలపరిచిన 9వ వార్డు అభ్యర్థి పోచంపాడ్ శ్రీను తన వెంట తిరిగే మద్దతు దారులకు కాంగ్రెస్ పార్టీ నాయకులు బెదిరిస్తున్నారని ఆరోపించారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ తనకు మద్దతు ఇచ్చే వారిని కాంగ్రెస్ పార్టీ నాయకులు బెదిరించడమేంటని ప్రశ్నించారు. రాజ్యాంగబద్ధంగా ఎన్నికల్లో పోటీ చేసి గెలవాలి కానీ బెదిరింపులకు పాల్పడుతున్నారు. ఎవరు గెలుస్తారో అది ప్రజలే నిర్ణయిస్తారు. మీ సత్తా ఏంటో ఎన్నికల్లో చాటుకోండి. చాటుమాటు వ్యవహారాలు చేయకండి. వార్డు ప్రజలు అన్ని గమనిస్తున్నారు, ఎన్నికల్లో బుద్ధి చెబుతారు. 9వ వార్డు ప్రజలు కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన వార్డు ప్రజలను కోరారు.

# విద్యార్థులలో మానసిక ఉల్లాసం వికాసానికి ప్రతి శనివారం “నో బ్యాగ్ డే”. యంఇఓ ఆంజనేయులు.

**యర్రగొండపాలెం,ఫిబ్రవరి 07 (అఖండ భూమి న్యూస్):** ప్రభుత్వ ఉత్తర్వులనుసరించి ప్రతీ శనివారం పాఠశాలలలో “నో బ్యాగ్ డే”కార్యక్రమం అమలు చేయాలని ఆంజనేయులు అన్నారు.ఈ రోజు ఆకస్మిక తనిఖీలో భాగంగా యంపిపియస్ వీరాయపాలెం పాఠశాలను సందర్శించి టీవీ ద్వారా జంగిల్ బుక్ కార్టూన్ కార్యక్రమాన్ని విద్యార్థులతో కలిసి తిలకించారు.యంఇఓ ఆంజనేయులు మాట్లాడుతూ చిన్నారులు వారంలో 5 రోజులు పాఠ్యాంశాలపై ఎక్కువ సమయం కేటాయించి శనివారం పూర్తిగా పుస్తకాల సంచీ లేకుండా పాఠశాలకు రావటం వలన విద్యార్థులలో నూతన ఉత్సాహం,మానసిక వికాసం,సృజనాత్మకత పెంపొందించవచ్చన్నారు.విరామ సమయం లో ఉపాధ్యాయులు వినూత్నంగా ఆలోచించి నూతన బోధనా పద్ధతులు రూపొందించటం వలన విద్యార్థులలో సృజనాత్మక దృష్టి అభివృద్ధి చెందుతుందన్నారు.ప్రతీ శనివారం పిల్లల్లో ఆలోచనలు రేకెత్తించగలిగే తెనాలి రామకృష్ణ,బారిస్టర్ పార్వతీశం,లాంటి సినిమాలు కూడా చూపించడం అభినందనీయం



అన్నారు.పాఠ్యపుస్తకాలు పాఠాలు లేకపోవటం వలన చిన్నారులు బొమ్మలు గీయటం,బొమ్మలు చేయటం,పజిల్స్ పూరించడం,సృజనాత్మక వీడియోల వీక్షణ,పద్యాలు,పాటలతో ఆనందంగా గడపటం వలన పాఠశాల మరియు ఉపాధ్యాయుల పై భయం పోయి ఉత్సాహంగా పాఠశాలకు రావటమే గాకుండా వారిలో వున్న కళలను ప్రదర్శిస్తారనీ భవిష్యత్తులో ఉన్నత ఆలోచనలు రేకెత్తి మంచి ఆశయాలతో ఉత్తమ పౌరులుగా ఎదగ గలుగుతారన్నారు.వీరాయపాలెంలోని విద్యార్థులు రంగు కాగితాలతో పుష్ప గుచాలు తయారు చేసి ఎంఈఓ అందించారు.అలాగే రంగులతో చిత్రాలు,నంబర్ ఆటలు వంటి వాటితో అలరించారు.ఎఫ్ ఎల్ ఎన్ 75 రోజుల ప్రణాళికలో విద్యార్థుల స్థాయి పరిశీలించి స్కై లో వున్న చిన్నారులను అభినందించారు. స్ట్రీమ్,మెయింటైన్ లలో వున్న వారిని బాగా చదవాలని ప్రోత్సహించారు.

అనంతరం విద్యార్థులకు ఇచ్చే రాగి జావ,మధ్యాహ్న భోజనం పరిశీలించారు.ఈ కార్యక్రమంలో యంఇఓల తో పాటు ప్రధానోపాధ్యాయులు కృష్ణారావు,సి ఆర్ యం టీ దుర్గారావు,ఉపాధ్యాయులు నాగేశ్వర రావు,చెన్నయ్య పాల్గొన్నారు.సాయంత్రం జరిగిన విద్యాంజలి కార్యక్రమంలో ఎంఈఓ లు ఆంజనేయులు,మల్లు నాయక్ పాల్గొని హెచ్ ఎం ఎస్ అందరూ కూడా పాఠశాలకు కావలసిన సౌకర్యాలను,సర్వీసును విద్యాంజలి పథకం ద్వారా పొంది పాటశాలలను మరింత ఉన్నతంగా తీర్చి దిద్దాలని కోరారు.గుల్షాన్ బాషా ఆర్ పి గా వ్యవహరించారు.

# దేవరపల్లి ఆశ్రమ పాఠశాల ఘటనపై ఘాటైన విమర్శలు

ఫుడ్ పాయిజన్‌తో 91 మంది విద్యార్థులు అస్వస్థ -- బాధ్యతారాహిత్యంపై నాగులపల్లి ధనలక్ష్మి ఆగ్రహం

**రంపచోడవరంనియోజకవర్గం, ఫిబ్రవరి 07 (అఖండ భూమి న్యూస్):** పోలవరం జిల్లా, రంపచోడవరం నియోజకవర్గం మారేడిమిల్లి మండలం దేవరపల్లి గిరిజన ఆశ్రమ పాఠశాలలో ఫుడ్ పాయిజన్ కారణంగా 91 మంది విద్యార్థులు అస్వస్థతకు గురై రంపచోడవరం ఏరియా హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న ఘటన తీవ్ర కలకలం రేపింది. ఈ నేపథ్యంలో మాజీ ఎమ్మెల్యే, రంపచోడవరం నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి నాగులపల్లి ధనలక్ష్మి హాస్పిటల్‌కు వెళ్లి బాధిత విద్యార్థులను పరామర్శించారు. అనంతరం దేవరపల్లి ఆశ్రమ పాఠశాలను పరిశీలించి పరిస్థితిపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నాగులపల్లి ధనలక్ష్మి మాట్లాడుతూ, ఏరియా హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న విద్యార్థులు ఒక్క మంచంపై ఏడుగురు నుంచి ఎనిమిది మంది వరకు ఉండాల్సిన దుస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇది గిరిజన విద్యార్థుల ఆరోగ్యం, భద్రతపై ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని విమర్శించారు. గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు కనీస భద్రత కూడా లేకుండా పోయిందని ఆమె ఆరోపించారు. తరచూ ఫుడ్ పాయిజన్ ఘటనలు, విద్యార్థుల మరణాలు జరుగుతున్నప్పటికీ సంబంధిత అధికారులు చలనం లేకుండా వ్యవహరిస్తున్నారని



మండిపడ్డారు. హాస్టల్ సిబ్బంది విద్యార్థుల పట్ల కనీస బాధ్యత లేకుండా పనిచేస్తున్నారని, విద్యార్థులకు ఏదైనా ఆరోగ్య సమస్య తలెత్తినప్పుడు చూసుకునేందుకు ఏఎన్ఎంలు అందుబాటులో లేకపోవడం అత్యంత బాధాకరమన్నారు. ఆశ్రమ పాఠశాలల నిర్వహణలో తీవ్రమైన లోపాలు ఉన్నాయని, ఈ పరిస్థితులు కొనసాగితే మరిన్ని ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని హెచ్చరించారు. విద్యార్థుల ఆరోగ్య భద్రతపై తక్షణమే సమగ్ర చర్యలు తీసుకోవాలని, బాధ్యులపై కఠిన చర్యలు చేపట్టాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రంపచోడవరం మండల జడ్పిటిసి పండా వెంకటలక్ష్మి రామకృష్ణ, ఎంపీపీ బంధం శ్రీదేవి,



మారేడుమిల్లి మండల జడ్పిటిసి గొర్లె బాలాజీ బాబు, ఎంపీపీ సార్ల లలిత కుమారి, వైస్ ఎంపీపీ కొమ్మిశెట్టి బాలకృష్ణ, మారేడుమిల్లి మండల పార్టీ అధ్యక్షుడు సత్తి సత్యనారాయణ రెడ్డి, రంపచోడవరం సర్పంచ్ మంగ బొజ్జయ్య, ఐ.పోలవరం సర్పంచ్ కుంజం రామకృష్ణ, ఎంపీటీసీలు ఉలవల లక్ష్మి, వంశీ, రత్న రాజు, రుతు, పూజ, శ్రీరామ్ కుమార్, కుమార్, గంగ రాజు, గొర్లె అనిల్, బొబ్బ శేఖర్, గురుకు ధర్మ, రవికుమార్, రామరాజు, రాజన్న దొర, ఇబ్రహీం, సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల ఆరోగ్యంతో రాజీ లేదు

మెనూ పాటించకపోతే కఠిన చర్యలు -- ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి హెచ్చరిక





**రంపచోడవరంనియోజకవర్గం, ఫిబ్రవరి 07 (అఖండ భూమి న్యూస్):** పోలవరం జిల్లా మారేడుమిల్లి, శనివారం నాడు ప్రభుత్వ పాఠశాలలు, ఆశ్రమ వసతిగృహాల్లో విద్యార్థులకు అందించే ఆహార నాణ్యతపై ఎలాంటి రాజీకి అవకాశం లేదని రంపచోడవరం ఎమ్మెల్యే, రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్‌పర్సన్ మిరియాల శిరీషాదేవి స్పష్టం చేశారు. విద్యార్థుల ఆరోగ్యంతో చెలగాటం చేస్తే కఠిన చర్యలు తప్పవని ఆమె హెచ్చరించారు.

**ఆశ్రమ పాఠశాల పరిశీలన**

మారేడుమిల్లి మండలం దేవరపల్లి ఆశ్రమ పాఠశాలలో ఇటీవల జరిగిన ఆహార కలుషిత ఘటన నేపథ్యంలో ఎమ్మెల్యే శిరీషాదేవి శనివారం పాఠశాలను ఆకస్మికంగా పరిశీలించారు. వసతిగృహాలు, వంటశాల, భోజన ఏర్పాట్లను స్వయంగా పరిశీలించారు.

**విద్యార్థులతో నేరుగా సంభాషణ**

విద్యార్థులతో కలిసి నేలపై కూర్చొని వారికి అందిస్తున్న ఆహార పదార్థాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. తాగునీటి నాణ్యత, రోజువారీ భోజనంలో పాటిస్తున్న విధానాలపై విద్యార్థుల నుంచి నేరుగా సమాచారం సేకరించారు.

**ఆహార పదార్థాల తనిఖీ**

అదే రోజు తయారుచేసిన ఇడ్లీ పిండి, పాలు ప్యాకెట్లను పరిశీలించారు. వసతిగృహాల్లో ఉన్న సౌకర్యాలపై ఆరా తీసి, అవసరమైన చోట మెరుగుదలలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. కాచి చల్లార్చిన శుద్ధమైన తాగునీటిని తప్పనిసరిగా అందించాలని స్పష్టం చేశారు.

**వంట సిబ్బంది, సిబ్బందిపై ఆగ్రహం**

వంట సిబ్బందితో మాట్లాడి పలు సూచనలు చేశారు. ప్రభుత్వ మెనూ ప్రకారం భోజనం అందించకుండా ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తే సహించేది లేదని వార్డెన్ గణపతిని హెచ్చరించారు. విద్యార్థుల సంఖ్య, అస్వస్థతకు గురైన వారి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సమయంలో ప్రధానోపాధ్యాయులు అందుబాటులో లేకపోవడంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.

**వైద్య, నీటి పరీక్షలకు ఆదేశాలు**

ఆహార పదార్థాలపై సమగ్ర తనిఖీలు నిర్వహించాలని, తాగునీటి నాణ్యతను పరీక్షించాలని వైద్య సిబ్బంది, గ్రామీణ నీటి సరఫరా శాఖ అధికారులను ఆదేశించారు. విద్యార్థుల విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం తలెత్తినా చర్యలు తప్పవని స్పష్టం చేశారు.

**గ్రామస్తుల ఫిర్యాదులపై స్పందన**

గ్రామస్తులు మాట్లాడుతూ, వసతిగృహాల్లో పర్యవేక్షణకు సరైన అవకాశం ఇవ్వకుండా పాఠశాల సిబ్బంది వ్యవహరిస్తున్నారని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. స్పందించిన ఆమె, సిబ్బంది గ్రామస్తులతో సమన్వయంగా వ్యవహరించాలని సూచించారు.

**సమస్యల పరిష్కారానికి హామీ**

పాఠశాలలో ఉన్న సమస్యలను గుర్తించి త్వరితగతిన పరిష్కరిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. విద్యార్థులకు స్వల్ప అనారోగ్య లక్షణాలు కనిపించినా వెంటనే స్పందించాలని, ఆలస్యం చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

**ఆసుపత్రిలో విద్యార్థుల పరామర్శ**

అనంతరం మారేడుమిల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో అస్వస్థతకు గురై చికిత్స పొందుతున్న విద్యార్థులను పరామర్శించారు. వైద్యులకు పలు సూచనలు చేస్తూ, అవసరమైతే జిల్లా స్థాయి ఆసుపత్రులు లేదా ప్రైవేట్ ఆసుపత్రులకు రిఫర్ చేయాలని ఆదేశించారు. పాల్గొన్న నాయకులు ఈ కార్యక్రమంలో రాష్ట్ర దూదేకుల కార్పొరేషన్ డైరెక్టర్ షేక్ సుభానీ, మండల పార్టీ అధ్యక్షుడు గురుకు శేషు కుమార్, జనసేన మండల పార్టీ అధ్యక్షుడు మల్లా దుర్గ ప్రసాద్, మండల ప్రధాన కార్యదర్శి కర్రి సన్యాసిరెడ్డి, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు భీశెట్టి అప్పాజీ, యూనిట్ ఇంచార్జి అందాల సూర్యనారాయణ రెడ్డి, మాజీ మండల ప్రధాన కార్యదర్శి పొడియం శ్రీనుబాబు, మాజీ సర్పంచ్ పొడియం కన్నపు దొర, మాజీ ఎంపీటీసీ కానెం విజయలక్ష్మి, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు పుచ్చల గురునాథరెడ్డి, జనసేన నాయకుడు జి. ధర్మ తేజ, గ్రామ కమిటీ అధ్యక్షులు రేవుల జానకి రెడ్డి, కురసం బాపన్న దొర, మాజీ గ్రామ కమిటీ ప్రధాన కార్యదర్శి మడకం వెంకటేశ్వర్లు, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ పి. ఏసుబాబు తదితర కూటమి నాయకులు పాల్గొన్నారు.

# ప్రజల పక్షాన పోరాడే సిపిఎం అభ్యర్థులను గెలిపించండి

సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ....






**భూదాన్ పోచంపల్లి ఫిబ్రవరి 7. (అఖండభూమి న్యూస్):** నిరంతరం ప్రజల పక్షాన నిలబడి, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు నిర్వహిస్తున్న సిపిఎం పార్టీ అభ్యర్థులకు మున్సిపల్ ఎన్నికలలో సుత్తి కొడవలి చుక్క గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ కోరారు. శనివారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా భూదాన్ పోచంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని నాలుగో వార్డులో సిపిఎం పార్టీ అభ్యర్థి వడ్డేపల్లి యాదగిరి తరపున విస్తృత ప్రచారం నిర్వహించారు. అనంతరం నిర్వహించిన సభలో ఆయన మాట్లాడుతూ ఎర్రజెండా నిరంతరం ప్రజల హక్కుల కోసం, పాలక ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా రాజీలేని పోరాటాలు చేస్తుందని తెలిపారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం గత పది సంవత్సరాల పాలనలో కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేస్తూ, దేశ సంపదను కార్పొరేట్ వ్యక్తులకు దోచిపెడుతున్నారని ఆరోపించారు. ప్రజా సంక్షేమాన్ని మరచి, ప్రజలకు ఉపయోగపడే అనేక చట్టాలను మారుస్తూ, బహుళ జాతి సంస్థలకు తాకట్టు పెడుతున్నారని అన్నారు. మత భావాజాలం పేరుతో ప్రజల మధ్యన ఘర్షణ వాతావరణం సృష్టిస్తూ, ప్రభుత్వ వైఫల్యాలనుండి కాలం వెళ్లదీస్తున్నారని విమర్శించారు. ప్రజలపై అనేక రకాల మారాలను మోపుతూ, ధరలను పెంచుతూ వారి జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారం చేపట్టిన నాటి నుండి ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ఘోరంగా వైఫల్యం చెందారని ఆరోపించారు. ఇండ్లు, ఇండ్ల స్థలాలు, గ్యాస్ సబ్సిడీ, అర్హులైన వారందరికీ రైతు రుణమాఫీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, నిరుద్యోగ భృతి, మహిళలకు 2500 రూపాయలు, అన్ని రకాల పెన్షన్ల పెంపు లాంటి పథకాలను వెంటనే అమలు చేయాలని ఈ సందర్భంగా ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ పట్టణాలు, కార్పొరేషన్లు అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్నాయని అన్నారు. పేదలను నివసిస్తున్న కాలనీలలో మౌలిక సమస్యలు పెద్ద ఎత్తున పేరుకుపోయాయని తెలిపారు. మున్సిపల్ పట్టణాల అభివృద్ధి కోసం ప్రజల పక్షాన నిలబడి పోరాడే సిపిఎం పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. పోదాం పోచంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని నాలుగో వార్డులో పోటీ చేస్తున్న వడ్డేపల్లి యాదగిరి గుత్తి కుడవలి నక్షత్రం గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఈ సందర్భంగా ఆయన ప్రజలను కోరారు. రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.డి జహంగీర్ మాట్లాడుతూ పోచంపల్లి పట్టణంలో మురికి నీళ్ల సమస్య పరిష్కారం, ప్రత్యామ్నాయ గోదావరి జలాల కోసం, పార్టీ పరిధిలోని అన్ని వార్డులలో రోడ్లు, మురుగునీరు, విద్యుత్ విధి దీపాలు, అర్హులైన వారందరికీ ఇండ్లు, ఇండ్ల స్థలాలు దక్కాలన్న, కార్మికులకు సమగ్ర చట్టం కోసం నిరంతరం పోరాటాలు చేస్తున్నది సిపిఎం పార్టీ ఒక్కటేనని స్పష్టం చేశారు. సిపిఎం పార్టీ అభ్యర్థి వడ్డేపల్లి యాదగిరి సుత్తి కొడవలి నక్షత్రం 35 ఓటు వేసి గెలిపించాలని ఈ సందర్భంగా ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమం సిపిఎం జిల్లా నాయకులు కోట రామచంద్రారెడ్డి అధ్యక్షత వహించగా సిపిఎం రాష్ట్ర నాయకులు కొండమడుగు నరసింహ, అభ్యర్థి వడ్డేపల్లి యాదగిరి, జిల్లా నాయకులు గడ్డం వెంకటేష్, సిపిఎం సీనియర్ నాయకులు గూడూరు అంజిరెడ్డి, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి ఈర్లపల్లి ముత్యాలు, సిపిఎం పట్టణ కార్యదర్శి దుబ్బాక జగన్, బొమ్మల రామారం మండల కార్యదర్శి ర్యాకల శ్రీశైలం, తుర్కపల్లి మండల కార్యదర్శి పోతరాజు జహంగీర్, సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు మంచాల మధు, ప్రసాదం విష్ణు, గూడూరు బుచ్చిరెడ్డి, అందెల జ్యోతి, పట్టణ, మండల నాయకులు బుగ్గ లక్ష్మయ్య, పోన్నమోని కృష్ణ, నోముల కృష్ణారెడ్డి, పత్తి బిక్షపతి, నెల్లికంటి జంగయ్య, సామ జంగారెడ్డి, కోట అశోక్, తదితరులు పాల్గొన్నారు.